సంపుటి : 73 సంచిక : 15 పుటలు : 52

# జాగృతి

కలి 5121 - శ్రీ శార్వరి మాఘ శు. చవితి
15 - 21 ఫిబ్రవరి 2021
వెల : ₹15/-




## కేంద్ర బడ్జెట్ 2021-2022

# ఆరోగ్య ప్రదాయిని

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/14814 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

73 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# MAHAVEER
## GROUP OF INSTITUTIONS

( AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)







Counseling Code : MHVR

### MAHAVEER INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Estd : 2001

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | | |
|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA |

Counseling Code : MHVR

### MAHAVEER Institute of Science & Technology Polytechnic (2nd Shift)

(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)

Estd : 2009

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | |
|---|---|
| Polytechnic | DECE \| DEEE \| DCME \| DME \| DCE |

Counseling Code : AARM

### AAR MAHAVEER ENGINEERING COLLEGE

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Estd : 2010

Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in

Courses Offered :

| | |
|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| MECH. |

### MAHAVEER DEGREE COLLEGE

For Arts, Commerce & Science

(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)

Estd : 2014

Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Com | Computers & General | B.Sc | MSCs |

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

## FOR NRI / MANAGEMENT SEATS

Ph: 040-29880079, 2988086, 29880089, 29880081, 29880087

Cell : 9542001907, 9849944411

Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.

# ASVINS CANCER PREVENTIVE SCREENING CAMP

## 4th February – 28th February 2021

ASVINS
Specialty Hospitals

# FREE CONSULTATIONS & INVESTIGATIONS

- ONCO-GYNECOLOGY
- SURGICAL ONCOLOGY
- PULMONOLOGY
- BONE TUMORS / CANCERS
- BREAST TUMORS/ CANCERS
- RANDOM BLOOD SUGAR
- COMPLETE BLOOD PICTURE
- ESR
- SERUM CREATININE
- PAP SMEAR FOR FEMALES (ABOVE 45years)

*SECOND OPINIONS WILL BE FREE OF COST

*PSA/CA125 + SERUM CEA @ 499/- only

*Special Discounts for Admissions from the Camp

For Information & Registration Contact :
040 – 23323344 / 9440445775

**ASVINS SPECIALTY HOSPITALS**
Rajbhavan Road, Somajiguda, Hyderabad - 500082.

## CORPORATE INSURANCE FACILITY AVAILABLE








డాక్టర్ జి. సూర్యనారాయణరాజు
MS., MCh. FRCS, FUICC.,
ప్రొఫెసర్ మరియు విభాగ అధిపతి సర్జికల్ ఆంకాలజీ
డైరెక్టర్, అశ్విన్స్ స్పెషాలిటీ హాస్పిటల్స్, హైదరాబాద్.

**ASVINS SPECIALTY HOSPITALS**
D.No. 6-3-90/A&B, Rajbhavan Road, Somajiguda, Hyderabad - 500082
Mobile : 94404 45775, 040-2332 3344
Email : administration@asvinshospitals.com | www.asvinshospitals.com

ASVINS
Specialty Hospitals

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad -500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం**
**(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | **9959310103** |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | **9959991304** |

**డిజైనర్లు : సిహెచ్. కుమార్, జి. తుకారాం**

## జాగృతి చందా – సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**మార్కెటింగ్, సర్క్యులేషన్, వ్యాపార ప్రకటనల వివరాల కోసం**
**(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

బి. నాగరాజు సర్క్యులేషన్ మేనేజర్ **040-27561453/9959997013**

**భా**రతదేశంలో సెక్యులరిజం అంటే 'అన్ని మతాల పట్ల సమానంగా సహిష్ణుత కలిగి ఉండడం'. మద్రాస్ హైకోర్టు ఫిబ్రవరి ఆరో తేదీన ఇలా పునరుద్ఘాటించవలసి వచ్చింది. పాశ్చాత్య దేశాలలో సెక్యులరిజానికీ, భారతీయ సెక్యులరిజానికీ మధ్య ఉన్న తేడాను వివరించింది. పాశ్చాత్య దేశాలలో సెక్యులరిజం అంటే మతానికీ, రాజ్యానికీ మధ్య విభజన. కానీ భారత్‌లో అన్ని మతాల ఎడల సమభావంతో, సమ సహిష్ణుత కలిగి ఉండడం తెలుసుకోండి అని వివరణ ఇచ్చింది. ఇది కొన్ని దశాబ్దాలుగా ప్రచారంలో ఉన్నదే. కానీ చాలామంది నిత్యం పరగడుపే. అందుకే మళ్లీ ఒకసారి మద్రాస్ హైకోర్టు గుర్తు చేసింది.

హిందూధర్మాన్నీ, దేవాలయాలనూ అదే పనిగా దూషిస్తున్న క్రైస్తవ మత ప్రచారకుడు మోహన్ సి లాజరస్ కేసులో ఏక సభ్య ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు అవన్నీ. హిందూ దేవాలయాల గురించి అనుచితంగా మాట్లాడినందుకు ఇతడి మీద నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ ఎన్ ఆనంద్ వెంకటేశ్ ఏక సభ్య ధర్మాసనం నిందితుడిని తీవ్రంగా మందలించింది. తాను చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పినందున ఇతడి మీది దాఖలైన ఎఫ్ఐఆర్‌ను కోర్టు కొట్టివేసి ఉండవచ్చు. కానీ ఈ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు తెలుసుకోవడం మత ప్రచారం విషయంలో అన్ని మర్యాదలు మరచిపోతున్న క్రైస్తవ మతప్రచారకులకు అవసరమే. ఇతర మతాల మీద, వారి విశ్వాసాల మీద, ప్రార్థనామందిరాల మీద ఇలాంటి ధోరణే కొనసాగిస్తే అది సెక్యులరిజం పతనానికి దారి తీస్తుందని న్యాయమూర్తి గట్టిగానే చెప్పారు.

మాకు కూడా ఈ దేశంలో భాగం కావాలనే వరకు క్రైస్తవ మతప్రచారకులు వెళ్లిన సందర్భాలను మనం చూస్తున్నాం. ఈశాన్య భారతంలో వేర్పాటువాద ఉద్యమాల వెనుక ఉన్నది ఇలాంటి క్రైస్తవ ప్రచారకులే. ఇదే ఈ మధ్య తెలుగు రాష్ట్రాలలో కనిపిస్తున్నది. ఇలాంటి

**శాలివాహన 1941 శ్రీ శార్వరి మాఘ శుద్ధ చవితి**

### లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**కేంద్ర బడ్జెట్ 2021-2022**
**ఆరోగ్య ప్రదాయిని**
6లో

జాతీయం
**ఇరాన్ పనేనా?**
12లో





కథ
**తీయని ఉరి**
– ప్రవల్లిక
20లో

# జాగృతి

## సంపాదకీయం

చిన్నా చితకా నినాదాలను పరిగణనలోనికి తీసుకోనవసరం లేదని చాలామంది చెప్పవచ్చు. కానీ వారిని ఇలాంటి తీవ్ర ఆలోచనకు వచ్చేటట్టు చేసిన వాస్తవాలు ఏమిటో బయటకు రావలసిన అవసరం అయితే ఉంది. గుడుల మీద దాడులు, హిందూ దేవతామూర్తుల విగ్రహాలకు అపచారం చేయడమే తమ ధ్యేయమని బాహాటంగా చెబుతున్న క్రైస్తవ మత గురువులు ఇప్పుడు యథేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ వాస్తవాలను ఆర్ఎస్ఎస్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్, శివశక్తి వంటి సంస్థలు, కొందరు వ్యక్తులు చిరకాలంగా చెబుతూనే ఉన్నారు. సాక్ష్యాలు చూపుతూనే ఉన్నారు. ఓట్ల

## ఈ తీర్పయినా కళ్లు తెరిపిస్తుందా!

రంధిలో ఉన్న రాజకీయ పక్షాలు, మేధో బిరుదాంకితులు ఇదేమీ పెద్ద విషయం కాదన్నట్టే తీవ్రతను తక్కువ చేసి చూపడం మామూలైపోయింది. అదే క్రైస్తవ మతోన్మాదులకి వరంగా మారింది. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇలాంటి వారి కళ్లు తెరిపిస్తాయేమో చూడాలి. పొరుగు మతం పట్ల సహనంతో ఉండాలి. వారి మనోభావాలను మన్నించాలి. వారి ప్రార్థనామందిరాలను గౌరవించాలి అని కోర్టు మంచి మాటే చెప్పింది. ఇంకొన్ని విలువైన మాటలు కూడా ఉన్నాయి.

పరమతాలకు వ్యతిరేకంగా విషం కక్కడం, ఒక మతం అనుయాయులలో పరమతం పట్ల ద్వేషం పెంచడం అంటే సమున్నత సత్యాల దర్శనం కోసం ఆశ్రయించిన సొంత మతం ఉద్దేశాన్నే వ్యతిరేకించడమేనని కోర్టు అభిప్రాయపడింది. స్వేచ్ఛ, సెక్యులరిజం, సహిష్ణుత లేదా సహనం అవసరం ఏమిటో కూడా ధర్మాసనం ముందు చర్చకు వచ్చాయి. మతాలను వ్యాప్తి చేసే పనిలో ఉన్నవారి బాధ్యత మరింత గురుతరమైనదనీ కోర్టు గుర్తు చేసింది. ఇలాంటి వ్యక్తులు మాట్లాడే ప్రతి మాటా ఆ మతానుయాయుల మీద గట్టి ప్రభావం చూపి, ఆంతరంగిక ఎదుగుదలను దెబ్బ తీస్తుందని కోర్టు చెప్పింది. నిజానికి మతాన్ని వ్యాప్తి చేసే పనిలో ఉన్న వారు నేరుగా పరమతాన్ని అవమానించే పనిలో లేక పోయినా లక్షలాది మంది వారి అనుయాయులు వాటిని గుడ్డిగా స్వీకరిస్తారని మరచిపోరాదు అని కూడా తెలిపింది. ఈ ధోరణి అనుయాయులలో కేవలం ద్వేష బీజాలను నాటడానికే ఉపయోగపడుతుందని కూడా న్యాయమూర్తి పేర్కొన్నారు. మత వ్యాప్తి ఇతరుల మనోభావాలను పణంగా పెట్టి చేసేది కాదని కూడా ధర్మాసనం హితవు చెప్పింది. ఈ సూత్రాన్ని కనుక ఆచరించకపోతే ఈ దేశ సెక్యులర్ వ్యవస్థను అది ధ్వంసం చేస్తుందని హెచ్చరించింది కూడా. అంతేకాదు, మన రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భంగకరంగా తయారవుతుందని చెప్పింది. భారత సెక్యులరిజం అంటే మత వ్యతిరేకమైనది కాదు. అన్ని మతాలకు, అందరు పౌరులకు సమాన స్థానం ఇచ్చేది అని న్యాయమూర్తి నిర్వచించారు.

ఒకే కేసులో అన్ని అంశాలను కోర్టు చర్చించలేదు కాబట్టి, వర్తమాన పరిస్థితులను బట్టి వాస్తవాలను పౌరులంతా సమీక్షించుకోవలసిన అవసరం ఉంటుంది. ఇస్లాం వ్యాప్తే ధ్యేయమన్న పేరుతో మతోన్మాదులు ప్రపంచమంతటా పెచ్చరిల్లిపోతున్నారు. ఫ్రాన్స్ అందుకు ఉదాహరణ. ఇక క్రైస్తవ విస్తరణకు మరొక రకమైన కుట్ర జరుగుతోంది. ఈ రెండు మత వర్గాలు కలిపి ముప్పయ్ శాతం లోపే ఉన్నా, ఇంతగా చెలరేగిపోవడం వెనుక ఉన్నది హిందువుల సహనమే. అదే విధంగా మెతకతనం కూడా. ఇలాంటివి కోర్టు చెప్పలేకపోవచ్చు. గుర్తించవలసింది పౌరులే. ★

15 ఫిబ్రవరి 2021, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



ప్రత్యేక వ్యాసం

**ప్రణతోస్మి దివాకరం..!**

26లో




సాహిత్యం

**అమ్మభాష అమ్మతభాష**

36లో

కథ

**మనమెందుకు ఇక్కడే వున్నాం..**

– ఆకురాతి భాస్కర్‌చంద్ర



32లో

వేదిక

**అతిపెద్ద తమాషా**



40లో


| | | | | | |
|---|---|---|---|---|---|
| చదువుల తల్లీ! వందనాలు | – | 11 | మరో పదేళ్లు నేనే! (తెలంగాణ) | – | 30 |
| మైనారిటీ స్వరాలు మారుతున్నాయి (జాతీయం–1) | – | 14 | బాలజాగృతి | – | 46 |
| ధర్మాగ్రహం (ఆంధ్రప్రదేశ్) | – | 16 | వారఫలాలు | – | 48 |
| సైన్యం కోరల్లో మయన్మార్ (అంతర్జాతీయం–1) | – | 24 | పదరసం | – | 49 |
| అంతర్వేది నారసింహుని కల్యాణ మహోత్సవ హేల | – | 29 | కాలక్షేపచిత్రం 'జాంబిరెడ్డి' (సినిమా) | – | 50 |

ఆర్థిక వ్యవస్థను కుంగదీసిన కరోనానూ, ఆర్థిక స్థితిగతులు మరీ పతనం కాకుండా మరొకసారి కాపాడిన కర్షకులనీ దృష్టిలో ఉంచుకుని రూపొందించినదే 2021-2022 కేంద్ర బడ్జెట్. కొవిడ్ 19 వంటి మహమ్మారి నుంచి దేశం కోలుకుంటున్న వేళ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ఆర్థిక వ్యవస్థకు ఒక వ్యాక్సిన్ వలె పనిచేసిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఆరోగ్య రంగానికి 137 శాతం అదనంగా నిధులు కేటాయించడం కనిపిస్తుంది. అలాగే చమురు ఉత్పత్తులతో పాటు, వెండి, బంగారాల మీదా వ్యవసాయ రుసుమును కూడా విధించారు. డిజిటల్ రూపంలో తొలిసారి పార్లమెంటు ముందుకు వచ్చిన ఈ బడ్జెట్ ఎట్టి పరిస్థితులలోను అందరి మెప్పు సాధించలేదు. బడ్జెట్ అంటే కళ్లు మూసుకుని విమర్శించడమే పనిగా పెట్టుకున్న పార్టీలు ఉన్న దేశంలో నిజమైన అంచనాను ఆశించలేం. అయితే జనాకర్షక పథకాలకే కాదు, భారీ పన్నులకు కూడా ఈ బడ్జెట్ దూరంగా ఉంది. కానీ ఇందులో ఉన్న నిర్మాణాత్మకమైన యోజనలకు తగిన ప్రాచుర్యం లభించలేదన్న అభిప్రాయం కూడా బలంగానే ఉంది.




## కేంద్ర బడ్జెట్ 2021-2022

# ఆరోగ్య ప్ర

కొవిడ్ సమయంలో పార్లమెంటులో ప్రవేశ పెట్టిన ఈ దశాబ్దపు తొలి బడ్జెట్ (2021-22) గురించి ఊహించినట్టుగానే దేశంలో చర్చ జరుగుతున్నది. బడ్జెట్‌ను కొందరు విమర్శించడం, కొందరు సమర్థించటం, కొందరు నిరుత్సాహ పరటం ఏటా జరుగుతుంది. ప్రభుత్వం ఆ సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, వాటి సాధనకు అవలంబించ బోయే పద్ధతులు, కార్య ప్రణాళిక, వాటిని అమలు చేయటానికి అవసరమైన వనరుల సమీకరణ, సేకరించిన వనరుల సమర్థ వినియోగం వంటి వివరణాత్మక అంశాలతో కూడుకొన్నదే బడ్జెట్. కాబట్టి దానికి అత్యంత ప్రాధాన్యం.

**పెరుగుతున్న రుణాలు**

దేశంలో జిఎస్‌టి అమలు తరువాత పరోక్ష పన్నులలో సవరింపులు చేసే స్వేచ్ఛ ఆర్థికమంత్రులకు (కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ) తగ్గింది. కానీ ఏ కార్యక్రమ చేపట్టాన్నా నిధులు కావాలి. దానికి ప్రభుత్వాలకి ఉండే మార్గాలు- పన్నులు, సేవలకు రుసుములు వసూలు చేయటం, అవకాశమున్న వాటిని అమ్మటం లేదా అప్పులు చేయటం. వీటిలో పన్నుల ద్వారా ఆదాయం సమకూర్చుకోవటానికి ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తాయి. కానీ ఆ ఆదాయం చాలట్లేదు. కాబట్టి ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి పెరిగింది. ఇతర మార్గాలలో వనరులు సేకరించే క్రమంలో అప్పులు చేయటం పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అప్పులు గణనీయంగా పెరగటం వల్ల ఇతర వ్యాపార, వాణిజ్య వర్గాలకు సంఘటిత రంగం నుంచి లభించే ఆర్థిక వనరులు తగ్గిపోతున్నాయి. ఈ సంవత్సరం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో గతంలో కంటే ఎక్కువ స్థాయిలో అప్పులు చేయబోతున్నట్టు తెలుస్తున్నది. గతంలో ప్రభుత్వం చేసే ఖర్చులో ఎక్కువ భాగం పన్నులు, పన్నేతర మార్గాల నుంచి సమకూర్చుకుని, మిగిలిన దానికి అప్పులు చేసేవారు. ఇప్పుడు దాదాపు పన్ను ఆదాయం ఎంతో అంత మేరకు అప్పు చేయవలసి వచ్చింది. దేశ రాజకీయాలలో 2014వ సంవత్సరం కీలకమైనది. అప్పుడు కేంద్ర ఆదాయం, ఆ సంవత్సరం ప్రభుత్వం చేసిన అప్పుల గురించి తెలుసుకోవటం లేదా గుర్తు చేసుకోవటం ఈ సందర్భంగా అవసరం.

| | వాస్తవ రాబడి | | | అంచనాలు | అంచనాలు |
|---|---|---|---|---|---|
| | 2013-14 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
| పన్ను ఆదాయం | 8,20,766 | 13,19,11 | 13,50,902 | 16,35,409 | 1545396 |
| పన్నేతరఆదాయం | 3,97,033 | 4,87,482 | 3,27,157 | 385017 | 243028 |
| నికర అప్పు | 5,03,225 | 7,84,062 | 9,33,651 | 796337 | 1506812 |
| రెవెన్యూ లోటు | 3,57,298 | 4,55,108 | 6,66,545 | 609219 | 1140576 |
| పన్ను ఆదాయంతో నికర అప్పు | 61.32% | 59.44% | 68.81% | 48.68% | 97.51% |

2014లో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి మన ఆర్థిక పరిస్థితి ఏమిటో 2013-14 గణాంకాల నుంచి తెలుస్తుంది. మొదటి దఫా ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ ఆర్థిక స్థితి కొంతమేరకు మెరుగు

**విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం ఖర్చు తగ్గించటం మంచిది కాదు. కాబట్టి ఎక్కువగా అప్పులు చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం కొవిడ్ ప్రభావం తగ్గటం, ఆర్థిక స్థితి గాడిలో పడటంవల్ల మన ఆర్థిక వ్యవస్థ 2021-22లో వేగం పుంజుకొని 11 శాతం వృద్ధిరేటును సాధిస్తుందని అంచనా వేశారు. అయినా ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయం గత బడ్జెట్‌లో వేసిన అంచనాల మేరకు కూడా చేరుకోలేమని ఈ బడ్జెట్ అంచనాలు చెబుతున్నాయి.**




పడింది. ప్రధానంగా పన్ను ఆదాయ వసూళ్లలో 2014 నుంచి తొలి 4 సంవత్సరాలలో మంచి వృద్ధి నమోదయింది. మొదటి అయిదు సంవత్సరాల కాలంలో పన్ను ఆదాయం 62శాతం కంటే ఎక్కువగా పెరిగింది. అదే కాలంలో ఖర్చు వేగంగా పెరగటంతో అప్పులు కూడా పెరిగాయి. అయితే పై పట్టికలో చూపినట్టు 2013-14లో ప్రభుత్వం చేసిన అప్పులు ఆ సంవత్సర పన్ను ఆదాయంలో పోల్చినప్పుడు 61.32 శాతం ఉండగా అది 2018-19 నాటికి

దాయిని

59.44 శాతానికి తగ్గి మెరుగైన ఆర్థిక స్థితికి అద్దం పట్టింది. అయితే 2019-20లో ఎన్నికలు జరగడంవల్ల కొంతమేరకు ఆదాయం తగ్గటం వల్ల అప్పులు ఎక్కువగా చేయవలసి వచ్చింది.

### కొవిడ్‌తో అంచనాలు తారుమారు

గత సంవత్సరం బడ్జెట్‌లో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే దిశగా చర్యలు చేబట్టి అప్పును ప్రభుత్వ పన్ను ఆదాయంతో పోల్చినప్పుడు 48.68 శాతానికి కుదించే విధంగా అంచనాలు రూపొందించారు. అయితే కొవిడ్ వల్ల అంచనాలు తారుమారై, ఆశించిన మేర ఆదాయం రాలేదు. కానీ విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం ఖర్చు తగ్గించటం మంచిది కాదు. కాబట్టి ఎక్కువగా అప్పులు చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం కొవిడ్ ప్రభావం తగ్గటం, ఆర్థిక స్థితి గాడిలో పడటంవల్ల మన ఆర్థిక వ్యవస్థ 2021-22లో వేగం పుంజుకొని 11 శాతం వృద్ధిరేటును సాధిస్తుందని అంచనా వేశారు. అయినా ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయం గత బడ్జెట్‌లో వేసిన అంచనాల మేరకు కూడా చేరుకోలేమని ఈ బడ్జెట్ అంచనాలు తెలియజేస్తున్నాయి. ఆదాయం అంతగా లేకపోయినా వర్తమాన పరిస్థితులో ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించటం వల్ల ఆర్థిక వ్యవస్థకు కావలసిన ఉత్సాహాన్ని ఇవ్వలేమని భావించి కాబోలు ఇటీవలి కాలంలో ఎప్పుడూ చేయని స్థాయిలో ఈ సంవత్సరం ప్రభుత్వం అప్పు చేయాలని నిర్ణయించి ఆ మేరకు అంచనాలు రూపొందించారు. కేంద్ర ప్రభుత్వమే కాక, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇలాంటి పరిస్థితే ఎదుర్కొంటున్నాయి కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వాలకి కూడా అదనంగా అప్పుచేసే వెసులుబాటు కల్పించారు.

ఆత్మ నిర్భర్ ప్యాకేజీలో భాగంగా కల్పించిన అదనపు వెసులుబాటును దృష్టిలో ఉంచుకుని, 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు వాటి స్థూల ఉత్పత్తిలో 4 శాతం వరకు అప్పు చేసే వెసులుబాటు ఇచ్చారు. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు ఎక్కువ చేసి వ్యయం చేయటం వల్ల ఎటువంటి ప్రయోజనం కలుగుతుందనే సందేహం కొంతమందికి కలగవచ్చు. ప్రభుత్వాలు తమ ఆదాయాలకు మించి, అప్పులు చేసి ఖర్చులు చేయడం వల్ల, మన ఆర్థిక వ్యవస్థలో చాలామందికి డబ్బు అంది, కొనుగోలు శక్తి పెరుగుతుంది. ప్రజలు డబ్బు ఉంటే ఖర్చు చేస్తారు కాబట్టి, దేశంలో వస్తు, సేవల కొనుగోలుకు గిరాకీ పెరుగుతుంది. దాంతో వస్తు, సేవల ఉత్పత్తి పెంచాల్సి వస్తుంది. వస్తు, సేవల ఉత్పత్తి పెంచాలంటే, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంచాలి. ఉపాధి అవకాశాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో తిరిగి మునుపటివలె వేగం పుంజుకుంటుంది. అలాగే ప్రజలు వస్తు సేవల కొనుగోలు, వినిమయం పెంచటంవల్ల ప్రభుత్వాలకు పన్నుల నుంచి, పన్నేతర మార్గాల నుంచి ఆదాయం పెరుగుతుంది. అలా ఆదాయం పెరిగితే తెచ్చిన అప్పుపై వడ్డీలు, అసలు చెల్లింపు వాయిదాలు ప్రజలపై అదనపు భారం మోపకుండా ప్రభుత్వాలు చెల్లించగలుగుతాయి. అందుకని కొవిడ్ వల్ల మన ఆర్థిక వ్యవస్థపై పడిన ప్రభావాన్ని ఎదుర్కొనే చర్యలలో భాగంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్టు ప్రభుత్వం తెలియజేసింది.

### వైద్యరంగం మీద వరాలు

ఈ ప్రభుత్వం గతంలో సంకల్పించిన విధంగా రైతుల ఆదాయం రెట్టింపు చేయటం, మౌలిక




**కొవిడ్ వల్ల దేశంలో వైద్యరంగం ముఖ్యంగా ప్రభుత్వ వైద్యసంస్థల పటిష్టత ఆవశ్యకతపై దేశంలో చర్చ జరుగుతున్నది. ప్రజలకు సంక్రమించే వ్యాధులను తొలిదశతోనే గుర్తించి, వీలైనంతవరకు నివారించి, వ్యాధి వచ్చినవారికి చికిత్స అందించే వ్యవస్థలు పటిష్ట పరచాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తించారు.**




సదుపాయాలు మెరుగుపరచటం, ఆరోగ్య భారతం, సుపరిపాలన, యువతకు అవకాశాలు, అందరికీ విద్య, మహిళా సాధికారత, సమ్మిళిత సమగ్ర వృద్ధి తదితర అంశాలను దృఢపరిచే లక్ష్యంతో బడ్జెట్ రూపొందించినట్టు ఆర్థికమంత్రి తెలియజేశారు. కొవిడ్ వల్ల దేశంలో వైద్యరంగం ముఖ్యంగా ప్రభుత్వ వైద్యసంస్థల పటిష్టత ఆవశ్యకతపై దేశంలో చర్చ జరుగుతున్నది. ప్రజలకు సంక్రమించే వ్యాధులను తొలిదశతోనే గుర్తించి, వీలైనంతవరకు నివారించి, వ్యాధి వచ్చినవారికి చికిత్స అందించే వ్యవస్థలు పటిష్ట పరచాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తించారు. వైద్యరంగంలో ప్రభుత్వ సంస్థలను పటిష్టపరచటానికి రూ.64,180 కోట్ల రూపాయలతో ప్రధాన మంత్రి ఆత్మనిర్భర్ స్వాస్థ్ భారత్ యోజన అనే పథకాన్ని ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. ఈ పథకం, వాటి లక్ష్యాలు, అంచనాలు బాగానే ఉన్నాయి. కానీ దీనిని అమలుచేయడానికి ఆరేళ్ల పడుతుందన్నారు.

ఈ సంవత్సరం దీనికి ఎంత కేటాయించారో స్పష్టంగా తెలియజేయలేదు. ఈ బడ్జెట్‌లో ఆరోగ్యం కోసం చేసిన కేటాయింపులు మన స్థూల జాతీయ ఉత్పత్తిలో 1.8 శాతం కంటే ఎక్కువ అని బడ్జెట్ ప్రధానాంశ పట్టికల్లో పేర్కొన్నప్పటికీ, వివరాలలోకి వెళ్లినపుడు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వ్యయం కోసం చేసిన కేటాయింపులు రూ. 71,268.77 కోట్లు మాత్రమే. ఇది 2020- 21 సవరించిన అంచనాల కంటే తక్కువ. వాస్తవ కేటాయింపులను పరిశీలించినప్పుడు ఈ సంవత్సరం ప్రకటించిన ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ స్వాస్థ్ భారత్ యోజన అమలు నామమాత్రంగానే ఉండబోతుందని, ఎక్కువ సమయం పథకం విధి విధానాల రూపకల్పనకే తీసుకుని ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో



నామమాత్రం నిధుల విడుదలతో సరిపుచ్చుతారని అర్థం చేసుకోవచ్చు.

పట్టణాలలో మంచినీటి సౌకర్యం కల్పించటానికి జలజీవన మిషన్ (అర్బన్) పేరుతో ఒక పథకాన్ని ప్రకటించారు. దేశంలో 4378 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2.86 కోట్ల గృహాలకు మంచినీటి కుళాయిల సౌకర్యం కల్పించటానికీ, అయిదువందల అమృత్ పట్టణాలలో వ్యర్థాల నిర్వహణ కోసం 2,87,000 కోట్లతో భారీ పథకాన్ని ప్రకటించారు. దీనికి కూడా ఈ సంవత్సరం ఎంత ఖర్చు చేయబోతున్నారో స్పష్టంగా తెలియజేయలేదు. ఇప్పటికే అమలు జరుగుతున్న జలజీవన్ మిషన్ (గ్రామీణ)కు కేటాయింపులు భారీగా పెంచారు కాబట్టి, పట్టణ ప్రాంతాలకు కూడా కొంతమేరకు నిధులు ఈ పథకం క్రింద విడుదల చేస్తారని ఆశించవచ్చు.

## తగ్గని రక్షణ రంగ కేటాయింపులు

ఈ ప్రభుత్వం రక్షణరంగం విషయంలో ఎటువంటి రాజీపడదని ప్రజల నమ్మకం. రక్షణ వ్యవస్థను పటిష్టపరచటానికి తగు చర్యలు తీసుకుంటుందని ప్రజల నమ్మకం. అయితే రక్షణపరంగా దేశం తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న వేళ, ముఖ్యంగా చైనా మరింత దూకుడుగా మన సైనికుల్ని కవ్విస్తున్న వేళ కూడా రక్షణ రంగానికి కేటాయింపులు పెద్దగా పెంచలేదని, గత బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల కన్నా ఈ సంవత్సరం కొంత ఎక్కువగా కేటాయింపులు చేసినట్టు కనిపించినా, పెరిగిన ద్రవ్యోల్బణం పరిగణలోకి తీసుకుంటే వాస్తవ కేటాయింపులు గత సంవత్సరం కంటే తక్కువ అని తెలుతుందని కొంతమంది ఆక్షేపిస్తున్నారు. ఇటువంటి వాదనలు వినిపించేవారు సమగ్ర దృష్టితో చూస్తే వారి వాదనలో అంతగా పసలేదని వారికే తెలుస్తుంది. కరోనా వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గింది, దానికితోడు ఇతర ఖర్చులు పెరిగాయి. భారీగా అప్పులు చేసి మరీ సంక్షేమ పథకాలకి నిధులు విడుదల చేయటం జరుగుతున్నది. ఇటువంటి పరిస్థితులలో కూడా రూ. 4.80 లక్షల కోట్ల కంటే ఎక్కువగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. అవసరాన్ని బట్టి ఈ రంగానికి మరిన్ని నిధులు విడుదల చేయటానికి ప్రభుత్వం వెనుకాడదని ఇటువంటి విమర్శలు చేసేవారికి కూడా తెలుసు. రక్షణ రంగంలో జరిపిన కేటాయింపులలో ఎక్కువ భాగం పెన్షన్లకే ఖర్చు అవుతుందని దాదాపు లక్షన్నర కోట్లకు పైగా ఖర్చు అవుతున్నది కాబట్టి దాన్ని మినహాయిస్తే రక్షణరంగ కేటాయింపులు తక్కువగానే ఉన్నాయన్న భావన కొంతమంది నిపుణులు వెలిబుచ్చుతున్నారు. కొంతమేరకు ఇది వాస్తవమే అయినా వర్తమాన పరిస్థితులలో ఇంతకన్నా ఎక్కువ కేటాయింపులు చేయటానికి వనరులు అనుమతించదనే విషయాన్ని గుర్తించాలి.

## సేద్యంలో మౌలిక సదుపాయాల కల్పన

ఈ బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయానికి చేసే కేటాయింపులు భారీగా పెంచి రూ. 5.5 లక్షల కోట్ల రూపాయలు ఈ సంవత్సరం ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు. పెట్టుబడి వ్యయం పెరగటంవల్ల దేశంలో మౌలిక సదుపాయాల కల్పన వేగం పుంజుకుంటుంది. దానివల్ల అనేక నిర్మాణ వస్తుసేవల ఉత్పత్తిలోని వారికి ఉపాధి పెరుగుతుంది, ఆ రంగంలోని ఆదాయాలు పెరుగుతాయి. దానితో సమాజంలో ఆర్థిక వ్యవస్థ వేగం పుంజుకుంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి కాబట్టి, ఔత్సాహికులు చాలామంది నూతన వ్యాపార అవకాశాలను వెతుక్కొంటారు. దాని ప్రయోజనం ఎలా ఉంటుందో వివరించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం అప్పుచేసినా పెట్టుబడి వ్యయం పెరిగితే ప్రజలపై అధిక భారం పడదు.

## స్వచ్ఛ భారత్ 2

మనం గతంలో నిర్మల్ భారత్ అభియాన్ చూసాం. దానికి ముందు అటువంటి పథకాలు అనేకం చూసాం. ఆ తరువాత స్వచ్ఛభారత్ చూసాం. ప్రభుత్వం భారీ వ్యయంతో ఈ స్వచ్ఛ పరిశుభ్రతలను ఉద్యమస్ఫూర్తితో అమలుచేసింది. దానివల్ల దేశంలో బహిరంగ ప్రదేశాలలో మల మూత్రవిసర్జన తగ్గింది. ఇప్పుడు పట్టణాలలో దీనిలో కొంత మార్పు చేసి స్వచ్ఛ భారత్-2 ను అమలు చేయబోతున్నారు. వచ్చే అయిదు సంవత్సరాలకుగాను రూ. 1,41,678 కోట్ల ఖర్చుతో ఈ స్వచ్ఛభారత్-2ను అమలు చేయబోతున్నట్టు బడ్జెట్‌లో ప్రకటించారు. ఒక రకంగా చూస్తే పారిశుద్ధ్యం, స్వచ్ఛత వంటివి స్థానిక సంస్థలు చూసుకోవాలి. కాని వాటికి ఉన్న నిధులు సరిపోక పోవటం వల్ల, పారదర్శకత లేకపోవడం వల్ల ఇటువంటి పథకాలు అమలు చేయాల్సి వస్తున్నది. అలాగే పట్టణాల్లో ప్రజారవాణా సౌకర్యం మెరుగుపరచటానికి ముఖ్యంగా పట్టణాలలో బస్సు సౌకర్యం పెంచటానికి రూ. 18వేల కోట్లతో ఒక

**2020-21 వార్షిక బడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి కేటాయించిన రూ.94,452 కోట్ల నుంచి, 2021-22 బడ్జెట్‌లో ఆ రంగానికి 2,23,846 కోట్లకు పెంచారు. అంటే 137 శాతం కేటాయింపులు పెరిగాయి. అందులో 15.6 శాతం కరోనా టీకాల పంపిణీకి కేటాయించారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను టీకాల పంపిణీకి రూ. 35,000 కోట్లు కేటాయించడం శ్లాఘించదగినదే.**




పథకాన్ని ప్రారంభించ బోతున్నట్టు ప్రకటించారు. అనేక పట్టణాలలో ప్రజారవాణా వ్యవస్థ పటిష్టంగా లేకపోవటంవల్ల ప్రజలు వ్యక్తిగత వాహనాలను ఎక్కువగా వాడటం, దానివల్ల ట్రాఫిక్‌తోపాటు అనేక సమస్యలు పెరగటం మనం నిత్యం అనుభవిస్తున్నాం. ఇటువంటి ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు సాయంగా నూతన పథకాన్ని ప్రవేశపెట్టటాన్ని స్వాగతించవలసిన అంశం. ఈ సమస్యకు 18వేల కోట్లు సరిపోవనే వాదన అనవసరం. సమస్య పరిష్కారానికి కేంద్రం చొరవచూపటమే తొలి అడుగు. అవసరాన్నిబట్టి మరికొన్ని నిధులు సమకూర్చటానికి అవకాశం ఉంటుంది. అలాగే మెట్రో రైళ్ల వ్యవస్థ 27 రాష్ట్రాల్లో ప్రజల అవసరాలు తీర్చటానికి సేవలు అందిస్తున్న దంటే అందులో కేంద్రం చొరవ ఉన్నదన్న అంశాన్ని గుర్తించాలి.

**కొత్త బాటలో మెట్రో**

ఇప్పుడు ఈ మెట్రోరైలు వ్యవస్థను మరిన్ని రాష్ట్రాలకు విస్తరించటానికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కరోనా సమయంలో కూడా ఇటువంటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపటం ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుంది. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలను అందించ టంలో గతంలో కంటే ఇప్పుడు ఎంత పెరిగిందో వివరాలను ఈ బడ్జెట్‌లో పొందుపరిచారు. రైతుల పంటలకి గిట్టుబాటు ధరల విషయంలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని అడ్డుకోవటానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

అన్ని వర్గాలను తృప్తి పరచటం అసాధ్యం. కానీ ప్రస్తుత తరుణంలో అన్ని వర్గాల అవసరాలను గుర్తించి, ఉన్న నిధులనే కాక అదనపు నిధులను సమకూర్చుకొని దాదాపు అన్ని వర్గాల అవసరాలకు సాధ్యమైనంత మేరకు నిధులు సమకూర్చడంతో పాటు, ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా కోలుకుని వృద్ధి చెందటానికి వీలుగా చర్యలు తీసుకుంటూ గతంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు కొనసాగిస్తూ, మరిన్ని సంస్కరణలకి శ్రీకారం చుట్టి ఉద్దీపనలు అవసరమైన మేరకు అందిస్తూ, సుపరిపాలనా, సంక్షేమం, అభివృద్ధి వంటి అంశాలకు తగు ప్రాధాన్యం ఇస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్టుగా భావించాలి. అయితే దురదృష్టవ శాత్తు ఇందులోని అంశాలలో మంచివాటికి తగిన ప్రచారం లభించలేదని చెప్పవలసి వస్తుంది.

**వ్యాసకర్త : ఆర్థిక నిపుణులు**

# ఆరోగ్య రంగానికి వ్యాక్సిన్

గడచిన వందేళ్లలో ప్రపంచం చూడని మహా విపత్తు కొవిడ్ 19. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశమైనా ఈ మహమ్మారి ప్రభావంతో నెలకొన్న పరిస్థితులను బట్టే ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కరోనా కేంద్ర బిందువుగానే నడవవలసి ఉంటుంది. సరిగ్గా ఇలాంటి స్పృహనూ, వాస్తవికతనూ ప్రతిబింబించినదే మన కేంద్ర బడ్జెట్. ఆర్థికాంశాలతో పాటు, ఆరోగ్యరంగాన్ని విస్మరించడం సాధ్యంకాని ఒక కీలక దశలో ప్రపంచం ఉంది. కొవిడ్ సంక్షోభం యాభయ్ వేల మంది వరకు మరణిస్తున్నారు. ఇప్పటి వరకు ఐదు రాష్ట్రాలకే పరిమితమైన న్యూమోకోకిల్‌ను ఇప్పుడు దేశమంతా విస్తరింపచేయాలని కూడా అనుకుంటున్నట్టు మంత్రి వెల్లడించడం ముదావహమే. పీఎం ఆత్మనిర్భర్ భారత్ పథకం పేరుతో ప్రైమరీ, సెకండరీ, ప్రాంతీయ సంరక్షణ ఆరోగ్య వ్యవస్థలను ఏర్పాటు చేస్తామని, కొత్తగా వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందిస్తామని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి భారతదేశంలో ఇలాంటి వ్యవస్థ అత్యవసరం.

నేర్పిన పాఠాల నుంచి జనించిన బడ్జెట్ అంటూ చాలా పత్రికలు వ్యాఖ్యానించడం అక్షరసత్యమే కూడా. 2020-21 వార్షిక బడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి కేటాయించిన రూ.94,452 కోట్ల నుంచి, 2021-22 బడ్జెట్‌లో ఆ రంగానికి 2,23,846 కోట్లకు పెంచారు. అంటే 137 శాతం కేటాయింపులు పెరిగాయి. అందులో 15.6 శాతం కరోనా టీకాల పంపిణీకి కేటాయించారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను టీకాల పంపిణీకి రూ. 35,000 కోట్లు కేటాయించడం శ్లాఘించదగినదే. ఈ మొత్తం చాలకపోతే మరిన్ని కేటాయింపులు చేయడానికి కూడా కేంద్రం సిద్ధంగా ఉందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పడం స్వాగతించదగినది. న్యూమోకోకల్ టీకాను కూడా అందించడానికి కేంద్రం సిద్ధపడుతోంది. ఇది కూడా వాస్తవిక దృష్టితో తీసుకున్న మంచి నిర్ణయం. న్యూమోనియా, మెనింజైటిస్, సెప్టిసీమియా వంటి వాటి నుంచి రక్షించడానికి ఆ టీకా ఉపకరిస్తుంది. వాటితో ఏటా



**డా॥ దేమె రాజారెడ్డి**
**న్యూరో సర్జన్, అపోలో**

దీనిని పటిష్టంగా, సాధ్యమైనంత త్వరగా అమలు చేస్తే గ్రామీణ భారతం నుంచి నగరాలకు వైద్యం చేయించుకోవడానికి వచ్చే వారి సంఖ్యను తగ్గించుకోవచ్చు.

చాలా దేశాలు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాయి. దానికి తగ్గట్టే మన బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని అనిపిస్తుంది. వ్యాక్సిన్ విషయంలో విధానం కూడా సరైన దిశలోనే ఉందని అనిపిస్తుంది. బయటి మార్కెట్‌లో ఈ వ్యాక్సిన్ అమ్మడానికి ఇంతవరకు అనుమతులు లేవు. అదే జరిగితే సాధారణ ప్రజలకు ఘోరమైన అన్యాయమే జరుగుతుంది. ప్రభుత్వానికి రూ. 200/-లకు, ప్రైవేటు వ్యక్తులకైతే రూ. 1000/లకు ఇస్తారు. నిజానికి ప్రైవేటు మార్కెట్‌లో ఈ వ్యాక్సిన్ అమ్మకాలను అనుమతిస్తే నల్ల బజారు విస్తరించే ప్రమాదమే ఉంది. అవన్నీ ఎలా ఉన్నప్పటికీ కరోనా వ్యాక్సిన్ తయారీ వరకు కూడా భారతదేశ ఫార్మసీ పరిశ్రమది విజయగాథ. కానీ వ్యాపారం కూడా వాటికి ప్రధానమే కాబట్టి కొన్ని ఇబ్బందులు ఉంటాయి. అవి తలెత్త కుండా ఈ ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించడమే విశేషం. అలాగే వారియర్స్‌కు ముందు ఇవ్వాలన్న యోచన కూడా సముచితంగా ఉంది. తరువాత పెద్ద వయసువారు, పేదలు ఇలా ప్రాధాన్యం ఏర్పరచడం కూడా సబబే. ఒకటి అంగీకరించాలి. గతంలో చాలా బడ్జెట్‌లు వచ్చాయి. కానీ ఆరోగ్య రంగానికి ఇంత పెద్ద పీట వేసిన బడ్జెట్ కానరాదు. చివరిగా కొవిడ్ వ్యాక్సిన్‌ను రూపొందించడంలో మన శాస్త్రవేత్తల ప్రతిభకు దేశం ధన్యవాదాలు చెప్పాలి. ★

**ఈ బడ్జెట్ (2021-22) అటు గ్రామసీమల వృద్ధితో పాటు వ్యవసాయాన్ని బలోపేతం చేయటం, రైతుల ఆదాయాన్ని ఇనుమడింపజేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపిందనడం వాస్తవం. గత సంవత్సరం, వ్యవసాయరంగానికి రూ.1.45 లక్షలు కేటాయించగా ఈసారి ఏమాత్రం కోత లేకుండా రూ. 1.48 లక్షల కోట్లను కేటాయించడమే ఇందుకు నిదర్శనం.**




వ్యావసాయక భారతావనికి వ్యవసాయాభివృద్ధే శ్రీరామరక్ష. ఇది గుర్తించే కేంద్ర ప్రభుత్వం పలు పథకాలతో ఆ రంగాన్ని బలోపేతం చేస్తున్నది. కరోనా కష్టకాలంలో చాలా దేశాల ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్నమైనప్పటికీ, మన దేశ ఆర్థిక స్థితి కకావికలం కాకుండా నిలబడడానికి దోహదం చేసినది సేద్యమే.

ఈ బడ్జెట్ (2021–22) అటు గ్రామసీమల వృద్ధితో పాటు వ్యవసాయాన్ని బలోపేతం చేయటం, రైతుల ఆదాయాన్ని ఇనుమడింపజేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపిందనడం వాస్తవం. గత సంవత్సరం, వ్యవసాయరంగానికి రూ. 1.45 లక్షలు కేటాయించగా ఈసారి ఏమాత్రం కోత లేకుండా రూ. 1.48 లక్షల కోట్లను కేటాయించడమే ఇందుకు నిదర్శనం.




రైతులకు అందించే వ్యవసాయ రుణాల పరిమితిని గణనీయంగా పెంచటం హర్షణీయం. గత బడ్జెట్‌లో 15 లక్షల కోట్లుగా ఉన్న ఈ రుణ పరిమితిని, ఈ బడ్జెట్‌లో 16.5 లక్షల కోట్లకు పెంచారు. ఈ పెంపును రైతులకు పూర్తిస్థాయిలో, ఇబ్బందులు లేకుండా అందజేసేందుకు రుణ పంపిణీని సరళీకృతం చేయాలి. ఇందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ఎక్కువ మంది రైతులకు అందివ్వాలి. ఆ కార్డుల ద్వారా రుణాలను తీసుకున్నపుడు ఒక పంటకాలం వరకు వడ్డీ లేకుండా, ఆ పైన మాత్రమే పావలా వడ్డీ తీసుకుంటే రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

గతంతో పోల్చితే ఈ బడ్జెట్ కేటాయింపులలో కొద్దిపాటి పెంపే కనిపించినప్పటికీ, ఇప్పటికే వ్యవసాయాన్ని బలోపేతం చేసేందుకు అమలవుతున్న పథకాలన్నీ యధాతథంగా కొనసాగుతాయని అర్థం చేసుకోవాలి.

కరోనా కాలంలో ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా వ్యవసాయరంగంలో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లకు పైగా కేటాయించి ప్రగతికి బాటలు వేశారు. అదే క్రమంలో ఈసారి కూడా వ్యవసాయరంగంలో మౌలిక సదుపాయాల వృద్ధికి పెద్దపీట వేశారు. వ్యవసాయరంగంలో మౌలిక సదుపాయాల వృద్ధికి 'అగ్రిసెస్' పేరుతో పెట్రోల్‌పై రూ. 2.50, డీజిల్‌పై రూ. 4.00 సుంకం విధించటం ద్వారా వచ్చే ఆదాయంతో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉద్దేశించారు. దార్శనికతతో కూడుకున్న ఈ చర్య మౌలిక సదుపాయాల కల్పనలోనూ వ్యవసాయ రంగాన్ని మరింత వృద్ధి చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఆ రెండు చమురు ఉత్పత్తుల మీదనే గాకుండా ఇంకో 10 వస్తువులపై సుంకాన్ని విధించి, వేలకోట్ల రూపాయలను సేకరించవచ్చు. అలా సేద్యంలో మౌలిక సదుపాయాల కల్పనను పటిష్టం చేయవచ్చు. రైతుల అవసరానికి సరిపడా రుణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు తగినన్ని పెట్టుబడులను పూర్తి స్థాయిలో కల్పిస్తే, కరోనా కాలంలో ఆదుకొన్న తీరులోనే మన ఆర్థికప్రగతికి వ్యవసాయం దోహదపడుతుంది.

రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచాలంటే వ్యవసాయోత్పత్తులను పెంచడంతో పాటు, వాటికి గిట్టుబాటు ధర కల్పించటం అవసరం. ఈ దిశగా కేంద్రం ఇప్పటికే సాగు వ్యయాలను దృష్టిలో ఉంచుకొని అదనంగా 30 శాతం పెంచి కనీస మద్దతు ధరల విధానాన్ని రూపొందించింది. కనీస మద్దతు ధరలు ఇదే విధంగా కొనసాగుతాయని ప్రభుత్వం హామీ ఇవ్వటం ముదావహం. కనీస మద్దతు ధరను ఆ పరిధిలోని పంటలతో పాటు ఇతర పంటలకు విస్తృతపరచేందుకు ప్రభుత్వం సత్వర చర్యలకు నాంది పలకటం మంచి చర్యే.

పంటల ఉత్పత్తులను కనీస మద్దతు ధరలకు మించి విక్రయించేందుకు మార్కెటింగ్ వ్యవస్థలోని మౌలిక సదుపాయాలను పటిష్టం చేయడం ముఖ్యం.



**ప్రొ॥ పి. రాఘవరెడ్డి**
**ఆచార్య ఎన్జీ రంగా, వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి**

పూర్తిగా సంక్షేమానికే గాకుండా, ఇలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తే వ్యవసాయ రంగాభివృద్ధికి, రైతు సంక్షేమానికి దారి ఏర్పడుతుంది. గ్రామీణ ప్రాంత మౌలిక సదుపాయాలకు బడ్జెట్‌లో రూ. 40,000 కోట్లు కేటాయించి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుంది.

ప్రస్తుతం దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీలు క్రమబద్ధీకరిస్తున్న మండీలు సుమారు ఏడు వేలున్నాయి. ఇప్పటివరకు గ్రామాల్లో ఉన్న 22,000 సంతలను అభివృద్ధి చేసి, జాతీయ స్థాయిలో అనుసంధానం చేస్తూ, ప్రతి 5 కిలోమీటర్లకు ఒక సంత (మండీలను) ఏర్పాటు చేసే విధంగా మున్ముందు చర్యలు తీసుకోవాలి. ఈ చర్యల ద్వారా మార్కెట్లను విస్తృతపరచి, ప్రైవేట్ రంగాన్ని కూడా పోటీదారుగా చేర్చి, వ్యవసాయ ఉత్పత్తుల సత్వర కొనుగోలుతో పాటు కనీస మద్దతు ధరల కన్నా హెచ్చుగానే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ దిశగానే లక్ష కోట్ల మేరకు మౌలిక వసతుల నిధిని మార్కెటింగ్ కమిటీల కోసం ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించటం ముదావహం. కిసాన్ సమ్మాన్‌నిధికి ఈ బడ్జెట్‌లో రూ. 5,000 కోట్లు కేటాయించినప్పటికి అర్హులైన ప్రతి ఒక్కరికి నగదును మూడు దఫాలుగా ఇవ్వటం జరుగుతుందని ప్రభుత్వం చెపుతున్నది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పనులు కల్పించేటపుడు, రైతులను అందుబాటులో ఉంచడం వల్ల వ్యవసాయపనుల్లో కూలీల కొరత లేకుండా, వ్యవసాయం కుదేలు కాకుండా సాగుతుంది. వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పనులను అనుసంధానం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు ఆశిస్తున్నారు.

ఈనామ్ మార్కెట్ల బలోపేతానికి వెయ్యి కోట్లు కేటాయించటం మంచి పరిణామమే. అలాగే పత్తిలో దిగుమతి సుంకాన్ని విధించటం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ బడ్జెట్ మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు కొనసాగింపు, వ్యవసాయ రుణపరిమితి లక్ష్యం పెంపు, పశు, మత్స్య, పాడి పరిశ్రమ రంగాలపై ప్రత్యేక దృష్టి, వ్యవసాయ మార్కెట్ల సాధికారతకు నిధులను కేటాయించటం సంతోషదాయకం. ఈ బడ్జెట్‌తో పాటు ఆత్మనిర్భర్ ద్వారా భారత్ పటిష్టమై తలఎత్తుకుని ముందుకు సాగుతుందని ఆశించవచ్చు. ★

# చదువుల తల్లీ! వందనాలు..

విద్యవల్ల వినయం, వినయం వల్ల పాత్రత, పాత్రత వల్ల ధనం, ధనం వల్ల ధర్మం, దాని కారణంగా ఐహికాముష్మిక సుఖమూ కలుగుతాయని ఆర్యవాక్కు. వీటన్నిటి పెన్నిధి చదువుల తల్లి అనుగ్రహం. 'విద్వాన్ సర్వత్ర పూజ్యతే..' అనే హితోక్తికి హేతువు సకలజ్ఞాన ప్రదాయిని సరస్వతీ మాత. సురగురువు లాంటి అసామాన్యుల నుంచి సామాన్యుల వరకు ఆమె దయాలబ్ధపాత్రులే. మేధాశక్తి, విద్యాసంపద గల దేవతాగురువు బృహస్పతి విద్యాసిద్ధి కోసం వాణీని ఆశ్రయించారని కథనం. మహాపండితుడిగా వినుతికెక్కిన ఆదిశేషువు కూడా భూదేవి జ్ఞానభిక్ష కోరినప్పుడు సరస్వతీదేవిని ఉపాసించే భూమాతకు జ్ఞానబోధ చేశారని బ్రహ్మాండ పురాణం చెబుతోంది. గురుశాపంతో విద్యలన్నీ కోల్పోయిన యాజ్ఞవల్క్యమహర్షి సూర్యుని సూచన మేరకు శారదాదేవిని ప్రార్థించారట. సరస్వతీదేవి లేకపోతే లోకమంతా మృతప్రాయమేనంటూ ఆమె వైభవవైశిష్ట్యాలను వివరించారు. అంతటి విశిష్టత కలిగిన శారదామాత శ్రీమన్నారాయణుడి నాలుక నుంచి ఉద్భవించిందని పురాణగాథ. 'తెల్లని వస్త్రం ధరించిన సరస్వతీదేవి కాంతిమంత వదనంతో చల్లని చిరునవ్వు వెదజల్లుతుంటుంది. సత్త్వగుణ ప్రదాయినియై విరాజిల్లుతుండగా, బ్రహ్మాది దేవతలంతా ఆమెను కీర్తిస్తుంటారు' అని దేవీ భాగవతంలో శ్రీ మహావిష్ణువు నారదమునికి వివరించారు.

వాణీ బ్రహ్మ స్వరూపిణి. సర్వవిద్యలకూ అధిదేవత. ఆమె శక్తి వల్లనే ప్రాణులకు ఉలుకు, పలుకు సిద్ధిస్తున్నాయి. దీపం నుంచి కాంతి ప్రసరించినట్లు ఆమెలోని చైతన్యం జగత్తంతా వెల్లివిరుస్తుంది. ఆ చదువుల తల్లి మాఘ శుద్ధ పంచమినాడు ఉద్భవించారు. దీనిని శ్రీ పంచమి అనీ అంటారు. బౌద్ధులు దీనిని మంజుపంచమిగా పిలుస్తారు. సరస్వతీ ఆరాధన సనాతన వైదిక ధర్మంలోనే కాకుండా బౌద్ధజైనాలలోనూ కనిపిస్తోంది.

ఈ రోజే కాకుండా చైత్రమాసంలో వచ్చే పంచమి నాడు, శరన్నవరాత్రుల సందర్భంగా మూలానక్షత్రం నాడు 'పలుకుతేనెల'తల్లిని ప్రత్యేకంగా అర్చిస్తారు. సరస్వతీమాత ఆలయాలలో లేదా మూలా నక్షత్రంలో మహా సరస్వతిగా అలంకరించిన నాడు పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు. వసంత పంచమి నాడు విద్యా సామగ్రిని అమ్మవారి సమక్షంలో ఉంచి ప్రత్యేకంగా అర్చించినా ప్రతినెలా మూలానక్షత్రం నాడు సరస్వతిని పూజించాలని, పాయసం, చెరకురసం, ఆవుపాలు, అరటిపళ్లు, చక్కెర, పటిక బెల్లం లాంటి సాత్విక పదార్థాలు నివేదించాలని పెద్దలు చెబుతారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలలోని సరస్వతీ క్షేత్రాలను స్థూలంగా మననం చేసుకుంటే..





డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

**బాసర**

*'శరదిందు సమాకారే పరబ్రహ్మ స్వరూపిణి*
*వాసరా పీఠ నిలయే సరస్వతీ నమోస్తుతే'...*

వేదవ్యాస ప్రతిష్ఠితమైన బాసర (తెలంగాణ రాష్ట్రం, నిర్మల్ జిల్లా)లోని జ్ఞానసరస్వతి విశేష పూజలందుకుంటున్నారు. గోదావరి తీరంలో పరమాత్ముడి గురించి తపస్సు ఆరంభించిన వ్యాసుడు శారదాదేవి ఆదేశానుగుణంగా నిత్యం అనుష్ఠాన సమయంలో మూడు పిడికిళ్ల ఇసుకను ఒడ్డున మూడురాశులుగా పోయసాగారు. అలా ఆ రాశులు ముగ్గురమ్మల మూర్తులయ్యాయి. సరస్వతీదేవిని అధిదేవతగా, మిగతా ఇద్దరిని(మహాలక్ష్మీ, మహాకాళి)ప్రత్యధి దేవతలుగా వ్యాసుడు ప్రతిష్ఠించాడు. ఆయన తపస్సు చేయడం వల్ల ఆ ప్రాంతానికి వ్యాసపురి అని పేరు వచ్చిందని చెబుతారు. కాలక్రమంగా వాసరగా, బాసరగా ప్రసిద్ధికెక్కింది. పుష్య బహుళ పంచమి నుంచి మాఘశుద్ధ అష్టమి వరకు పద్దెనిమిది రోజుల పాటు శ్రీ పంచమి ఉత్సవాలు నిర్వహిస్తారు. శ్రీపంచమి నాడు అమ్మవారికి మహాభిషేకం తరువాత పుష్పాలంకరణ కన్నుల పండువగా ఉంటుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని చిన్నకోదూరు సమీపంలోని అనంతసాగరంలోని సరస్వతీక్షేత్రంలోని మూలమూర్తి నిలుచుని దర్శనం ఇవ్వడం ప్రత్యేకత.

**కొలను భారతి...**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కొలనుభారతీ దేవి క్షేత్రంలో శ్రీపంచమితో పాటు అన్ని ముఖ్య పర్వదినాలలో ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తారు. నాలుగు చేతులతో ఆవిర్భవించిన అమ్మవారు వీణాపాణిగా కాకుండా పుస్తకధారిణిగా ఉండడం విశేషం. సప్తరుషులు యాగం చేసినప్పుడు యాగఫలంగా భారతి స్వయంభువుగా వెలిశారని చరిత్ర చెబుతోంది.

**కొలనులో కొలువు తీరిన...**

కేరళలోని కొట్టాయం సమీపంలోని పనచ్చికాడులో మూకాంబికగా పిలుచుకునే సరస్వతీదేవి పచ్చని ప్రకృతి మధ్య చిన్న కొలనులో కొలువుదీరారు. నవరాత్రులలో విద్యార్థులు, రచయితలు తమ పుస్తకాలు, రచనలు అమ్మవారి దగ్గర ఉంచి విజయ దశమి నాడు తిరిగి తీసుకోవడం సంప్రదాయం.

శంకరభగవత్పాదులు నెలకొల్పిన నాలుగు ఆమ్నాయ పీఠాలలో దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠం మొట్టమొదటిది. తుంగాతీరంలో ప్రసవవేదన పడుతున్న కప్పకు త్రాచుపాము తన పడగ నీడలో ఆశ్రయమిచ్చిన దృశ్యం ఈ పీఠస్థాపనకు ప్రేరణగా చెబుతారు. లోకానికి ప్రేమసుధలు పంచే విద్యా నిలయంగా శంకరులు ఈ పీఠాన్ని స్థాపించారు. అనంతర కాలంలో ఆలయ స్వర్ణగోపుర ప్రభలతో తళుకులీనుతోంది. ఆలయ జీర్ణోద్ధరణ, నవీకరణ సందర్భాలలో కుంభాభిషేకాలు నిర్వహించాలన్న ఆగమశాస్త్ర నిర్దేశానుసారం ఆలయ స్వర్ణగోపురానికి పన్నెండేళ్లకు ఒకసారి శ్రీపంచమి నాడు కుంభాభిషేకం నిర్వహిస్తారు.

గుజరాత్‌లోని మాండ్లిక్‌పూర్, అహ్మదాబాద్, సిద్ధపూర్, వాంకనేర్, రాజస్థాన్‌లోని బరాన్, పుష్కర్, లక్ష్మణ్‌గఢ్, ఖోడియార్ నగర్, కళ్యాణ్, గగోదర్, పదుస్మ, దింగుచా, నానాజదేశ్వర్, భీంపూర్, రాజ్‌పూర్, పల్లు, కమ్లి, సెవారీ, సారంగవాస్, కశ్మీర్‌లోని శ్రీనగర్, ఉత్తరప్రదేశ్‌లోని హనుమాన్ గంజ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని బార్మోర్, పంజాబ్‌లోని ధురీ, తమిళనాడులోని కూత్తనూర్, కేరళలోని కొల్లూరు, తెలంగాణలో వర్గల్‌లో అమ్మవారి ముఖ్య ఆలయాలు ఉన్నాయి. ★

**ఢిల్లీలో అత్యంత భద్రత ఉండే ప్రాంతమది. అంతకు మూడు రోజుల క్రితమే గణతంత్ర దిన వేడుకలు జరిగాయి. రైతులుగా చెప్పుకుంటున్న కొందరు అరాచకవాదులు అదేరోజు భారీ హింసకు పాల్పడ్డారు. పరిస్థితులు కుదుట పడుతున్న సమయంలో జనవరి 29న బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనతో దేశమంతా ఉలిక్కిపడింది. సాధారణ పేలుడు అయినా దాని వెనుక, ముందు పరిణామాలు ఆందోళనకరంగా కనిపిస్తున్నాయి. ఈ ఘటనకు పాల్పడిన వారి లక్ష్యం ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం అయినా, దాని వెనుక అంతర్జాతీయ పరిణామాల మూలాలు సుస్పష్టం. ప్రాథమిక ఆధారాల ప్రకారం ఇది ఇరాన్ పనే అంటున్నారు. ఈ చర్యకు కారకులెవరైనా దాని మూలాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నాయి కేంద్రప్రభుత్వ బృందాలు.**




# ఇరాన్

ఢిల్లీలో విజయ్‌చౌక్ దగ్గర బీటింగ్ రిట్రీట్ వేడుకలు జరుగుతున్నాయి. గణతంత్ర వేడుకలకు ముగింపుగా ప్రతి ఏటా ఆనవాయితీగా జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా మంత్రులు, త్రివిధ దళాల అధిపతులు పాల్గొన్నారు. వేడుకలు ముగింపు దశకు వస్తుండగా అక్కడికి కేవలం 1.4 కిమీ దూరంలోనే ఉన్న అబ్దుల్ కలాం రోడ్డులో పేలుడు చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద జరిగిన ఈ ఘటనతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. తక్కువ తీవ్రత ఉన్న 'ఐఈడీ'ని గుర్తు తెలియని వ్యక్తులు పేల్చినట్లు కనుగొన్నారు.

కార్యాలయం వద్ద పూల కుండీలో బాంబు ఉంచినట్టు గుర్తించారు. ఘటనా స్థలిలో బాంబును అనుసంధానం చేసే వస్తువులను ఫోరెన్సిక్ నిపుణులు కనుగొన్నారు. తీగలు, బాల్ బేరింగులు, ఇతర వస్తువులు లభ్యమయ్యాయి. అలాగే ఘటనా స్థలిలో నిందితులు ఓ లేఖను వదిలివెళ్లారు. ఇంగ్లిష్‌లో ఉన్న ఈ లేఖను ఇజ్రాయెల్ రాయబారిని ఉద్దేశించి రాశారు. ఇది ట్రైలర్ మాత్రమేనని, మరింత ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ రాయబారిని బెదిరించారు

ఈ పేలుడు ఘటనలో ఎవ్వరూ గాయపడలేదు. మూడు కార్ల అద్దాలు మాత్రం పగిలిపోయాయి. అయినా దేశ రాజధాని నడిబొడ్డున, ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం ముందు జరిగిన ఈ పేలుడును తీవ్రంగా పరిగణించక తప్పదు. కేంద్ర ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుంది. హోంమంత్రి అమిత్ షా అత్యవసర సమావేశం నిర్వహించి దర్యాప్తును జాతీయ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ)కి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

**ఇరాన్ పాత్ర ఎంత?**

ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ముందు జరిగిన పేలుడు వెనుక ఇరాన్ పాత్ర ఉందని ప్రాథమిక ఆధారాలు కనిపించినట్లు తెలుస్తోంది. అయితే ఇరాన్ కోపం భారత్ మీద మాత్రం కాదు, దాని లక్ష్యం ఇజ్రాయెల్.. పశ్చిమ ఆసియాలో ఒకనాటి శత్రువులు కలిసిపోవడం, దాని వెనుక అమెరికా ప్రయత్నాలు ఇరాన్‌కు నచ్చడం లేదు. ఇజ్రాయెల్‌తో దాని చిరకాల శత్రువులు సౌదీ అరేబియా, యూఏఈ సంబంధాలు ఏర్పరచుకోవడం ఇరాన్‌కు ఆగ్రహం తెప్పిస్తోంది. అందునా అమెరికా జోక్యం పెరగడం ఆ దేశానికి అసలు ఇష్టం లేదు. ప్రతీకారం తీర్చుకునేందుకు ఏ దేశంలో అయినా, ఏ అవకాశమైనా వదులుకోదలచుకోలేదు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఘటనలో ఇరాన్ పాత్ర ఎంత అనే అంశంపై దర్యాప్తు ప్రారంభమైంది.


నెతాన్యాహు, మోదీ

ప్రపంచ వ్యాప్తంగా తమ దౌత్య కార్యాలయాలపై దాడులు జరిగే అవకాశం ఉందని ఇజ్రాయెల్‌కు ముందుగానే సమాచారం ఉన్నందున ఢిల్లీ ఘటన ఆ దేశానికి పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. పశ్చిమాసియా, ఇస్లామిక్ ప్రపంచంలో తమకు ప్రతికూలంగా ఉన్న కొన్ని శక్తులు దీని వెనుక ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే భారత విదేశాంగమంత్రి ఎస్. జయశంకర్ ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గబీ ఏష్కనాజీతో ఫోన్లో మాట్లాడారు. మరోవైపు ఆ దేశ ప్రధాని బెంజిమన్ నెతాన్యాహు ప్రధాని నరేంద్ర మోదీతో




# పనేనా?



**క్రాంతిదేవ్ మిత్ర**

మాట్లాడారు. దర్యాప్తు చేపడుతున్నామని.. బాధ్యులను తప్పకుండా శిక్షిస్తామని  నెతన్యాహుకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అంతేకాకుండా దౌత్యవేత్తలు, రాయబార కార్యాలయాల భద్రతకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.

**సులేమానీ హత్యకు ప్రతీకారం?**

ఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయంపై దాడి తమ పనే అని జైష్ ఉల్ హింద్ అనే ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. ఇందుకు కారణం సులేమానీ హత్యకు ప్రతీకారమని చెప్పింది. మరోవైపు ఘటనా స్థలం వద్ద 'ఇండియా హిజ్బుల్లా' పేరుతో ఉన్న ఒక లేఖలో ఇజ్రాయెల్ రాయబారి రాన్ మాల్కాను బెదిరిస్తూ రాసిన వాక్యాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి పెట్టాయి. 'రోజులు లెక్కపెట్టుకోండి. పెద్ద ప్రతీకారం కోసం సిద్ధంగా ఉండండి' అని అందులో రాసి ఉంది. 'ఇజ్రాయెల్ రాయబారి కదలికలను పరిశీలిస్తున్నట్లు, ఇరాన్ అణు శాస్త్రవేత్త మొహ్సెన్ ఫక్రిజాదే, ఇరాన్ కమాండర్ ఖాసిం సులేమానీతో సహా కొంతమంది ఉన్నత ఇరానియన్ల హత్యకు ప్రతీకారం తీర్చుకుంటాం' అని స్పష్టం చేశారు. 'మీ ప్రతి క్షణం మాకు తెలుసు. మీరు మీ చివరి రోజులను లెక్కించడం ప్రారంభించండి. మీరు మాత్రమే కాదు, మీ భాగస్వాములు కూడా మా రాడార్‌లో ఉన్నారు. ఇది ట్రైలర్ మాత్రమే' అని ఆ లేఖలో హెచ్చరించారు.

గత సంవత్సరం ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ చీఫ్ జనరల్ ఖాసీం సులేమానీ, అణుశాస్త్రవేత్త మొహ్సెన్ ఫక్రిజాదేలు హత్యకు గురయ్యారు. రెండు వేర్వేరు ఘటనల్లో అమెరికన్ డ్రోన్‌ల దాడిలో మరణించారు. చంపింది అమెరికా అయినా, క్షేత్ర స్థాయిలో దీని అమలు బాధ్యతలను ఇజ్రాయెల్ చూసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత అంతకు ముందు ఒబామా ప్రభుత్వం ఇరాన్‌తో కుదుర్చుకున్న అణు ఒప్పందాన్ని రద్దు చేయడంతో పాటు ఆ దేశంపై ఆంక్షలను కఠినతరం చేశారు. ఈ కారణం వల్లే అమెరికా, ఇజ్రాయిల్‌ల మీద ఇరాన్ ప్రతీకారం కోసం రగిలిపోతోంది.

**భారత్ ప్రయోజనాలపై ప్రభావం ఎంత?**

భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు అత్యంత ఉన్నత స్థితిలో ఉన్నాయి. భారత్‌ను అత్యంత ఆప్త దేశంగా గౌరవిస్తోంది ఇజ్రాయిల్. ఇరు దేశాల మధ్య పూర్తిస్థాయి దౌత్య సంబంధాలు ఏర్పడి 28 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవాలను జరుపుకుంటున్న సమయంలోనే ఈ దాడి జరగడం యాధృచ్ఛికం కాదని, కుట్రపూరితంగానే ఇది జరిగిందని ఇజ్రాయెల్ ఎంబసీ వర్గాలు చెప్తున్నాయి. భారత్‌కు ఈ అంశం సునిశితంగా మారింది. దేశ చమురు అవసరాలు తీర్చే పశ్చిమ ఆసియా దేశాలతో సంబంధాలు మనకు చాలా కీలకం. అదే సమయంలో ఉగ్రవాదంపై పోరులో అమెరికా, ఇజ్రాయెల్ సహకారం కూడా చాలా ముఖ్యం.

పాకిస్తాన్‌లోని గద్వార్ ఓడ రేవు వరకూ చైనా చేపట్టిన ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ)కి ప్రతిగా మనదేశం ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టింది. అరేబియా సముద్రంలో చైనా, పాకిస్తాన్ ఆగడాలను కట్టడి చేయడంతో పాటు పశ్చిమాసియాతో వ్యాపార సంబంధాలకు ఈ ప్రాజెక్టు అవసరం చాలా ఉంది. అమెరికా, ఇరాన్‌ల మధ్య దెబ్బతిన్న సంబంధాల ప్రభావం దీనిపై పడింది. ఇరాన్ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకుంటున్నట్లు వార్తలు వచ్చినా ఆ తర్వాత ఆచి తూచి అడుగులు వేస్తోంది.

భారత్‌తో ఇరాన్‌కు శతాబ్దాలుగా దౌత్య సంబంధాలు ఉన్నా అంతర్జాతీయ పరిణామాలు కొంత మేర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఒక రకంగా అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ దేశాలపై భారత్ చాలా లౌక్యంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఆయా దేశాలు తమ ప్రయోజనాలను చూసుకున్నట్లే, భారత్ కూడా జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకే ప్రాధాన్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఇజ్రాయెల్ కార్యాలయంపై దాడి కేసు కాస్త ఆసక్తి కలిగించడం సహజమే.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**



**నాలుగు పెద్ద రాష్ట్రాలలో, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఈ వేసవిలో ఎన్నికలు జరగనున్నాయి. ఆ నాలుగులోని మూడు రాష్ట్రాలలో మైనారిటీ ఓట్లు కీలకం. అస్సాంలో ముస్లిం జనాభా 34% కాగా, బెంగాల్‌లో దాదాపుగా 30%, కేరళలో క్రైస్తవ, ముస్లిం వర్గాలది కలిపి 45% జనాభా. ఈ గణాంకాల ఆధారంగా ఆ మూడు రాష్ట్రాలను బీజేపీ వ్యతిరేక రాష్ట్రాలుగా రాజకీయ పండితులు పేర్కొంటారు. అయితే ఐదేళ్లుగా అస్సాంలో బీజేపీయే అధికారంలో ఉంది. ఈసారి కూడా అధికారంలోకి వస్తామన్న ధీమా ఆ పార్టీలో కనిపిస్తున్నది. బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెమటలు పటిస్తున్న పార్టీ బీజేపీ. పలు దశాబ్దాలు ఆ రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, వామపక్షాలను పక్కకు నెట్టి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది బీజేపీ. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 18 స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ ఈ సంవత్సరం బెంగాల్‌లో అధికారం మాదే అని ఢంకా బజాయించి చెపుతున్నది.**



# మైనారిటీ స్వరాలు మా

కేరళలో బీజేపీది నేటివరకు కూడా నామ మాత్రపు పాత్రే. బీజేపీ ఆవిర్భవించిన తరువాత కేరళలో ఒక శాసనసభ స్థానాన్ని గెలుచుకున్నది 2016లో మాత్రమే. తాజాగా జరిగిన స్థానిక ఎన్నికల్లో ఒక మునిసిపాలిటీని గెలుచుకుంది. 2021లో కేరళలో బలోపేతం కావడానికి కొత్త మార్గాలను ఎంచుకుంది. అందులో ఒకటి సంప్రదాయంగా తమను వ్యతిరేకిస్తున్న మైనారిటీ వర్గాలకు చేరువ కావటం. తమది జాతీయ భావన తప్పించి, మైనారిటీ వ్యతిరేక భావన కాదన్న వాస్తవాన్ని వివరించడం. భిన్నా సామాజిక వర్గాలతో సంపర్కానికి సదస్సులు, సమావేశాలు, ఇష్టాగోష్టి కార్యక్రమాలు పార్టీ నిర్వహించింది. అదే సమయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కేరళలో వామపక్ష దాష్టీకాన్ని ఎదిరించే శక్తి తమకున్నదని 'సంఘ్' నిరూపించింది. వామపక్షాలు దశాబ్దాలుగా సాగిస్తున్న హింస, హత్యాకాండలకు బలైన వర్గాలకు ఇప్పుడు 'సంఘ్' ఒక రక్షణ కవచంలా నిలిచింది. ఆ ప్రయత్నంలో 'సంఘ్' కార్యకర్తలు పలువురు అమరులయ్యారు. వారి త్యాగాన్ని, సహనాన్ని నేడు కేరళ సమాజం గుర్తించింది. నేటి వరకు అది తమకు సంబంధం లేనట్టు దూరంగా నిలబడిన క్రైస్తవ సంఘాలు హిందూ సంస్థల త్యాగ నిరతి, సేవా కార్యక్రమాలను ఇక విస్మరించలేమంటున్నాయి. 'సంఘ్' చేస్తున్నది సామాజిక సేవే కాని, ఒక వర్గం కోసం పాటుపడటం కాదన్న విషయం రెండు మూడేళ్ల క్రితం కేరళలో సంభవించిన వరదల సమయంలో చాలామందికి అర్థమైంది. నేటి వరకు వామపక్షాలు చేసిన 'సంఘ్' వ్యతిరేక ప్రచారంలో పడికొట్టుకుపోయిన క్రైస్తవ సంఘాలు నేడు బీజేపీతో సత్సంబంధాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టాయి. గత రెండు సంవత్సరాల కాలంలో వచ్చిన ఆ మార్పు నేడు క్రైస్తవ సమాజపు స్వరంలో స్పష్టమవుతున్నది కూడా.

కేరళ క్రైస్తవ జనాభా అంతా ఒకే చర్చి పరిధి కిందకు రాదు. అక్కడ అనేక క్రైస్తవ సంఘాలున్నాయి. వాటిలో బాగా శక్తిమంతమైనది కేథలిక్ క్రైస్తవ సంఘం. 1979 నుండి కేథలిక్ క్రైస్తవులు మంగుళూర్ ప్రధాన కేంద్రంగా 'కేథలిక్ సభ'ని నిర్వహిస్తున్నారు. ఇది కేథలిక్ క్రైస్తవ జనాభా ప్రయోజనాల గురించి చర్చించి, డిమాండ్‌లని ప్రభుత్వం ముందుంచే సంస్థ.

కేరళలో దశాబ్దాలుగా సంకీర్ణ రాజకీయాలే నడుస్తున్నాయి. అందులో యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్)కు కాంగ్రెస్ నేతృత్వం వహిస్తుండగా, లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్)కి సిపిఎం నాయకత్వం వహిస్తున్నది. రాష్ట్రంలో అధికారం ఆ రెండు సంకీర్ణాల మధ్య మారుతుంటుంది. ఈ ఫ్రంట్‌ల విధానాల మీద అసంతృప్తి తీవ్రంగా ఉన్నప్పటికి ప్రత్యామ్నాయం కనిపించని కేరళ ఓటర్లు రెండింటిలోనే ఏదో ఒక పక్షాన్ని గెలిపించాల్సి వస్తున్నది. పైగా హిందువులను కులపరంగా విడగొట్టి ఫ్రంట్‌ల నేతలు రాజకీయం నడిపారు. మరోవైపు హిందూ సంఘాలను బూచిగా చూపించి మైనారిటీల ఓట్లను కొల్లగొడుతున్నారు. యుడిఎఫ్, ఎల్‌డిఎఫ్‌ల ఎత్తుగడల గురించి తెలియచెప్పి, ప్రజల మద్దతు పొందే తృతీయ ఫ్రంట్ లేకపోవటం కేరళకు శాపంగా మారింది. చిరకాలం చేసిన ప్రయత్నాల తర్వాత కేరళ రాజకీయాలలో మరో ఫ్రంట్‌కి మేము నాయకత్వం వహిస్తాం, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళతాం అనే భరోసా బీజేపీ ఇవ్వగలిగింది. ఆ భరోసాకి అద్దం పట్టింది ఇటీవలి కేథలిక్ క్రైస్తవుల సభ, జాకోబైట్ అనే క్రైస్తవవర్గ బిషప్ చేసిన ప్రకటనలు.

త్రిస్సూర్ పట్టణం వేదికగా జరిగిన కేథలిక్ ఆర్చిజయోసిస్ ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లకు తీవ్రపద జాలంతో ఒక హెచ్చరిక చేసింది. 'నేటి వరకు క్రైస్తవులను ఒక ఓటు బ్యాంక్‌గా వాడుకునే రాజకీయం నడిపారు మీరు. మీ ఫ్రంట్‌లలో ఏదో ఒక దానికి తప్పని సరిగా కట్టుబడి ఉండాల్సిన అవసరం ఇక ఎంతమాత్రం లేదు' అన్న పదాలు ఆ ఆర్చిబిషప్ వాడారు. కేరళలో సంఖ్యాపరంగా కేథలిక్ క్రైస్తవులు అధికం. శక్తిమంతమైన వర్గం. గతంలో అధిక పర్యాయాలు యుడిఎఫ్‌కి కొన్ని ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్‌కి వీరు మద్దతుగా నిలిచారు. ఇప్పుడు బీజేపీ తృతీయ ఫ్రంట్ ఆలోచన ప్రకటించటం, అదే సమయంలో రాష్ట్రంలో తిష్ట వేసుకుని కూర్చున్న రెండు ఫ్రంట్‌లకు కేథలిక్ క్రైస్తవులు హెచ్చరిక చేయటం కేరళ రాజకీయాలలో వచ్చిన మార్పు.

ఇటీవల కేరళ కేథలిక్ క్రైస్తవ మతగురువులు ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఆ సమావేశం ప్రధానంగా కేరళలోని రెండు చర్చి వర్గాల మధ్య చెలరేగిన ఆస్తుల పంపకాల గొడవలు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలకు సంబంధించినదే అయినా, దాని తర్వాతే కేరళ క్రైస్తవ వర్గాల స్వరం మారటం గమనార్హం. మోదీతో సమావేశం, అంతకముందు బీజేపీ నేతలు రాష్ట్ర స్థాయిలో జరిపిన సంప్రదింపుల ప్రభావం వలనే ఆ స్వరం మారి ఉండవచ్చు.

అయితే కేరళ మీడియా వాదన ప్రకారం రాష్ట్రంలోని హైందవ, క్రైస్తవ వర్గాలు రెండూ 'లవ్‌జిహాద్' బాధితులైనందునే దగ్గరవు తున్నాయి. ప్రారంభంలో ముస్లింలు హిందూ మహిళలే లక్ష్యంగా 'లవ్‌జిహాద్' సాగించారు. ఆ సమయంలో మౌనం వహించి తప్పు చేశామనే భావన నేడు క్రైస్తవులలో కలుగుతోంది. క్రైస్తవ యువతుల మీద కూడా 'లవ్ జిహాద్' వల పన్నడం, చిక్కిన వారిని సిరియాకు పంపి ఐసిస్‌లో చేర్చిన సంఘటనలు బయటపడి

నాయి. ఐసిస్ ఉగ్రవాదుల లైంగిక అవసరాలు తీర్చే బానిసలుగా కొందరు క్రైస్తవ అమ్మాయిలను చెరలో ఉంచారు. ఈ పరిణామాలను గమనించాక క్రైస్తవ సంఘాలు 'లవ్ జిహాద్' విషయంలో హిందువులతో గొంతు కలుపుతున్నాయి.

మతాంతర వివాహాలకు మేం వ్యతిరేకం కాదు అని క్రైస్తవ సంఘాలు వివరణ ఇస్తున్నాయి. కేరళలో మతాంతర వివాహాలు అనేక దశాబ్దాలుగా జరుగుతున్నాయి. క్రైస్తవ, హిందూ యువతీ యువకుల



# రుతున్నాయి

మధ్య జరిగిన ఆ వివాహాలు సామాజిక ఘర్షణలకు దారి తీయలేదు. అందుకు కారణం అవి వలవేసి చేసుకున్న పెళ్లిళ్లు కాకపోవటం. ప్రేమ, పరస్పరం ఇష్టపడి చేసుకున్నవి. ఆ వివాహాలలో ఎన్నడూ పెళ్లి కూతురు మతం మార్చుకోవాలన్న ఒత్తిడి లేదు. దంపతులిరువురు వారి వారి స్వధర్మాలను వివాహం తర్వాత కొనసాగించేవారు. ఇరు మతాల ఉత్సవాలలో కలిసి పాల్గొనేవారు. అందుకే ఆ వివాహాలు ఘర్షణ వాతావరణం సృష్టించలేదు.

కాని 'లవ్‌జిహాద్' వివాహాలలో అమ్మాయి మతం మార్పిడి తప్పనిసరి చెయ్యటాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్టు క్రైస్తవ సంఘాలు ప్రకటించాయి. మతం మార్పు, పేరు మార్చుకోవటాన్ని అమ్మాయిల నెత్తిన బలవంతంగా రుద్దుతున్నందనే 'లవ్ జిహాద్'కి వ్యతిరేకత పెరిగింది. తమ ఆడపిల్లలను ఇస్లాం బలవంతంగా బురఖాలోకి నెట్టే విష సంస్కృతికి కేరళ సమాజం అభ్యంతరం చెబుతోంది.

'లవ్ జిహాద్' విషయంలో తమ ఫిర్యాదులకు సరిగా స్పందించని అధికార ఎల్‌డిఎఫ్ మీద కేరళలోని జాకోబైట్ క్రైస్తవులు వ్యతిరేకతను ప్రకటించారు. గతంలో ఎన్నో ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్‌కి తాము మద్దతుగా నిలిచామనీ, ఈ సారి సీపీఎమ్ విధానాలను వ్యతిరేకిస్తున్నట్లుగా జాకోబైట్ క్రైస్తవ బిషప్ వర్గీస్ మార్ కూరిలోస్ ప్రకటించాడు. పైగా సీపీఎమ్ గెలుపుకోసం మత రాజకీయాలను ప్రోత్సాహించటం జాకోబైట్‌లు నిరసిస్తున్నారు.

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కుదుర్చుకున్న ఒప్పందాలను క్రైస్తవులు తప్పుపడుతున్నారు. కేరళలో ముస్లింల పార్టీగా వెల్‌ఫేర్ పార్టీ నమోదు అయింది. దాని స్థాపన వెనకున్నది జమాత్-ఎ-ఇస్లామ్. వెల్‌ఫేర్ పార్టీ అనేది ఒక ముసుగు. ఆ పార్టీ ఛాందస ఇస్లామ్‌ని ప్రచారం చేస్తున్నది. అటువంటి పార్టీతో సీట్ల సర్దుబాటు చేసుకుంది కాంగ్రెస్. ఈ విషయం మీద కేరళ క్రైస్తవులు తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు. కేరళలో వచ్చిన సామాజిక మార్పు బీజేపీకి తక్షణ రాజకీయ లబ్ధి చేకూరుస్తుందా లేదా అనేది అనవసరం. కాని ఆ మార్పు వల్ల దేశానికి మేలు జరుగుతుంది. క్రైస్తవ, హైందవ సమాజాల మధ్య అవగాహన పెరగటం సమాజానికి మంచిది.

మైనారిటీ స్వరంలో ఇటువంటి మార్పే బెంగాల్ నుండి కూడా వినిపిస్తున్నది. అక్కడ త్వరలో జరగబోయే ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరించినా అక్కడి ముస్లిం సమాజం వినిపిస్తున్న కొత్త గొంతును స్వాగతించాలి.

బిహార్‌లో ఐదు సీట్లు గెలుచుకున్న ఉత్సాహంతో మజ్లిస్ నేత అసదుద్దీన్ ఒవైసీ బెంగాల్ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఒవైసీ రాకను మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారు. కలకత్తాలోకి రహస్యంగా అడుగుపెట్టి ముస్లిం నేతలతో మంతనాలు జరిపాడు ఒవైసీ. తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయటం తథ్యమని ప్రకటించాడు.

అయితే, బెంగాల్‌లో ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఐ.ఎస్.ఎఫ్.) అనే కొత్త పార్టీ పుట్టింది. దాని వ్యవస్థాపకులు స్థానిక ఇస్లాం మత ప్రచారకుడు పీర్‌జాదా అబ్దుల్ సిద్దిఖి. అతని వయసు నాలుగు పదులకు లోపే. ఒక విధంగా ఆ రాష్ట్ర ముస్లిం యవతకు ప్రతినిధి. కొత్త పార్టీ ముస్లిం ప్రయోజనాల కోసం అంటూ అబ్దుల్ సిద్దిఖి చేసిన ప్రకటన బెంగాల్ సమాజాన్ని ఆశ్చర్యపరిచింది. 'ఇదంతా బీజేపీ కుట్ర.. ముస్లిం ఓట్లను చీల్చి నన్ను ఓడించే ప్రయత్నంలో భాగం' అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఆవేశపడింది. బీజేపీ గెలుపుకోసం ముస్లిం వర్గాలలోని కొందరు వేస్తున్న ఎత్తుగడ అని, దీని వెనుక అసదుద్దీన్ ఒవైసీ ఉన్నాడని కాంగ్రెస్, సీపీఎమ్ కూడా ఆరోపించాయి. 2009 ఎన్నికల వరకు ఆంధ్రప్రదేశ్‌లో మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ రాజకీయ మిత్రులు. అసదుద్దీన్ ఒవైసీ అండతోనే కాంగ్రెస్ పలు



డా॥ దుగ్గరాజు శ్రీనివాస్

సీట్లు తెలంగాణ ప్రాంతంలో గెలిచేది. అటువంటి ఒవైసీని నేడు కాంగ్రెస్ బీజేపీ ఏజంట్ అంటూ వర్ణించటమే చిత్రం.

రాజకీయ అంశాలు పక్కన పెడితే ఐఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు అబ్దుల్ సిద్దిఖి ఇచ్చిన సమాధానం, చేసిన ప్రకటనలు గమనార్హం. కొత్త పార్టీ అవసరం ఏమిటన్న ప్రశ్నకు ఆయన ఎదురు ప్రశ్నించారు. ఈ ప్రశ్న కొత్త పార్టీలు పెట్టే వారందరికి మీరెందుకు వెయ్యరు అని నిలదీశారు.

'ముస్లింలకు మరోపార్టీ అవసరమా?' అని మరొకరు వేసిన ప్రశ్నకు 'హిందవులకు వందలాది పార్టీలు ఉండటాన్ని ప్రశ్నించని మీడియా ముస్లింలు మూడోపార్టీ పెట్టుకోవటాన్ని ఎందుకు ప్రశ్నిస్తున్నదో నాకు అర్థం కావటం లేదు' అన్నాడు సిద్దిఖి.

మీరు మరో పార్టీ పెట్టటం వల్ల ముస్లింల ఓట్లు చీలవా అనే ప్రశ్నకు "అసలు ముస్లిం ఓట్లు మొత్తం ఒక పార్టీకే పడాలని మీరు ఎందుకు కోరుకుంటున్నారు. హిందువుల ఓట్లు చీలిపోతే లేని బాధ ముస్లిం ఓట్ల చీలిక మీద ఎందుకు?" అన్నది అతని ప్రశ్న.

'ముస్లింలంతా గొర్రెల్లా ఒక పార్టీ వెంట పడాలన్నా కోరికే తప్పు. అటువంటి మనస్తత్వాన్ని ముస్లింల మీద బలవంతంగా మీడియా అలవరస్తున్నది. ఈ మనస్తత్వం ఆధారం చేసుకుని సెక్యులర్ పార్టీలు మమ్మల్ని ఓటు బ్యాంక్‌గా మలచుకున్నాయి. నేటి పాలక పక్షం తృణముల్ కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు మమ్మల్ని ఓటుబ్యాంక్‌గా వాడుకోవటమే తప్పించి మాకు చేసిన మేలు ఏదీ లేదు' అన్నది అబ్దుల్ సిద్దిఖీ స్పష్టం చేసిన విషయం.

నిజానికి దశాబ్దాలుగా జాతీయవాదులు మైనారిటీలకు వినిపిస్తున్న విషయం ఇదే. అనవసరంగా ఒక పార్టీకి బానిసలవకండి. ఒక పార్టీ మీద చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని గుడ్డిగా నమ్మకండి. స్వతంత్ర భావాలు కలిగి, స్వతంత్రంగా ఆలోచించి, మతానికి అతీతంగా ఓటు వెయ్యండి అని చెప్పగా చెప్పగా నేటికి ఆ వర్గాలకు అర్థమైనట్లుగా కనిపిస్తోంది.

మైనారిటీలు వినిపిస్తున్న ఈ స్వరాలను స్వాగతించాలి. వీటిని విస్తృతంగా ప్రచారం చేయాలి. మైనారిటీ, మెజారిటీ అనే విభజన పోయి భారతీయత పరంగా అన్ని వర్గాలు కలిసి పనిచేసే సమయం వచ్చింది. ఇదే పలు దశాబ్దాలుగా ఆశిస్తున్న పరిణామం.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**



# ధర్మాగ్రహం

మధ్యయుగాల నాటి మతోన్మాదుల అరాచకాలను తలపిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఇటీవలికాలంలో హిందూ దేవాలయాల మీద జరిగిన దాడులు ఒక్క హిందువులనే కాదు, సరిగా ఆలోచించే వారందరినీ కలత పెట్టాయి. ఈ దురాగతం మీద మత పెద్దల, సాధు సంతుల గళం బిగ్గరగా వినిపించాలని సాధారణ హిందువులంతా మనసారా కోరుకున్నారు. మొత్తానికి ఆ శుభ ముహూర్తం వచ్చింది. ఫిబ్రవరి మొదటి వారంలో తిరుపతి సమీపంలో తమిళనాడుకు చెందిన పోన్పాడి గ్రామంలో ధర్మాచార్యులు 'సనాతన ధర్మపరిరక్షణ సదస్సు' అలాంటిదే. 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్। ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥' (సజ్జనుల సంరక్షనార్థం, దుష్టజన శిక్షణ కోసం, ధర్మస్థాపన కోసం ప్రతి యుగంలోనూ నేను అవతరిస్తూనే ఉంటాను) అన్న కృష్ణభగవానుని వాక్కును గుర్తుచేసుకుని సాధుసంతులు, ధర్మాచార్యులు సనాతన ధర్మ సంరక్షణ అనివార్య సంగ్రామానికి శ్రీకారం చుట్టారు.

నిత్యం ఏదో ఒకచోట ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం, ఆలయాల ఆస్తులను కొల్లగొట్టే కుట్రల వరకు అనేక విధాలుగా హిందూధర్మం లక్ష్యంగా దాడులు, దౌర్జన్యాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఈ పరిస్థితి ఒక్క ఏపీలోనే కాదు, ఇతర రాష్ట్రాల్లో, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో అన్యమత రక్షకులు హిందూధర్మంపై ప్రత్యక్ష, పరోక్షయుద్ధం సాగిస్తున్నారు. చాపకింద నీరులా విస్తరించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇలాంటి సమయంలో మన ప్రముఖ మఠాధిపతులు సమావేశమై ప్రభుత్వాలను హెచ్చరించారు.

ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఇలాంటి సంఘటనలకు, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దుర్ఘటనలకు మధ్య కొంత వ్యత్యాసం ఉంది. ముఖ్యమంత్రి వ్యక్తిగత, కుటుంబ మతవిశ్వాసాలను సంతృప్తిపరిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. హిందూమతం పట్ల వివక్ష చూపుతోంది. ఇది ఆరోపణ కాదు, అక్షర సత్యం. పాస్టర్లకు ఖజానా నుంచి జీతాలు చెల్లించాలని వైసీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పుడే అసలురంగు బయటపడింది.



రాజనాల బాలకృష్ణ
సీనియర్ జర్నలిస్ట్

ప్రాథమిక స్థాయిలోనే ఇంగ్లిష్ మీడియం, సంక్షేమం ముసుగులో మత మార్పిళ్లను ప్రోత్స హించడం వంటి క్రైస్తవ ఎజెండాను అమలుచేసే ప్రయత్నాలు ప్రభుత్వం చేసింది. ఆ అండ చూసుకుని క్రైస్తవ మత సంస్థలు బహిరంగంగా మత ప్రచారం సాగిస్తున్నాయి. మతమార్పిళ్లకు పాల్పడుతున్నాయి. ఈ వాతావరణమే హిందూ వ్యతిరేక శక్తులకు ఊతం ఇచ్చింది. రాష్ట్రంలో దేవాలయాలపై జరుగుతున్న దాడులకు ఇతర కారణాలు ఉంటే ఉండవచ్చు గానీ, అన్యమతాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహమే ప్రధాన కారణమన్నది కాదనలేని నిజం.

ఆలయాల మీద దాడులు ఒకటి, వాటి మీద ప్రభుత్వ స్పందన, మంత్రుల వ్యాఖ్యలు మరొకటి. అవన్నీ హిందువుల మనోభావాలను మరింతగా గాయపరిచాయి. అయినా హిందూ సమాజం, హిందూధర్మ పరిరక్షణ సంస్థలు, ధర్మాచార్యులు సహనమే చూపారు. అయితే రామతీర్థంలో గుర్తుతెలియని వ్యక్తులు హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామచంద్రమూర్తి విగ్రహం తలను తొలగించడం, ఈ సంఘటన నుంచి రాజకీయ లబ్ధిని పొందేందుకు అధికార (వైసీపీ), ప్రతిపక్ష (తెలుగుదేశం) పార్టీలు సాగించిన అరాచక రాజకీయం హిందువులు మేల్కొనేలా చేసింది. రాజకీయాలకు, కులాలకు అతీతంగా ఏకమై సనాతన ధర్మాన్ని రక్షించుకోవలసిన అగత్యాన్ని కొంచెం ఆలస్యంగానే అయినా హిందూ సమాజం గుర్తించింది.

ఈ నేపథ్యంలో హిందూ ధర్మం మీద దాడికి నిరసన కోసం ఫిబ్రవరి మొదటివారంలో నిర్మాణాత్మ కంగా తొలి అడుగు పడింది. తిరుపతి సమీపంలో తమిళనాడుకు చెందిన పోన్పాడి గ్రామంలో ధర్మా చార్యులు 'సనాతన ధర్మపరిరక్షణ సదస్సు' నిర్వహిం చారు. రామజన్మభూమి అయోధ్యలో శ్రీరామచంద్రు డికి దివ్యమైన గుడి కట్టేందుకు యావత్ హిందూ సమాజం దీక్షాబద్ధమైన సమయాన రాముడు నడయాడిన పుణ్యభూమి (రామతీర్థం)లో రాముల వారి విగ్రహ శిరశ్ఛేదానికి తెగబడటం సహించరాని, క్షమించరాని దురాగతం అని ధర్మాచార్యుల సదస్సు అగ్రహం వ్యక్తంచేసింది. అటువంటి దుష్కృత్యాలకు పాల్పడిన దుండగులను రాష్ట్ర ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా శిక్షించాలని డిమాండ్ చేసింది.

గతంలోనూ ఇలాంటి ప్రయత్నాలు జరిగినా ఈ సదస్సులో హిందూ సమాజాన్ని ఏకతాటిపై నడిపే లక్ష్యంతో విభిన్న మార్గాలలో హిందూధర్మ యాత్ర సాగిస్తున్న ధర్మాచార్యులు అందరూ ఏకమయ్యారు. సనాతన ధర్మాన్ని అనుసరించే విభిన్న శాఖలకు, సంప్రదాయాలకు ప్రాతినిధ్యం వహించే పలువురు ధర్మాచార్యులు సదస్సులో పాల్గొన్నారు. అలాగే, రానున్న రోజుల్లో కంచి కామకోటి జగద్గురువు శంకర పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహా స్వామి సారథ్యంలో హిందూధర్మ రక్షణకు చేపట్ట వలసిన చర్యలపై చర్చించి భవిష్యత్ కార్యా చరణను రూపొందించేందుకు తిరుపతిలో విస్తృత స్థాయిలో సాధుసంతుల సభ జరపాలని నిర్ణయించారు.

సదస్సులో కంచి కామకోటి జగద్గురువు శంకర పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి, శృంగేరి జగద్గురు పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి ప్రతినిధిగా శృంగేరి



శారదా పీఠం పాలకులు శ్రీ గౌరీశంకర్, పెజావర్ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ మహాస్వామి, హంపి విద్యారణ్య మహా సంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ మహాస్వామి, పుష్పగిరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ మహాస్వామి, తుని సచ్చిదానంద తపోవన పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి, అహోబిల మఠాధీశ్వరులు శ్రీమతే శ్రీవన్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ మహాస్వామి వారి ప్రతినిధి, శ్రీ భువనేశ్వరీ మహాపీఠ ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ కమలానందభారతి మహాస్వామి, శ్రీ ముముక్షుజన మహా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ముత్తీవి సీతారాం గురువర్యులు తదితరులు ఉన్నారు.

ఈ సదస్సు సూచనల రూపంలోనే అయినా, మృదువుగానే అయినా ప్రభుత్వానికి స్పష్టమైన మార్గ నిర్దేశనం చేసింది. అంతే సున్నితంగా హెచ్చరికలు చేసింది. రాష్ట్రంలో ఒక పథకం ప్రకారం అన్యమత విశ్వాసకులు దేవాలయాలపై సాగిస్తున్న దాడులను, దేవీదేవతల విగ్రహాలను ధ్వంసం చేసే, హిందువుల మనోభావాలను కించపరిచే ధోరణిని ఇలాగే ఉపేక్షిస్తే అది వినాశనానికి దారి తీస్తుందని ధర్మాచార్యులు పాలకులను హెచ్చరించారు. దేవాలయ వ్యవస్థను రక్షించటం, దైవాపచారాలకు పాల్పడే దుండగులను కఠినంగా శిక్షించటం ప్రభుత్వ కర్తవ్యమని సదస్సు గుర్తుచేసింది. ధర్మానికి గ్లాని కలిగినప్పుడు ధర్మాచార్యులు తమకేమీ పట్టనట్టు మిన్నకుండజాలరని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని అపహసించి, ఒక మతం పట్ల పక్షపాతంతో హిందూ మతాన్ని మట్టుపెట్టే వినాశకర ధోరణిని పాలకులు తక్షణం విడనాడాలని ధర్మాచార్యులు హితవు చెప్పారు.

దేవాలయాలపై జరుగుతున్న దాడుల విషయం మాత్రమే కాదు, దేవాలయాల ఆస్తుల పరిరక్షణ, భక్తులు కానుకల రూపంలో సమర్పించిన సొమ్మును ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్న తీరును కూడా ఈ సదస్సు చర్చించింది. మైనారిటీల మెప్పు కోసం హిందూ ఆలయాల సొమ్ము విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతున్నదని ఆక్షేపించింది. దేవస్థానాల పరిపాలనలో హైందవేతరుల, హిందూ మత వ్యతిరేకుల పెత్తనం పెరిగిందని, అనుచిత ప్రలోభాలతో, ఒత్తిళ్లతో అక్రమ మతాంతరీకరణలు ముమ్మరమయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. మత మార్పిళ్లు రాష్ట్రమంతటా బాహాటంగా సాగుతున్నాయని, ఫిర్యాదులు చేసినా అధికార యంత్రాంగం లక్ష్యపెట్టటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్ సహా కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో సనాతన ధర్మం, హిందూ సంస్కృతి, విశ్వాసాల మీద వివిధ దిశలలో జరుగుతున్న దాడులపై సదస్సు ఆవేదనను వ్యక్తం చేసింది.

ప్రస్తుత ప్రభుత్వం హయాంలో జరుగుతున్న సంఘటనలనే కాదు, గత ప్రభుత్వ హయాంలో కృష్ణ పుష్కరాల సందర్భంగా దేవాలయాలను తొలగించిన తీరును ధర్మాచార్యులు తీవ్రంగా తప్పుపట్టారు. హిందూ దేవస్థానాల పరిసరాలలో, దేవాలయ ప్రాంగణాలలో అన్యమత ప్రచారాలు, అన్యమత చిహ్నాల ప్రదర్శనలు నిరాఘాటంగా సాగుతున్నాయి. తిరుమల, శ్రీశైలం, సింహాచలం వంటి పవిత్ర పుణ్య క్షేత్రాలలో అన్యమతస్తుల ఆగడాలకు అంతులేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సనాతన హిందూధర్మంపై దాడులకు, తీరని అపచారాలకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి శిక్షించాలని ప్రభుత్వానికి కర్తవ్యబోధ చేశారు. దేవాలయాల నిధులను ధార్మికేతర కార్యక్రమాలకు మళ్లించరాదని స్పష్టంచేశారు. ఆ నిధుల్ని దేవాలయాల అభివృద్ధికీ ధర్మ ప్రచారానికీ మాత్రమే వెచ్చించాలని ప్రభుత్వానికి హితబోధ చేశారు.

దేవాలయ వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ, దేవదాయ ధర్మదాయశాఖ పనితీరు, దేవుడి ఆస్తుల, ఆభరణాల భద్రత, అర్చకుల సంక్షేమం, భక్తుల సౌకర్యాలు వంటి అనేక అంశాలకు సంబంధించి ఉత్పన్నమైన వివాదాలను, అభియోగాలను, విజ్ఞుల సూచనలను అధ్యయనం చేసి పరిస్థితిని చక్కదిద్దే మార్గాన్ని సూచించేందుకు రిటైర్డ్ న్యాయమూర్తి అధ్యక్షతన ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించాలి. పీఠాధిపతులు, విజ్ఞుల సలహాలతో వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఆ కమిటీలో సభ్యులుగా నియమించాలని సదస్సు డిమాండ్ చేసింది.

దేవాలయ ఆస్తుల, సంప్రదాయాల, ఆచారాల పరిరక్షణ నిమిత్తం ఆలయాలలో భక్త సంఘాలు ఏర్పర్చాలని, ఆర్కియాలజీ పరిధిలోని ప్రాచీన దేవాలయాల్లో పూజలకు అనుమతులివ్వాలని సదస్సు సూచించింది. అలాగే దేశవ్యాప్తంగా అనేక ప్రాచీన దేవాలయాల్లో ఆర్కియాలజీ విభాగం ఏకపక్ష ధోరణి వల్ల ఆయా దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తంచేసింది. అధికారులు ధర్మాచార్యులతో సంప్రదింపులు జరిపి గర్భ గృహంలో పూజలు జరిగేలా, ఆయా దేవాలయాల ప్రాచీనతను కాపాడడంలో ఆర్కియాలజీ వారి నియమాలను పాటించే విధంగా ఒక సమన్వయ మార్గాన్ని కేంద్ర సాంస్కృతికశాఖ రూపొందించాలని ధర్మాచార్యులు సూచించారు. ప్రభుత్వాన్ని నడిపేవారు రాజ ధర్మాన్ని విస్మరించినపుడు ధర్మ సంరక్షణకు ప్రజలే సిద్ధం కావాలి. సనాతన ధర్మాన్ని, హిందూ మతాన్ని కాపాడుకోవటానికి నిరంతరం జాగరూకత చూపాలి. హిందువులందరూ దీర్ఘకాలిక ధర్మ పోరాటానికి సమైక్యంగా కదలాలని సదస్సు పిలుపునిచ్చింది.

అయితే వైసీపీ ప్రభుత్వం ధర్మాచార్యుల ధర్మవాక్కును ఏ మేరకు స్వీకరిస్తుందో, ఎలా స్పందిస్తుందో, ఎలాంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటుందో చూడవలసి ఉంది. అలాగే ఈ సమావేశం రహస్యంగా జరిగిందని కొన్ని వార్తా సంస్థలు చెప్పడం సరికాదు. ★



మంచిమార్గం

## సర్వం పరమాత్మమయం

పంచభూతాల మయమే ఈ ప్రపంచం. దీనికి పరమాత్మకి సంబంధం ఉందని చెప్పేందుకు ఉపనిషత్తులలో చక్కటి ఉదాహరణ ఉంది. సాలె పురుగు తన నోటినుండి దారం తీసి గూడు అల్లుతుంది. అందులో యథేచ్ఛగా విహరించి,తిరిగి దాన్ని తనలో ఇముడ్చుకుంటుంది. అలాగే పరమాత్మ ఈ ప్రపంచాన్ని సృష్టించి, క్రీడించి తిరిగి తనలోనే చేర్చుకుంటున్నాడు. "ఇంద్రియాలకు తెలియని నా రూపం ఈ విశ్వమంతా వ్యాపించి ఉంది. సకల జీవులు నాలోనే ఉన్నాయి. నేను మాత్రం వాటిలో లేను అన్నాడు పరమాత్మ". కనుక ఆయనకు తెలియందంటూ ఏమీ ఉండదు. ప్రపంచంలో ఏమూల ఏది జరిగినా, ఏ క్షణాన ఏది సంభవించినా అది ఆయన సంకల్పమే. భగవంతుడు శక్తిమంతుడు. ప్రేమమయుడు, ఆనందరూపుడు. చిన్మయుడు. జ్ఞానమయుడు. ఈ జగత్తును సృష్టించడానికి ఆయన బ్రహ్మగా, పోషించడానికి విష్ణువుగా, లయం చేయడానికి శివునిగా వెలసిన త్రిమూర్తి స్వరూపుడు. వివిధ యుగాల్లో విభిన్న రూపాలు దాల్చి ధర్మసంస్థాపన చేశాడు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై అనేక అవతారాలు ఎత్తాడు. అందుకే ప్రతీక్షణం ఆయనను ధ్యానించాలి. భక్తితో పూజించాలి. పరమాత్ముని అనుగ్రహం లేనిదే జీవితం పరిపూర్ణం కాదు. భగవంతుని సంకల్పంతోనే మన సంక్షేమం ఇమిడి ఉంది. తమ వేదనను ఆయనతో నివేదించుకొని ఆపదల నుండి గట్టెక్కించమని అర్థించే దీనులను, భక్తులను, శరణాగతులను ఆదుకునేందుకు ఆయన ఎంతమాత్రం సంకోచించడు. భక్తితో కొలిచిన వారందరికీ తన అభయహస్తాలను అందించేందుకు ఎల్లవేళలా భగవంతుడు సిద్ధంగా ఉంటాడని పురాణాలు ఉల్లేఖిస్తున్నాయి. ★




అసలు నిజం

## బ్రహ్మజ్ఞానసారం

బ్రహ్మవిద్య రెండు రకాలు. ఒకటి పరవిద్య. రెండవది అపరవిద్య. అపరవిద్య అంటే వేదాలు, శిక్ష, వ్యాకరణం, కల్పం, నిరుక్తం, జ్యోతిషం, ఛందస్సు మొదలయినవి. పరవిద్య అంటే భగవంతుడి గురించిన జ్ఞానం.

ముక్తి పొందడానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి కర్మ మార్గం. రెండవది జ్ఞానమార్గం. యజ్ఞాలు, యాగాలు చెయ్యడం, మనసు స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంచుకోవడం, భగవంతుడి కోసం పూజలు, వ్రతాలు చెయ్యడం మొదలయినవి కర్మమార్గం. తపస్సు చెయ్యడం, గురువు ద్వారా జ్ఞానం గ్రహించడం, ఆయన బోధించిన మార్గంలో నడుచుకొని భగవంతుణ్ణి చూడడం ఇది జ్ఞానమార్గం. భగవంతుడికి తల అగ్ని, కళ్లు సూర్యచంద్రులు, చెవులు దిక్కులు, మాట వేదం, ప్రాణం వాయువు, హృదయం ప్రపంచం, భూమి పాదాలు. అందుకే భగవంతుడు సర్వంతర్యామి. ఆయన లేని చోటంటూ ఉండదు అని అంగీరస మహర్షి శౌనకునికి బ్రహ్మజ్ఞానసారం ముండకోపనిషత్తులో ఉపదేశించాడు. ★

సంప్రదాయం - శాస్త్రీయత

## సనాతన ధర్మశాస్త్రాలు

జాతికి మూలం ఆచారం. ఆచారానికి మూలం శాస్త్రం. శాస్త్రానికి మూలం వేదం. వేదాలకు మూలం ధర్మం. సమాజానికి, వ్యక్తికి అనుసరించదగినదిగా ఉండేదే ధర్మం. ధర్మానికి మూలం దైవం. విష్ణు సహస్రనామాల్లో ఒక నామం ధర్మీ. అంటే, సకల ప్రాణికోటి క్షేమానికి తోడ్పడేదే ధర్మం. అనాది నుంచి ఏ ధర్మం ఆచరణలో ఉందో అదే సనాతన ధర్మం. ఈ ధర్మానికి ప్రమాణం వేదాలు, ఉపనిషత్తులు, ధర్మ శాస్త్రాలు, ఇతిహాసాలు, పురాణాలు. సనాతన ధర్మం అంటే ఎల్లప్పుడూ ఉండేది. శాశ్వతమైంది అని అర్థం. "ధర్మానికి జయం కలుగుగాక. అధర్మం నశించు గాక. ప్రాణుల్లో మంచి భావనలు నెలకొనుగాక ప్రపంచానికి మేలు కలుగుగాక" అని హిందూ ధర్మం కోరుకున్న విశ్వకళ్యాణం. మోక్షానికి సోపానం ధర్మమే. ధర్మానికి పరమావధి మోక్షమే. "ఇతరులు ఏమి చేస్తే మన మనసు బాధపడుతుందో అటువంటి పనిని ఇతరులకు మనం చేయకపోవడమే ఉత్తమోత్తమయిన ధర్మం" అంటాడు భారతంలో భీష్ముడు.

ఈ భౌతిక ప్రపంచంలో ఏదైనా విషయం తెలియాలంటే, దాని గురించి పరిశోధించి, తెలుసుకొని ఒక క్రమబద్ధీకరణలో అర్థం చేసుకోవాలి. అప్పుడే మనిషి కొత్త విషయాలను తెలుసుకుంటాడు. రసాయనాల గురించి తెలియాలంటే రసాయన శాస్త్రం, భౌతిక వస్తువుల చలన నియమాలు, వాటి శక్తుల మార్పులను తెలుసుకోవాలంటే భౌతిక శాస్త్రం. జంతువుల గురించి జంతుశాస్త్రం, వృక్షాల గురించి వృక్షశాస్త్రం. అన్ని దేశాల సమాజాల గురించి సాంఘిక శాస్త్రం– ఇలా ఎన్నో శాస్త్రాలు ఉన్నాయి. అలాగే పరమాత్మ, ధర్మం, దేవతలు ఇలా వీటి గురించి తెలియాలంటే ఆధ్యాత్మిక శాస్త్రాలు చదవాలి. ఒక శాస్త్ర ఇంకొక శాస్త్రంలోని సత్యాన్ని దృఢపరచగలదు.

ఒక 'వస్తువు లేదా విషయానికి సంబంధించిన నియమాలు, వివిధ సమాచారం క్రమబద్ధీకరించి, ఇంకా సమీకరణ రూపంలో నిర్మిస్తే అపుడు అది ఒక శాస్త్రమవుతుంది'. కొత్త విషయాలను తెలుసుకునేకొద్దీ శాస్త్రంలోని కచ్చితత్వం అర్థమవుతుంది. ఏ శాస్త్ర పరాకాష్ట అయినా ఆ పరమాత్మనే లక్ష్యం కలిగి ఉంటుంది. కలిగి ఉండాలి కూడా. కాని ఏది త్వరగా చేర్చగలదు అనే దానిమీదే అది ఆధారపడి ఉంటుంది. ఒక శాస్త్రంలో ఏ నియమాల్ని పాటిస్తే వ్యక్తుల గుణాన్ని బట్టి అతడు ఉన్నతుడవుతాడో తెలుసుకోవాలి. కొంతమంది ఉన్నతమయిన సాధనలు చేయలేరు. అప్పుడు ఆ వ్యక్తులకు శాస్త్రం ఉన్నత సాధన వైపుకు తీసుకెళ్లే మరో సాధనను నిర్దేశిస్తుంది. శాస్త్రం అసలు తత్వం తెలియాలంటే ఆ శాస్త్ర సత్యాన్ని తెలుసుకొన్న వ్యక్తిని అనుసరించాలి. అతన్నే శాస్త్రం 'గురువు' అని తెలిపింది. అతని మార్గనిర్దేశంలో సత్యాన్ని తెలుసుకోవచ్చు. అన్ని శాస్త్రాలలో ఇదే పద్ధతి కనిపిస్తుంది. భౌతిక నియమాలు ఒక పద్ధతిగా ఎలా ఉంటాయో అలౌకిక నియమాలు కూడా అలాగే ఉంటాయి. ఇవి ఒకదానికొకటి సంబంధం కలిగి ఉంటాయి. సత్యం తెలుసుకోవాలనే మనిషి భౌతికత వైపు కాకుండా తన గురించి, తనలోని పరమాత్మ గురించి తెలుసుకోవాలి. అందుకే మహర్షులు ప్రకృతిలోని అంతిమ లక్ష్యమైన ఆ నియమ నిర్మాతని తెలుసుకొని, ప్రజలు ఆ దారిలో ఎలా నడవాలో ఆధ్యాత్మిక శాస్త్రాలలో వాటిని పొందుపరిచారు. అవి చదివి ఆచరించి మానవ జీవిత గమ్యాన్ని చేరుకొనేందుకు మార్గం చూపారు. ★

డీఆర్ఎస్ నరేంద్ర

# కవచకుండలాలు



**కర్ణుడు కుంతీదేవికి పుట్టలేదు. ఆమె నవమాసాలు మోసి 'కర్ణుని' కనలేదు. పసిబిడ్డగా సూర్యుని ద్వారా కుంతీదేవికి లభించాడు. కన్యగా ఉన్న కుంతికి దూర్వాసమహర్షి 'సంతాన సాఫల్య మంత్రం' ప్రసాదించాడు. ఆ మంత్రంతో ఏ దేవతను ఆవాహన చేస్తే, ఆ దేవత వచ్చి సంతానాన్ని మాత్రమే ఇచ్చి వెళ్లిపోతారు తప్ప మరే వరాలు అనుగ్రహించరు.**

పూర్వం ఒక రాక్షసుడు బ్రహ్మదేవుని గురించి తపస్సు చేసి అభేద్యమైన వెయ్యి కవచాలు వరంగా పొందాడు. నాటి నుంచి అతనికి 'సహస్రకవచుడు' అనే పేరు వచ్చింది. ఆ వరగర్వంతో సర్వలోకాలనూ హింసిస్తూ ఆనందించేవాడు. రాక్షసుని బాధలు పడలేక సకల ప్రాణికోటి విష్ణువును శరణు కోరారు. అప్పుడు ఆయన 'భయపడకండి.. నేను నర, నారాయణ రూపాలలో బదరికావనంలో ఉంటాను. సహస్రకవచునికి అంత్యకాలం సమీపించినప్పుడు అతనే నా దగ్గరకు వస్తాడు. నేనే వాడిని సంహరిస్తాను' అని వారికి ధైర్యం చెప్పి పంపాడు. హిరణ్యకశిపుని వధించిన తర్వాత నరసింహస్వామి రెండురూపాలుగా విడిపోయాడు. నర రూపం 'నరుని'గానూ, 'సింహ' రూపం 'నారాయణుని'గా 'ధర్ముని' కుమారులుగా జన్మించారు. వారే నర, నారాయణులు. వారిరువురూ పుట్టుకతోనే పరాక్రమవంతులు, విరాగులు. ఆయుధధారులై బదరికావనంలో ఏకాగ్రచిత్తంతో తపస్సు చేయడం ప్రారంభించారు. ఏ ఆటంకం లేకుండా వారి తపస్సు కొనసాగుతోంది.

ఒకసారి ప్రహ్లాదుడు ఆ దిశగా వెళుతూ నర నారాయణుల పక్కన ఆయుధాలు గమనించి, తపస్విలకు ఆయుధాలతో పనేమిటి? వీరెవరో కపటులై ఉంటారని భావించాడు. వారికి తపోభంగం చేసి, యుద్ధానికి ఆహ్వానించాడు. వారి మధ్య భీకరయుద్ధం జరిగింది. ఎంతకాలమైనా ప్రహ్లాదుడు వారిని జయించలేకపోయాడు. ఆశ్చర్యంతో ఆయన విష్ణువును ధ్యానించాడు. శ్రీహరి ప్రత్యక్షమై 'ప్రహ్లాదా! నరనారాయణులు నా అంశతో జన్మించారు. వారిని నీవు గెలవలేవు' అని చెప్పాడు. ప్రహ్లాదుడు తప్పు తెలుసుకుని తపస్విలను క్షమించమని వేడుకున్నాడు. అక్కడ నుంచి వెళ్లిపోయాడు. నరనారాయణులు తపస్సు కొనసాగించారు. అందుకు ఇంద్రుడు భయపడి, వారికి తపోభంగం చేసేందుకు అప్సరసలను పంపాడు. తమ రూప, వయో, నృత్య, గానాలతో నరనారాయణుల తపస్సుకు భంగం కలిగించాలని అప్సరసలు ఎంతో ప్రయత్నించారు. కానీ, ఫలితం శూన్యం. అప్పుడు నారాయణుడు వారిని దగ్గరకు పిలిచి, 'మీ అందాలు మమ్ములను ఆకర్షించలేవు. ఇంద్రపదవి ఆశించి మేం ఈ తపస్సు చేయడంలేదు. మా మాటగా మహేంద్రునకు తెలియజెప్పండి' అని తన తొడమీద చేత్తో చరుచుకున్నాడు. ఆ శబ్దం నుంచి ఓ అసాధారణ, అద్భుత సౌందర్యరాశి జన్మించింది. తన ఊరువుల (తొడల) నుంచి పుట్టిన ఆ సుందరికి 'ఊర్వశి' అని పేరు పెట్టాడు. ఆమెను ఆ అప్సరసలకు ఇస్తూ, 'ఈమెను మా బహుమతిగా ఇంద్రునికి ఇవ్వండి' అని చెప్పి వారిని పంపాడు. మహేంద్రుడు తన తప్పు తెలుసుకుని నరనారాయణులను క్షమించమని వేడుకున్నాడు. ఆ సమయంలో వరగర్వాంధుడైన 'సహస్రకవచుడు' వారిని యుద్ధానికి ఆహ్వానించాడు. నారాయణుడు అతనితో 'రాక్షసేశ్వరా! నీ సమరోత్సాహం మాకు ఆనందం కలిగించింది. కానీ, మేమిద్దరం కలిసి నీ ఒక్కనితో యుద్ధం చెయ్యడం ధర్మం కాదు. కనుక, మాలో ఒకడు నీతో యుద్ధం చేస్తూంటే.. మరొకరు తపస్సు చేసుకుంటాడు. అతని తపస్సుకు ఎలాంటి అంతరాయం కలుగకూడదు. ఇందుకు నీకు సమ్మతమైతే యుద్ధం చేస్తాను' అన్నాడు. సహస్రకవచుడు ఈ ఒప్పందానికి సమ్మతించాడు. నరుడు తపస్సు చేస్తున్నాడు. నారాయణుడు యుద్ధానికి దిగాడు. యుద్ధం భీకరంగా సాగుతోంది. అలా వేయి ఏండ్లు గడిచిన తర్వాత నారాయణుడు సహస్రకవచుని వేయి కవచాలలో ఒక కవచాన్ని భేదించగలిగాడు. అప్పటికి అలసిన నారాయణుడు తపస్సుకు ఉపక్రమించాడు. నరుడు సహస్రకవచునితో యుద్ధానికి దిగాడు. మరో వేయి సంవత్సరాలు గడిచిన అనంతరం నరుడు సహస్రకవచుని మరో కవచాన్ని భేదించాడు.



ఇలా నరనారాయణులిరువురూ కలిసి సహస్రకవచుని తొమ్మిది వందల తొంభై తొమ్మిది కవచాలు భేదించారు. ఇక అతనికి ఒకే ఒక కవచం ఉంది. దీనితో సహస్రకవచునికి భయం కలిగింది. యుద్ధరంగం వదిలి, సూర్యుని వద్దకు వెళ్లి అభయం ఇమ్మని వేడుకున్నాడు. అందుకు సూర్యుడు 'కలకాలం నేను నీకు అభయం ఇవ్వలేను. నరనారాయణులు అవతారం చాలించిన తర్వాత నిన్ను నానుంచి విడుదల చేస్తాను. అంతవరకు నా రక్షణలోనే ఉండిపోమ్మని పలికాడు. అందుకు సహస్రకవచుడు సమ్మతించి సూర్యుని దగ్గర ఉన్నాడు. కుంతి మంత్రబలానికి వచ్చిన సూర్యుడు, ఆ సహస్రకవచుడినే పసిబిడ్డగా మార్చి, కుంతి చేతికి అందించాడు. అందుకే కర్ణుడు సహజ కవచ కుండలాలతో జన్మించాడు. కర్ణుని సంహరించడానికే నర, నారాయణులిరువురూ కృష్ణార్జునులుగా జన్మించి, కురుక్షేత్ర రణభూమిలో కర్ణుని సంహరించినట్లు మహాభారత గాథ ద్వారా తెలుస్తుంది. ★



**“నా** మాట ఇనుకో బిడ్డా... ఇప్పుడైతేనే బాగుంటది. నీ జీవితం సక్కగుంటది.” అంటూ భివారాబాయి గాంగేకి నచ్చచెప్పబోయింది తల్లి కమలాబాయి.

“నాకు అప్పుడే పెళ్లి వద్దు. జట్టుగాళ్లతో ఆడుకోని.” అంటూ ఏడుస్తూ చెప్పింది పదమూడేళ్ల భివారాబాయి.

“నీ దోస్తుగాళ్లకు కూడా సేసేస్తారు మనువు. ఇది మన ఆచారం. ఎక్కడకు పోతుండావని? నీ అత్తమ్మ కాడికేగా. నిన్ను బాగా సూసుకుంటది. నీ బావకీ నువ్వంటే సానా ఇట్టము. మామూ ఈ ఈడుకే మనువాడాము. సక్కగుండలా?! నా మాటిని వల్లక మూడుముళ్లేయించుకో.” అంటూ చెప్పింది కమలాబాయి.

మహారాష్ట్ర బీడ్ జిల్లాలోని మరాట్వాడా గ్రామం అది. ఆ గ్రామంలో నాగరిక ప్రపంచానికి దూరంగా బ్రతుకుతున్న అమాయకపు వలస కూలీలు అధికం.



# తీయని ఉరి

ప్రవల్లిక

రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు వారివి. ఆ గ్రామంలో స్కూల్ ఉన్నా పిల్లలు చదువుకోవటానికి వెళ్లేది తక్కువ. కారణం ఆ గ్రామస్తులు ఆరు నెలలు షుగర్ బెల్ట్‌గా పేరు పొందిన పశ్చిమ మహారాష్ట్రలో చెరుకు కోతకు వెళ్లిపోతారు. ఆరు నెలలు అక్కడే ఉంటారు. అందువల్ల పిల్లలకు చదువులు ఉండవు.

అలాంటి కుటుంబంలో పుట్టింది గాంగే.

చిన్నతనం నుండే గాంగే ఆలోచనలు ప్రత్యేకంగా ఉండేవి. చదువుకోవాలని మంకు పట్టు పడితే తప్పని పరిస్థితుల్లో దూరపు బంధువు అయిన రామవ్వ ఇంట్లో ఉంచి చదివించారు, ఆమె తల్లిదండ్రులు. కానీ ఇప్పుడు గాంగే ఎంత మొండి పట్టు పట్టినా వినకుండా పెద్దలు అందరూ కలిసి షిండేకి గాంగేకి పెళ్లి చేసేసారు.

చంపాపాండే భివారాబాయికి అత్తయినా అమ్మలా చూసుకొంది. ఆమె చల్లని నీడలో భివారా పుట్టింట్లో ఉన్నట్టే గడిపేసింది.

అక్టోబర్ నెల వచ్చింది. అందరూ చెరుకు కోతలకు బయలుదేరారు.

“భివారా గుడ్డలు సర్దుకో.. నిన్నూ నాతో పాటు తీసుకుపోతా” అన్నాడు షిండే.

“అదెక్కడికి రాదు. ఇప్పటినుంచే ఆ కట్టాలు ఎందుకు? నువ్వు పోయి రా.” కొడుకును ఉద్దేశించి అన్నది చంపాపాండే.

“కూర్సోని తింటానికి నా బాబు ఏమి పోడు భూములు ఇయ్యలేదు. నీకు తెల్దేటి మన ఇంటి ఎవ్వారం?” అన్నాడు కోపంగా షిండే.

“నీ పిచ్చి గానీ ఆళ్లు దీనిని ఇప్పుడు పనిలో ఎట్టుకుంటారా ఏటి? ఆడకు తీసుకెళ్లి దాని బతుకు ఆగం సేయడం దేనికి? పిల్లలు పుట్టినాక ఎటూ పోక తప్పదు. మన అవుసరాలు అలాంటివి” అంది చంపాపాండే.

వారి సంభాషణల సారం పూర్తిగా అర్థం కాకపోయినా అత్త తన మంచి కోరుతుందన్న ఆలోచనతో “అత్త సెప్పినట్టు ఇందాం. నువ్వు వెళ్లు. అందాకా ఉన్నదాంతో సరి పుచ్చుకుందాం లే.” అని



**శ్రీగిరిరాజు ధర్మసంరక్షణ పరిషత్తు కథల పోటీలో ప్రత్యేక బహుమతి పొందినది**

సర్ది చెప్పి భర్త షిండేను పంపించింది భివారాబాయి.

* * *

భివారాబాయి ఇద్దరు పిల్లల తల్లి అయ్యింది.

ఓ రోజు.....

"హాస్పిటల్‌కి వెళ్దాం పద" భివారాబాయిని ఉద్దేశించి అన్నాడు షిండే.

"దేనికి, నా ఆరోగ్యం బానే ఉంది గా!" ఆశ్చర్యంగా అడిగింది భివారా.

"నీ గర్భసంచి తీసేయడానికి." చెప్పింది చంపా.

"దాన్నెందుకు తీసేయడం! నాకంతా బానే ఉందిగా అత్తా!" అంది భివారా.

"అది ఉంటే ఆళ్లు పనిలో ఎట్టుకోరు." అంది చంపాపాండే.

''దానికి, పనికి సంబంధం ఏంటి?'' అమాయకంగా అడిగింది భివారా.

"అదంతా మన కర్మ. ఆడవాళ్లు బయట జేరినప్పుడు సెలవు ఇవ్వాల్సి వస్తుందని. ఆళ్లు ఆడాళ్లని పనిలో ఎట్టుకోరు. అది (గర్భసంచి) తీసేసామంటేనే ఎట్టుకుంటారు. రాత్రి, పగలు సాకిరీ సేయాలి. నలతగా ఉండి సెలవడిగితే జరిమానా కట్టాల." అంటూ వాపోయింది చంపాపాండే.

"ఇది అన్యాయం కదత్తా. ఎలా ఊరుకున్నారు అందరూ?" అంది భివారా.

"మరి ఏటి సేయాల? పేదవాడి కోపం పెదవికి సేటు. మన కాడే పని దొరికేది. అది కూడా ఆరు నెలలే ఉంటది. ఆ పైకంతోనే సంవత్సరం అంతా గడుపుకోవాలి. పని కట్టమైనా కూటి కోసం పోక తప్పదు" అంది చంపాపాండే.

"అలా గర్భసంచి తొలగించుకుంటే చాలా ప్రాబ్లమ్స్ వస్తాయి అత్తా" అంది భివారా.

"వచ్చినా తప్పదుగా! మనం ఒక్కళ్లమే కాదుగా.. మన బీడ్, ఉస్మానాబాద్, సాంగ్లీ, షోలాపూర్ జిల్లాలో ఉన్న ఆడోళ్లు అందరూ ఇలాగే సేసుకుంటున్నారు" అంది చంపాపాండే.

"నేను తీయించుకోను. ఇక మీదట ఎవర్నీ తీయించుకోనివ్వను." కచ్చితంగా చెప్పింది భివారా.

"ఏటే ఆ మొండి మాటలు. నా మాట ఇనవే." దీని మాటలకేం ప్రమాదం ముంచుకొస్తుందో అని భయపడుతూ అంది చంపాపాండే.

పోనీలే అమ్మ దాని మాట ఎందుకు కాదనాలి, సూద్దాం.. ఏటి జరుగుతుందో భార్యకు సపోర్టుగా నిలబడుతూ అన్నాడు షిండే.

సరే నీకు ఇట్టమైతే నాకేం? అలాగే కానీ అంది చంపాపాండే.

అత్త అనుమతి తీసుకొని భర్తతో కలిసి పశ్చిమ మహారాష్ట్ర వెళ్లింది భివారా.

అక్కడ కూలీలకి సరైన వసతులు లేకపోవడం, చెరుకు చేల దగ్గర గుడారాలు వేసుకోవటం, ఆడవారికి మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడటం, కొందరు ఆడవాళ్లను దూరంగా రాత్రి పనికి పురమాయించి బలాత్కరించడం, పైకి చెప్పుకోలేని వారి బాధలు గ్రహించింది భివారా.

గర్భసంచి తొలగించుకున్న వాళ్లకు వీపు, మెడ, మోకాలు భాగాల్లో నొప్పులు వస్తున్నాయని, నిరంతరం తల తిరుగుతూ ఉంటోందని, చిన్న దూరం కూడా నడవలేకపోతున్నారని వారి మాటల ద్వారా విని తెలుసుకుంది భివారా.

కోత పని పూర్తయ్యాక మహిళలు అందరినీ సమీకృతం చేసింది ఓరోజు.

"మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలి. ఐకమత్యంతో ఉంటే దేనినైనా సాధించగలం. మనకి సరైన గృహాలు లేక ఈ పొలాల గట్లలో గుడారాలు వేసుకుని మరుగు లేక మనం పడే అవస్థలు మనకే తెలుసు. అంతేకాదు కొంతకాలం పోతే మన ఊరు, పేర్లు కూడా మరుగునపడి 'గర్భసంచి లేని స్త్రీలు ఉన్న పల్లె' అని పిలుస్తారు. ఈ ఉపద్రవాల నుంచి మనం బయటపడాలంటే మనకు ఒకటే మార్గం. మనమందరం కలిసికట్టుగా ఉండి ఉద్యమించడం. మన మగవాళ్లను కూడా పనికి పోనీయకుండా ఆపేయాలి. వారు చచ్చినట్టు మన కండిషన్లకు ఒప్పుకుంటారు." అని ఉపన్యసించింది భివారా.

"నువ్వు చెప్పింది రైటే కానీ, మనం పేదవాళ్లం కదా పని లేకపోతే తిండి ఎక్కడి నుంచి వస్తుంది?" అన్నారు కొందరు.

"మన అందరిదీ ఒకటే సమస్య. ఆ నాలుగు జిల్లాల వాళ్లమే కదా ఇక్కడ పని చేసేది. అందరి ఇళ్లలోనూ ఆడవాళ్లు ఉన్నారు. వారికి ఇవే సమస్యలు ఉన్నాయి. ఇదే కొనసాగితే!? మన వంశాలు అంతరించిపోవా! ఆలోచించండి ఇది మన ఒక్కరిదే కాదు, మన తరతరాలకి సంక్రమించే సమస్య. దీనిని మనం పరిష్కరించాలి. కొంతకాలం ఇబ్బంది పడతాము, అయినా పరవాలేదు. సునామీ వచ్చి పంట కొట్టుకుపోతే...పని లేక ఆ సంవత్సరం గడుపుకోలా. అలాగే గడుపుకుందాం. ఇక్కడకు పనికి ఎవరిని రానీయొద్దు. వచ్చేవాళ్లని అడ్డుకుందాం. మన సమస్య చెప్పి మనకు సహకరించమని వేడుకుందాం. మనము రాము కాబట్టి వాళ్లే పిలిచి పని ఇస్తారు." ధైర్యం చెప్పింది భివారా.

ఎంతో కాలంగా ఈ సమస్యను ఎదుర్కొంటున్న అందరికీ భివారా చెప్పింది నచ్చింది.

"కూలీలకు క్వార్టర్స్ ఇవ్వాలని, గర్భసంచి తొలగించుకోవాలన్న షరతు తీసేయాలని, పిల్లల చదువులకు తగిన ఏర్పాట్లు చేయాలని" డిమాండ్ చేశారు. పనులకు వెళ్లకుండా అందరూ భైఠాయించారు. కులమతాలకతీతంగా ఉద్యమించారు. వీరి వెనుక మహిళా సంఘాల వాళ్లు కూడా తోడుగా నిలబడ్డారు.

ముందు భూస్వాములు అంగీకరించలేదు. కడుపు కాలితే వాళ్లే వస్తారనుకున్నారు. కానీ ఈ ఉద్యమం ఊపందుకుని, ఎన్నో ప్రజా సంఘాలు, ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవడంతో వారి షరతులకు అంగీకరించి పనిలో పెట్టుకున్నారు భూస్వాములు.

మహిళా సమస్యలు తీర్చి, ఫ్యూడల్ వ్యవస్థను రూపు మాపిన భివారాబాయి గాంగే పేరు మార్మోగిపోయింది.

ఏ సమస్యనైనా చూసి భయపడకుండా ఎదిరించి పోరాడాలి. అప్పుడే తగిన ఫలితం పొంద గలుగుతామన్న గురువుల మాటలు గుర్తు తెచ్చుకొని ఆనందంతో ఇంటిదారి పట్టింది భివారాబాయి గాంగే. ★

**చైనా పట్ల అనుసరించవలసిన విధానాన్ని భారత్ సవరించుకోవలసిన అవసరం ఉందని నిపుణులు, వ్యూహకర్తలు చాలాకాలంగా చెప్తున్నారు. ఏడు నెలలుగా సాగుతున్న ప్రతిష్టంభనకు ముగింపు పలికే దిశగా భారత విదేశాంగమంత్రి ఎస్. జయశంకర్ రెండు దేశాల సంబంధాలకు ఎనిమిది సూత్రాలను ప్రతిపాదించారు. చైనాతో ముందు సాగే చర్చలకు ఒక ముసాయిదాను సిద్ధంచేశారు. నకులా వద్ద ఉద్రిక్తతలు తలెత్తిన కొద్దిరోజుల తరువాత 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ చైనా స్టడీస్' సంస్థ ఏర్పాటుచేసిన 13వ అఖిల భారత సమావేశంలో మాట్లాడిన జయశంకర్ బీజింగ్‌కు ఒక వ్యూహాత్మక సందేశం పంపారు.**

# జై 'అష్ట' దిగ్బంధనం!



**ప్రతిపాదనలు**

- ఇప్పటికే రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలను తప్పక పాటించాలి.
- వాస్తవాధీన రేఖను పూర్తిగా గుర్తించి, యథాతథ స్థితిని కొనసాగించాలి. ఏకపక్షంగా దానిని మార్చే ప్రయత్నం చేయరాదు.
- రెండు దేశాల మధ్య సంబంధాలు సజావుగా సాగాలంటే సరిహద్దుల్లో శాంతి చాలా అవసరం. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఈ సంబంధాలను కూడా దెబ్బతీస్తాయి.
- రెండు దేశాలు భిన్న ధృవాలు కలిగిన ప్రపంచాన్ని కోరుకుని, గౌరవిస్తాయి కాబట్టి అలాంటి ప్రపంచానికి భిన్న ధృవాలు కలిగిన ఆసియా చాలా ముఖ్యమని గుర్తించాలి.
- ప్రతి దేశానికి దాని ప్రయోజనాలు, ప్రాధాన్యతలు ఉంటాయి. వాటిని పరస్పరం గౌరవించుకునే స్థితి ఉండాలి. కాబట్టి రెండు పెద్ద దేశాల మధ్య సంబంధాలు పరస్పర గౌరవం, విశ్వాసాలపైనే ఆధారపడి ఉంటాయి.
- ప్రతి దేశానికి కొన్ని ఆకాంక్షలు, లక్ష్యాలు ఉంటాయి. వాటిని పరస్పరం గౌరవించుకోవాలి.
- అభిప్రాయ భేదాలు, విధానపరమైన తేడాలు ఎప్పుడూ ఉంటాయి. సత్సంబంధాల కోసం వాటిని అదుపులో ఉంచుకోవాలి.
- పురాతన నాగరికత కలిగిన భారత్, చైనా వంటి దేశాలు దీర్ఘకాలిక ధోరణిని అవలంబించాలి.

వుహాన్ వైరస్ ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్నా చొరబాట్లకు చైనా ప్రయత్నిస్తూనే ఉండటం, 1975 తరువాత ప్రత్యక్ష ఘర్షణలో రెండు వైపులా సైనికులు చనిపోయిన గల్వాన్ సంఘటన వంటివాటి నేపథ్యంలో భారత్ తన వైఖరిని స్పష్టం చేయవలసిన అవసరం ఏర్పడింది. గల్వాన్ ఘటనలో భారత సైనికుల ధైర్యపరాక్రమాలు, శక్తి చైనాకు తెలిసి వచ్చాయి. కైలాస పర్వత శిఖరాలను స్వాధీనం చేసుకోవడం ద్వారా చైనా సైన్యానికి వ్యూహాత్మకమైన, బలమైన సందేశాన్నే పంపింది భారత సైన్యం. గల్వాన్ ఘటన తరువాత భారత్ మరింత అప్రమత్తం అయింది. వాస్తవాధీన రేఖ వెంబడి సైనిక బలగాలను భారీ సంఖ్యలో మోహరించడమే కాక మిస్సైల్ పరీక్షలు జరపడం, ఆయుధాల కొనుగోలు, స్వదేశంలోనే ఆయుధాల ఉత్పత్తి వంటి చర్యలపై దృష్టి పెట్టింది. గతంలో మాదిరిగా చైనా దుందుడుకు, చొరబాటు చర్యలను మౌనంగా భరించకుండా దీటైన సమాధానం ఇచ్చింది.

వాస్తవాధీన రేఖ వద్ద ఏర్పడిన ఉద్రిక్తతలను నివారించేందుకు రెండు దేశాలు తొమ్మిదిసార్లు చర్చలు జరిపాయి. సరిహద్దు వెంబడి యథాతథ స్థితిని కొనసాగించాలని భారత్ ఎన్నిసార్లు కోరినా చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. భారత్‌ను అన్నీ వైపుల నుంచి దిగ్బంధనం చేయాలన్న వ్యూహాన్ని అనుసరిస్తున్న చైనా తాజాగా నేపాల్‌ను ఉసిగొల్పడానికి ప్రయత్నించింది. కానీ అప్రమత్తంగా ఉన్న భారత్ దానిని తెలివిగా తిప్పికొట్టింది. నేపాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్ట్‌లకు ఆర్థిక సహాయం ప్రకటించడం, కొవిడ్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు వైద్యసహాయం చేయడం ద్వారా భారత్ ఆ దేశంతో సంబంధాలను మరింత దృఢపరచుకుంది.

దక్షిణాసియా దేశాలను ప్రభావితం చేసి తనవైపు తిప్పుకోవాలన్న చైనా కుతంత్రాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. తమకు అనుకూలమైన ప్రభుత్వం ఉండడంతో శ్రీలంకపై పట్టు బిగించడానికి చైనా ప్రయత్నిస్తోంది. అయితే నౌకా సంబంధాలను పటిష్ట పరచుకునేందుకు, చైనా దుస్సాహసాన్ని ఎదుర్కొనేందుకు శ్రీలంక, మాల్దీవ్‌లతో త్రైపాక్షిక చర్చలను భారత్ మళ్లీ ప్రారంభించింది. వీటికి బంగ్లాదేశ్, సిషల్స్, మారిషస్‌లు పరిశీలక పాత్ర పోషిస్తున్నాయి. అలాగే ఢాకాను గుప్పిట బిగించాలనుకున్న చైనా ప్రయత్నాలను వమ్ముచేయడానికి కూడా చురుగ్గా కదలిన భారత్ అక్కడ మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌లను త్వరితగతిన పూర్తిచేయడానికి చర్యలు చేపట్టింది. వుహాన్ వైరస్ వ్యాప్తిపై పోరాటం సాగించడంలో సార్క్ దేశాలకు (పాకిస్తాన్ ఈ సహాయాన్ని తిరస్కరించింది) పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన భారత్ అదనపు వైద్య సహాయం అందించడమేకాక, వైద్య సిబ్బందికి శిక్షణను కూడా ఇచ్చింది.

ప్రపంచాన్ని కరోనా బారిన పడేసినందుకు పశ్చాత్తాపం చెందాల్సిందిపోయి నాసిరకం మందులు, వాక్సిన్‌లను విదేశాలకు అంటగట్టాలని చైనా ప్రయత్నించింది. దీని వల్ల ఆ దేశానికి చెడ్డ పేరు వచ్చింది. దక్షిణాసియా దేశాలు కూడా చైనా ఎగుమతులను తిరస్కరించాయి. 'లోపాయకారి ప్రయోజనాలు' కలిగిన చైనా వాక్సిన్ పరీక్షలను

బంగ్లాదేశ్ నిరాకరించింది.

మరోపక్క భారత్ మాత్రం కొవిడ్ వాక్సిన్ విడుదల చేసిన నాలుగు రోజుల్లోనే పొరుగున ఉన్న భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్, మాల్దీవ్స్, శ్రీలంక, మయన్మార్, ఆఫ్ఘనిస్తాన్‌లకు వాక్సిన్‌లు అందజేసింది. అలాగే సెషల్స్, మారిషస్, బహరైన్ వంటి దేశాలకు కూడా వాక్సిన్ అందజేయడానికి ముందుకు వచ్చింది. ఈ విధంగా ఇరుగుపొరుగు దేశాలతో సంబంధాలను పటిష్టపరచుకుంటోంది. భారత్ అనుసరిస్తున్న ఈ ఉదారవాద విధానాన్ని వ్యతిరేకిస్తున్న చైనా పెద్దఎత్తున దుష్ప్రచారం ప్రారంభించింది.

గల్వాన్ సంఘటన తరువాత ఒకపక్క చైనాతో తలపడుతూనే 'స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ ప్రాంతం' కోసం భారత్ కృషి చేస్తోంది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో అమెరికాకు ఉన్న ప్రాబల్యాన్ని తగ్గించి, ఆ స్థానాన్ని ఆక్రమించాలన్న చైనా ఆలోచనల్ని భారత్ ముందుగానే పసిగట్టింది. అందుకే ఈ ప్రాంతపు దేశాలతో సైనిక సంబంధాలను పటిష్టపరచుకునేందుకు సంయుక్త సైనిక విన్యాసాల్లో పాల్గొంటున్నది. అందులో భాగంగానే ఆస్ట్రేలియా వంటి ప్రజాస్వామ్య దేశాలను ఈ విన్యాసాల్లో భాగం చేస్తోంది.

సరిహద్దు వెంబడి తన ప్రాబల్యం పెంచుకునేందుకు చైనా అమలు చేస్తున్న జియావోకియాన్ (సంపన్న) గ్రామాల కార్యక్రమానికి దీటుగా భారత్ పెద్దఎత్తున భూమిని సేకరించడం ప్రారంభించింది. అయితే ఈ విధానాన్ని భారత్ చాలా ఆలస్యంగా అమలు చేసినా, తాజాగా జయశంకర్ ప్రతిపాదించిన సూత్రాలు చైనా పట్ల భారత్ అనుసరిస్తున్న విధానంలో పెను మార్పులను సూచిస్తున్నాయి.

'భారత్‌కు పొరుగున ఉన్న చైనా గురించి తెలుసుకోవడం, అధ్యయనం చేయడం చాలా అవసరం' అన్న జయశంకర్ రెండు దేశాల మధ్య సంబంధాల గురించి వివరిస్తూ 1962 యుద్ధం తరువాత ఆ సంబంధాలను పునరుద్ధరించడానికి ఎంతో సమయం పట్టడమేకాక, ఎంతో కష్టంతో కూడుకున్నద'ని అన్నారు. తూర్పు లద్దాఖ్ వద్ద హింసని ప్రస్తావిస్తూ- 'ఇది రెండు దేశాల సంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఎందుకంటే హింసకు పాల్పడటం ద్వారా వాళ్లు సరిహద్దు వద్ద సైన్యం సంఖ్యను తక్కువగా ఉంచాలన్న ఒప్పందాన్ని ఉల్లంఘించడమేకాక శాంతి, సద్భావనలను దెబ్బతీయడానికి వెనుకాడబోమని చెప్పినట్లయింది' అన్నారు. 'ఇలా ప్రవర్తించడానికి గల కారణాలను చైనా ఇప్పటివరకు తెలియజేయలేదు. అందువల్ల చైనా ధోరణి ఎలా ఉంటుంది, దానికి మన ప్రతిస్పందన ఎలా ఉండాలన్నది రెండు దేశాల మధ్య సంబంధాలను తప్పక ప్రభావితం చేస్తుంది' అని ఆయన స్పష్టంచేశారు.



డా. రామహరిత

2020కి ముందు భారత, చైనా సంబంధాలు 'సహకారం, పోటీ' అనే రెండు ధృవాల మధ్య ఊగిసలాడాయన్న జయశంకర్ ఏడు అంశాల్లో తేడాలు వచ్చాయని పేర్కొన్నారు.

- స్టేపుల్ వీసా జారీ (తమదని చెప్పే అరుణాచల్ ప్రదేశ్ నుంచి, వివాదాస్పద ప్రాంతమని చెప్పే జమ్ముకశ్మీర్ నుంచి వెళ్లే భారతీయుల వీసాలపై నేరుగా ముద్ర వేయకుండా, ఆ వీసాకు ఒక తెల్లకాగితాన్ని జోడించి దానిపైన ముద్ర వేసి, వాళ్లు తిరిగి వస్తున్నప్పుడు ఆ కాగితాన్ని చింపివేస్తారు చైనా అధికారులు. ఈ పద్ధతినే స్టేపుల్ వీసా అంటారు. ఈ విధంగా అరుణాచల్, జమ్ముకశ్మీర్‌లను వివాదాస్పద ప్రాంతాలని చైనా చెపుతోంది. సాధారణంగా ఏదైనా దేశంతో సత్సంబంధాలు లేవని చెప్పడానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తూ ఉంటారు. భారత్ చాలా కాలంగా ఈ పద్ధతి పట్ల నిరసన వ్యక్తం చేస్తోంది.)
- సైనిక అధికారులతో చర్చలకు నిరాకరించడం.
- అణు సరఫరా దేశాల బృందంలో, ఐక్యరాజ్యసమితి శాశ్వత సభ్యత్వం విషయంలో భారత్‌ను వ్యతిరేకించడం.
- తమ మార్కెట్‌లలో భారత్‌కు అనుమతినిస్తామని చెప్పినా అది అమలు చేయకపోవడం.
- పాకిస్తాన్‌లోని తీవ్రవాద సంస్థలను ఐక్యరాజ్యసమితి నిషేధించకుండా అడ్డుకోవడం.
- చైనా, పాకిస్తాన్ ఆర్థిక నడవా ద్వారా భారత సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడం, సవాలు చేయడం.
- తరచూ సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు దారితీయడం.

2017లో ఆస్థానా (కజగిస్తాన్ రాజధాని)లో సమావేశంలో 'చిన్న భేదాలు వివాదాలుగా మారకుండా జాగ్రత్త వహించాలి' అని రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి. కానీ 2020లో చైనా ధోరణి వల్ల ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. 'పరస్పర గౌరవం, ప్రయోజనాలు అనేవి సంబంధాలను నిర్ధారించే ముఖ్యమైన అంశాలు. ఈ విషయాలను పట్టించుకోకుండా వ్యవహరించడం, సరిహద్దుల వద్ద పరిస్థితులు ఎలా ఉన్నా అవి సజావుగానే సాగుతాయని అనుకోవడం యథార్థాన్ని గ్రహించకపోవడమే అవుతుంది' అని జయశంకర్ స్పష్టం చేశారు. భారత, చైనాల మధ్య సంబంధాలు సందిగ్ధంలో ఉన్నాయని, ఈ రెండు దేశాలు కలిసి పనిచేసే అవకాశం, సామర్థ్యం పైన ఈ శతాబ్దపు ఆసియా పరిస్థితులు ఆధారపడి ఉంటాయని ఆయన అన్నారు.

చర్చలకు భారత్ ఎప్పుడు సిద్ధమేనని తెలియజేస్తూనే ఒప్పందాలను ఉల్లంఘిస్తున్న చైనా ధోరణిని జయశంకర్ ఎండగట్టారు. ఇది చైనాకు గట్టి సందేశాన్నే పంపింది. జయశంకర్ సందేశానికి స్పందిస్తూ చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి



జిన్‌పింగ్

ఝువో లిజియాన్ 'రెండు దేశాల మధ్య సంబంధాల ప్రాధాన్యతను జయశంకర్ ప్రస్తావించడం చూస్తే చైనాతో సత్సంబంధాలకు భారత్ ఎంతటి విలువనిస్తుందో అర్థమవుతోంది. అయితే ద్వైపాక్షిక సంబంధాల విషయంలో సరిహద్దు వివాదాలను పక్కనపెట్టి చర్చించగలగాలని చెప్పదలచుకున్నాను. అందువల్ల విభేదాలను తొలగించుకుని సహకారానికి దారులు వేయడంలో భారత్ మాతో కలిసి పనిచేస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు.

ఇలా సరిహద్దు వివాదాలను ప్రస్తావించకుండా చర్చలకు సిద్ధపడాలన్న చైనా వాదనను భారత్ అంగీకరించడం లేదు. సరిహద్దులో ఉద్రిక్తతలు ఉన్నప్పుడు చర్చలు సజావుగా ఎలా సాగుతాయని ప్రశ్నిస్తోంది. అయితే ఈ వివాదాలను పక్కన పెట్టి చర్చించాల్సిందేనని చైనా పట్టుబట్టడం చూస్తే సరిహద్దు ఉద్రిక్తతలు వెంటనే సర్దుమణిగే అవకాశం కనిపించడం లేదు. అందుకు నకులా వద్ద సైనిక ఘర్షణే తాజా ఉదాహరణ.

అను: కేశవనాథ్

# సైన్యం కోరల్లో మ

**మయన్మార్‌కు మిలటరీ పాలన కొత్తేమీ కాదు. దశాబ్దాల తరబడి ఈ ఆగ్నేయాసియా దేశం సైనిక పదఘట్టనల కింద నలిగిపోయింది. ఏడు దశాబ్దాలకు పైగా ప్రస్థానంలో అప్పుడప్పుడూ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అధికారం చేపట్టినప్పటికీ అవి పూర్తిగా సైన్యం కనుసన్నల్లోనే పనిచేశాయి. అవి అర్ధాయుష్క, అల్పాయుష్క ప్రభుత్వాలే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. మయన్మార్ ప్రజలకు ప్రజాస్వామ్యం కలగానే మిగిలిపోతోంది. ఒకప్పుడు బర్మాగా అంతర్జాతీయ సమాజానికి సుపరిచితమైన ప్రస్తుత మయన్మార్‌లో ఆందోళనలను అణచివేసేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. సైనిక పాలకులు యావత్ దేశాన్ని తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. మయన్మార్‌లో మెజారిటీ ప్రజలు బౌద్ధమతాన్ని ఆచరిస్తారు. క్రైస్తవ, ముస్లిం, హిందూ మతాల ప్రజలు ఉన్నప్పటికీ వారి సంఖ్య నామమాత్రమే. భారత్‌తో దాదాపు 1468 కిలోమీటర్ల సరిహద్దులను పంచుకుంటోంది. అందువల్ల మయన్మార్ పరిణామాలను భారత్ విస్మరించజాలదు.**

అధికార నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ (ఎన్ఎల్‌డీ) అధినేత అంగ్ సాన్ సూకీ, దేశ అధ్యక్షుడు విన్ మింట్ సహా ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులను సైన్యం అనూహ్యంగా నిర్బంధించింది. ఎంపీలనూ అరెస్టు చేసింది. ఏడాదిపాటు అత్యవసర పరిస్థితిని విధించింది. దేశ రాజధాని నేపిడా నగరం సహా దేశవ్యాప్తంగా మొబైల్, అంతర్జాలసేవలను నిలిపివేసింది. టెలివిజన్ ప్రసారాలను నిషేధించింది. విమానాశ్రయాలను మూసివేసింది. ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సమాచార సాధనాలపై వేటు వేసింది. సైన్యం దాష్టీకాన్ని మయన్మార్ ప్రజానీకం నిరసిస్తోంది. రోడ్లపైకి వచ్చింది. మిలటరీ నిరంకుశత్వం నశించాలంటూ నినదిస్తోంది. చేతికి గల అయిదు వేళ్లలో బొటన వేలు, చిటికెన వేలు మడిచి మిగిలిన మూడు వేళ్లను పైకెత్తి చూపుతూ రాజధాని నేపిడా, యాంగూన్ నగరాల్లో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లో నిరసన వ్యక్తం చేయడానికి ప్రజలు ఈ పద్ధతిని పాటిస్తారు. యాంగూన్‌గా రూపాంతరం చెందిన రంగూన్ ఒకప్పటి దేశ రాజధాని. ఇది దేశంలోనే అతిపెద్ద నగరం. 1989 ప్రాంతంలో నాటి సైనిక పాలకులు బర్మాను మయన్మార్‌గా, నాటి రాజధాని నగరం రంగూన్‌ను యాంగూన్‌గా మార్చారు.

సూకీ అరెస్ట్ అనంతరం ఉపాధ్యక్షుడు మయింట్ స్వెని తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన వెంటనే సైన్యాధిపతి మిన్ అంగ్ లయాంగ్‌కు సర్వాధికారాలను బదలాయించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారాల బదలాయింపునకు రాజ్యాంగం అనుమతిస్తుంది. అధికారాలు దఖలు పడిన వెంటనే లయాంగ్ 11 మంది మాజీ సైనికాధికారులతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినట్లు సైన్యం ఆధీనంలోని 'మ్యావద్దీ' టెలివిజన్ ప్రకటించింది.

ఎన్నికల అనంతరం పార్లమెంటు తొలి సమావేశం జరగనున్న ఈనెల ఒకటో తేదీ తెల్లవారుజామున సైన్యం తిరుగుబాటు చేయడం గమనార్హం. మూడు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో భారీగా అక్రమాలు జరిగాయని, అందుకే అనివార్యంగా ముందుకు వెళ్లినట్లు సైన్యం బుకాయిస్తోంది. అక్రమాలు జరగలేదని ఓ పక్క ఎన్నికల సంఘం నిర్దిష్టంగా చెబుతున్నా వినిపించుకునే పరిస్థితిలో లేదు సైన్యం. ఏడాదిపాటు అత్యవసర పరిస్థితి కొనసాగుతుందని, తరువాత ఎన్నికలు నిర్వహించి విజేతలకు అధికారం అప్పగిస్తామని సైన్యాధిపతి చిలకపలుకులు పలుకుతున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అధికారాన్ని హస్తగతం చేసుకునే అవకాశం రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలు తమకు కల్పించాయని సైన్యం అడ్డంగా వాదించింది. దేశాన్ని, సైన్యాన్ని విడదీసి చూడలేమని పేర్కొంది. సైన్యం తిరుగుబాటును రాజ్యాంగ వ్యతిరేక చర్యగా అంగ్ సాన్ సూకీ అభివర్ణించారు. ఆమె మొన్నటిదాకా స్టేట్ కౌన్సిలర్ హోదాలో ఉన్నారు. ఈ పదవి భారత్‌లో ప్రధాని పదవికి సరిసమానమైనది. విదేశీ వ్యక్తిని వివాహమాడిన మహిళ ప్రధాని పదవి చేపట్టడానికి వీల్లేదంటూ సైనిక పాలకులు రాజ్యాంగానికి చేసిన సవరణ కారణంగా ఆమె స్టేట్ కౌన్సిలర్ పదవి చేపట్టాల్సి వచ్చింది.

గత ఏడాది నవంబరులో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సూకీ నాయకత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ (ఎన్ఎల్‌డీ) మొత్తం 476కు గాను 396 సీట్లతో ఘన విజయం సాధించడం సైన్యానికి కంటగింపుగా మారింది. అదే సమయంలో సైన్యం మద్దతు గల ప్రతిపక్ష యూనియన్ సాలిడారిటీ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ కేవలం 33 సీట్లు సాధించి ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ పార్టీ పూర్తిగా ప్రజల తిరస్కారానికి గురైంది. ఇది సైన్యానికి ఇబ్బందిగా మారింది. ప్రజల మద్దతు గల సూకీ వచ్చే అయిదేళ్లలో మరింత ప్రజాభిమానం పొంది పాతుకుపోతారని, అప్పుడు ఆమెను ఏమీ చేయలేమన్న అభిప్రాయానికి సైన్యం వచ్చింది. అందువల్ల ఆమెను కట్టడి చేయడానికి ఇదే సరైన సమయమన్న నిర్ణయానికి వచ్చింది. ఇందులో భాగంగానే తిరుగుబాటుకు పాల్పడింది. ప్రస్తుత సైన్యాధిపతి ఈ ఏడాది జులైలో పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఈలోగానే తిరుగుబాటు చేసి అధికారాన్ని హస్తగతం చేసుకుంటే తనకు తిరుగుండదని భావించి ఈ దారుణానికి



గోపరాజు విశ్వేశ్వరప్రసాద్

# యన్మార్



పాల్పడ్డారు.

మయన్మార్‌లో చోటుచేసుకున్న పరిణామాలను అంతర్జాతీయ సమాజం ఖండించింది. ఐరాస సహా అనేక పాశ్చాత్య దేశాలు సైన్యం చర్యను తప్పుబట్టాయి. మయన్మార్‌లోని ఐరాస ప్రత్యేక రాయబారి క్రిస్టినీ షార్నర్ బర్గనర్ సైనిక పాలకులతో చర్చలు జరిపినా పెద్దగా ఫలితం లేకపోయింది. గత నెలలో బాధ్యతలు చేపట్టిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ తదితర దేశాల అధినేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కఠిన ఆంక్షలు విధిస్తామని అగ్రరాజ్యాధినేత బైడెన్ హెచ్చరించారు. నిర్బంధించిన నేతలను విడుదల చేయాలని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కోరారు. మయన్మార్‌కు మిత్రదేశమైన చైనా మాత్రం నంగినంగిగా మాట్లాడింది. అది ఆ దేశ అంతర్గత వ్యవహారమని, అక్కడి రాజకీయ పరిస్థితుల్లో వచ్చిన మార్పుగానే ఈ ఘటనను చూడాలంటూ వక్రభాష్యం చెప్పింది. కంబోడియా, థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్ వంటి సరిహద్దు దేశాలు సైతం అది ఆ దేశ అంతర్గత వ్యవహారమంటూ దూరం పాటించాయి. ఐక్యరాజ్య సమితి మాత్రం ఎప్పటిలాగే ఖండనలు, వినతులకే పరిమితమైంది. ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఘటనను తీవ్రంగా ఖండించారు. నేతలను నిర్బంధం నుంచి విడుదల చేయాలని, ప్రజాస్వామ్య ప్రక్రియను తక్షణమే పునరుద్ధరించాలని భారత్ కోరింది.

మయన్మార్ మొదటినుంచీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సైన్యం కనుసన్నల్లోనే నడుస్తోంది. మధ్యమధ్యలో ప్రజా ప్రభుత్వాలు కొలువుదీరినా అవి ఎంతకాలం మనుగడ సాగిస్తాయో ఎవరికీ తెలియని పరిస్థితి. ఫలితంగా మయన్మార్ ప్రజాస్వామ్య దేశం బదులు సైనికస్వామ్య దేశంగా మారింది. 1948లో బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన మయన్మార్‌లో పుష్కర కాలానికే 1962లో సైనిక తిరుగుబాటు జరిగింది. 1988లో స్వదేశానికి వచ్చిన సూకీ సైన్యానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించింది. దీంతో ఆమెను మరుసటి ఏడాది గృహ నిర్బంధానికి తరలించారు. 1990 ఎన్నికల్లో సూకీ సారథ్యంలోని ఎన్ఎల్‌డీ ఘన విజయం సాధించినప్పటికీ అధికారాన్ని అప్పగించేందుకు సైన్యం తిరస్కరించింది. దేశంలో ప్రజాస్వామ్యం కోసం సూకీ చేసిన అలుపెరగని పోరాటానికి గుర్తింపుగా 1991లో నోబెల్ శాంతి బహుమతి వరించింది. చివరికి 2010లో నిర్బంధం నుంచి ఆమెకు విముక్తి లభించింది. 2015 నాటి ఎన్నికల్లో సూకీ పార్టీ ఘన విజయం సాధించినప్పటికీ అధికారం అప్పగించేందుకు సైన్యం ససేమిరా అంది. మధ్యే మార్గంగా ఆమె స్టేట్ కౌన్సిలర్‌గా ఉంటూ సర్కారును నడిపేందుకు అనుమతిచ్చింది. 2017లో సైన్యం అవుట్ పోస్టులపై తీవ్రవాదులు దాడులు చేశారు. దీనికి ప్రతిగా రఖైనా రాష్ట్రంలోని రోహింగ్యా ముస్లింలపై దాడులకు దిగింది. దీంతో వారు బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. ఇంత జరిగినా రోహింగ్యాల విషయంలో సైన్యం తప్పేమీ చేయలేదని సూకీ 2019లో అంతర్జాతీయ కోర్టులో సమర్థించారు. ఇది వివాదాస్పదమైంది. మానవ హక్కులు, ప్రజాస్వామ్యం కోసం దశాబ్దాల తరబడి పోరాటం చేసిన సూకీ వాస్తవాలను విస్మరించారన్న విమర్శలను ఎదుర్కొన్నారు. దీంతో అంతర్జాతీయంగా అప్పటివరకు ఆమెకు గల పేరు, ప్రతిష్ఠలు దెబ్బతిన్నాయి. వాస్తవానికి సూకీ అభిప్రాయం అది కాదని, మిలటరీ మద్దతు కోసం అనివార్యంగా మనసు చంపుకుని మాట్లాడారన్న అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. అనంతరం గత ఏడాది నవంబరులో జరిగిన ఎన్నికల్లో మయన్మార్ ప్రజలు మరోసారి సూకీకి అధికారం అప్పగించి ఆమె పట్ల పూర్తి విశ్వసనీయతను కనబరిచారు.

ఇండోనేసియా, బంగ్లాదేశ్, చైనా, లావోస్, థాయ్‌లాండ్, భారత్ సరిహద్దులు గల మయన్మార్ ఆసియాన్ (అసోసియేషన్ ఫర్ సౌత్ ఈస్ట్ ఆసియన్ నేషన్స్) సభ్యత్వ దేశం. అయిదుకోట్లకు పైగా గల జనాభా, సువిశాలమైన తీరప్రాంతం గల దేశంలో సహజ వనరులకు లోటులేదు. పంటలు విస్తారంగా పండుతాయి. ఆసియాలో పదో పెద్దదేశం. ఈశాన్య భారతంలోని మిజోరామ్, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు మయన్మార్‌తో సరిహద్దులు కలిగి ఉన్నాయి. మయన్మార్ వెళ్లడానికి ఈశాన్య భారతం గేట్ వే లాంటిది. మణిపూర్‌లోని మోరె, అరుణాచల్‌ప్రదేశ్‌లోని డిపుపాస్, మిజోరామ్‌లోని జోరిన్‌పుయి వద్ద ఉభయదేశాల చెక్ పోస్టులు ఉన్నాయి. ముఖ్యంగా మణిపూర్ రాష్ట్రంలోని మోరె మయన్మార్‌కు సమీపంలో ఉంది. మయన్మార్ పరిణామాలను న్యూఢిల్లీ నిశితంగా గమనిస్తోంది. అక్కడి భారతీయులకు అనేక జాగ్రత్తలు, సూచనలు చేసింది. గత కొన్నేళ్లుగా మయన్మార్ పూర్తిగా చైనా వైపు మొగ్గు చూపుతోంది. భారత వ్యతిరేకతను విధానంగా మార్చుకున్న చైనా సహజంగానే మయన్మార్‌ను వెనకేసుకు వస్తోంది. ఈశాన్య భారతంలోని కొన్ని తీవ్రవాద, వేర్పాటువాద సంస్థలకు గతంలో మయన్మార్ స్వర్గధామంగా ఉండేది. మయన్మార్ కేంద్రంగా ఆయా సంస్థలు ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు తరచూ విఘాతం కలిగించేవి. అవాంఛనీయ ఘటనలకు పాల్పడేవి. అసోంను ప్రత్యేక దేశంగా ప్రకటించాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తోన్న ఉల్ఫా (యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం) మయన్మార్ కేంద్రంగా కొంతకాలం తీవ్రవాద కార్యకలాపాలు సాగించింది. భారత్‌ను వ్యతిరేకించే చైనా ఈశాన్య భారతంలో అశాంతికి పరోక్షంగా మయన్మార్‌ను వాడుకునేది. తరవాతి రోజుల్లో మయన్మార్ తన విధానాన్ని మార్చుకుంది. తన భూభాగంలో తీవ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇవ్వడానికి నిరాకరించింది. అంతేకాక ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేసేందుకు భారత్‌తో చేయి కలిపింది. ఒక సమీప పొరుగు దేశంగా మయన్మార్‌లో ప్రశాంత పరిస్థితులు నెలకొనాలని, సూకీని నిర్బంధం నుంచి తక్షణం విడుదల చేయాలని కోరుకుంటోంది. అదేవిధంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వీలైనంత త్వరలో అక్కడ ప్రజా ప్రభుత్వం కొలువుదీరాలనీ ఆశిస్తోంది.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**

# ప్రణతోస్మి దివాకరం..!

**సమస్త లోకాలకు కర్మసాక్షిగా అనంతమైన శక్తికిరణాలతో వెలుగును, తేజస్సును ప్రసాదిస్తున్న ఆదిత్యుడు అదితి కశ్యప ప్రజాపతి కుమారుడిగా విశాఖ నక్షత్రంలో ఆవిర్భవించినట్లు బ్రహ్మాండ పురాణ కథనం. సూర్యభగవానుడు నిత్యానుసంధాననీయుడు. మరీ ముఖ్యంగా మాఘమాసంలోని ఆదివారాలలో ఆయన అర్చనకు మరింత ప్రత్యేకత ఉందని చెబుతారు. ఆదివారాలలో సూర్యనమస్కారాలు చేసి పాలను నివేదిస్తే సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం. ‘ఆరోగ్యమే మహాభాగ్యం’ అన్నట్లు పరమోన్నతమైన ఆరోగ్యభాగ్యాన్ని అనుగ్రహిస్తున్నాడు. ఆయన పుట్టినరోజు రథసప్తమిని ‘ఆరోగ్య సప్తమి’ అనీ అంటారు. ఆ రోజు చేసే స్నాన, ధ్యాన, నమస్కారాది ప్రక్రియలు శారీరక రుగ్మతలను దూరం చేయడంతో పాటు మానసిక ప్రవృత్తులను సన్మార్గంలో పెడతాయి. మాఘస్నానం, పొంగలి నివేదనం, అర్ఘ్య సమర్పణతో ఆరోగ్యం చేకూరుతుందని చెబుతారు.**

సూర్యుడికి వివస్వతుడు అని మరో పేరు ఉంది. ఆయన కుమారుడే ఏడవ మనువు వైవస్వతుడు. రథసప్తమి నాడే ఆయన మన్వంతరం ప్రారంభమైందని చెబుతారు. కాలానికి ఆదిత్యుడే కొలమానం. సమస్త జీవరాశికి ఆధారభూతుడు. కాబట్టే వేదాలు ఆయనను త్రిమూర్తి స్వరూపుడిగా అభివర్ణించాయి. ఆదిత్యుడి ఆధారంగా మకర సంక్రాంతి, రథసప్తమి పండుగలు జరుపుకుంటారు. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మకర సంక్రాంతిని, ఆయన పుట్టిన రోజు రథసప్తమి (మాఘశుద్ధ సప్తమి)ని వేడుకగా జరుపుకుంటారు. మాఘ శుక్ల సప్తమినాడు సూర్యుడు రథాన్ని అధిరోహించడం వల్ల ‘రథసప్తమి’ అని పేరు వచ్చిందని మత్స్యపురాణం పేర్కొంటోంది. దీనినే మహాసప్తమి, భానుసప్తమి, అచలాసప్తమి అనీ వ్యవహరిస్తారు. ‘అచలాసప్తమి’ వ్రతం వల్ల స్త్రీ రూపవతి, సౌభాగ్యవతి, పుత్రవతి అవుతుందని శ్రీకృష్ణుడు ధర్మజుడికి వివరించాడు.



ఏడాదికి వచ్చే 24 సప్తమి తిథుల్లో రథసప్తమికి విశిష్టత ఉంది. మన్వంతర ప్రారంభంలో మాఘశుద్ధ సప్తమి నాడే సూర్యుడు తొలిసారి కిరణాలను ప్రసరింపచేశాడట. అందుకే ఈ తిథి ‘సూర్య జయంతి’గా స్థిరపడిపోయింది. ఏడాదిలో వచ్చే రెండు అయనాలలో దక్షిణాయణం పిత్రుదేవతలకు, ఉత్తరాయణం దేవతలకు ప్రీతికరం. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడంతో ఉత్తరాయణం మొదలవుతుంది. దక్షిణం వదిలి ఉత్తర దిక్కుకు పయనిస్తాడు.

రథసప్తమి నాడు సూర్యోదయానికి ముందు నక్షత్ర సమాహారం రథాకారంలో ఉంటుందంటారు. ఏకచక్ర రథాన్ని సప్త అనే అశ్వం లాగుతుంది. సూర్యరశ్మలే (కిరణాలే) అశ్వరూపాలు. ఆదిత్యుడి నుంచి వెలువడే కిరణాలలో ఏడవది ‘సప్త’ పేరుతో లోకాన్ని ఉద్దీపింపచేస్తోందని, మిగిలిన ఆరు కిరణాలు ఆరు రుతువులుగా కాలచక్రాన్ని నడుపుతున్నాయని వేదవాక్కు.

*‘సప్తలోక ప్రకాశాయ సప్తసప్త రథాయచ*
*సప్త ద్వీప ప్రకాశయ భాస్కరాయ నయోనమః’...*

***‘ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్’*** (ఆరోగ్యం కోసం భాస్కరుని ఆరాధించాలి) అంటారు. సూర్యారాధన సర్వరోగాలను హరించి ఆరోగ్యాన్ని, బలాన్ని, తేజస్సును ప్రసాదిస్తుంది.

సర్వం సూర్యమయం జగత్ అన్నట్లు సకల జగత్తు ఆయన తేజస్సుతో చైతన్యం పొందుతోంది. సమస్త ప్రాణకోటి ఆయనపైనే ఆధారపడి ఉంది. ‘నమస్కార ప్రియోభానుః’ అని ఆర్యోక్తి. కేవలం వందనంతోనే ప్రసన్నుడై ఆరోగ్య విజ్ఞానాలను ప్రసాదించే ప్రత్యక్ష భగవానుడు సూర్యదేవుడు. ఉదయాస్తమయ వేళల్లోని సూర్యకిరణాలు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని ఆయుర్వేదం చెబుతోంది. యోగ్యత అయోగ్యతలతో నిమిత్తం లేకుండా సర్వ జీవకోటికి సమానంగా వెలుగులు (కాంతులు) పంచే భగవానుడు. సృష్టి స్థితిలయాలు సూర్యుని ప్రమేయంతోనే జరుగుతున్నాయని (సూర్యాద్భవంతి భూతాని సూర్యేణ పాలితానిచ/సూర్యే లయం ప్రాప్నువంతి య సూర్యః సోహ మేవచ) ‘సూర్యోపనిషత్తు’ పేర్కొంది.

**రథసప్తమి నాటి ప్రత్యేకత**

స్నానం, దీపం, అర్ఘ్యం, అర్చనం, తర్పణం రథసప్తమి నాటి ప్రత్యేక ధర్మాలు. ముందురోజు (షష్ఠి) నిరాహారంగా ఉండి మరునాడు శాస్త్రోక్తంగా రథసప్తమి వ్రతం ఆచరించడం వల్ల ఆరోగ్యం సిద్ధించడంతో పాటు ఏడేడు జన్మల పాపాలు నశిస్తాయని ‘ధర్మసింధువు’ పేర్కొంటోంది. శారీరక, ఆధ్యాత్మికంగా తేజస్సు కలిగి శమదమాది సద్భావనలు పెంపొందుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈరోజు సూర్యునికి 12సార్లు అర్ఘ్యం ఇవ్వాలి. ఆదిత్య హృదయం పారాయణం చేసి పరమాన్నం నివేదిస్తారు. ప్రత్యక్ష భగవానుడు పరమాన్నప్రియుడు. అందునా ఆవు పాల పాయసం మరింత శ్రేష్ఠంగా చెబుతారు. తులసికోట వద్ద కళాపిజల్లి రంగవల్లులు తీర్చి ఆవు పిడకల మంటపై చెరకు ముక్కతో కలుపుతూ పాయసాన్ని తయారు చేస్తారు. ధనుర్మాసంలో పెట్టిన గొబ్బి పిడకలపై ఈ మధుర పదార్థాన్ని తయారు చేయాలని చెబుతారు. చిక్కుడు కాయలతో అలంకరించిన రథంలో సూర్యుడిని ఆవాహన చేసి, ఎర్రచందనంతో కలిపిన అక్షతలతో అర్చిస్తారు. క్షీరాన్నాన్ని మొత్తం పదిహేను ఆకుల్లో ఉంచి అగ్నిదేవుడు, తులసికోటకు, సూర్యుడికి సమానంగా నైవేద్యం సమర్పిస్తారు. ఎరుపు సూర్యునికి ప్రీతికరమైనది కనుక ఆయన జయంతి నాడు శక్తి మేరకు ఎర్రటి వస్త్రం, గోధుమలు, సువర్ణం, ఎర్రటి పూలు దానం చేయాలని పెద్దలు చెబుతారు.

మామూలుగానే త్రిమూర్తి స్వరూపుడైన సూర్యనారాయణమూర్తికి త్రిసంధ్యాకాలాల్లో అర్ఘ్యం సమర్పిస్తారు. రథసప్తమి నాటి అర్ఘ్యం మరింత ప్రత్యేకత కలిగి ఉంటుందని చెబుతారు. ఈ పర్వదినాన భాస్కరోపాసన, ధ్యానస్నాన సూర్య నమస్కారాలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకరంగా ఉంచుతాయని చెబుతారు.

*‘సప్త సప్త మహాసప్త సప్తద్వీపా వసుంధరా*
*సప్త జన్మకృతం పాపం మకరే హంతుసప్తమీ*
*యద్యత్ జన్మకృతం పాపం మయాసప్తసు జన్మను*
*తన్మేరోగం చ శోకం చ మకరే హంతు సప్తమీ’*

(ఏడు గుర్రాల సూర్య రథం, ఏడు ద్వీపాల విస్తృతి గల సమస్త భూమండలంలోని ఏడు జన్మల పాపాలను, వ్యాధులను, శోకాలను పోగొట్టుగాక) అనే శ్లోకాన్ని చదువుతూ తలపై జిల్లేడు ఆకు, రేగిపండు పెట్టుకొని స్నానం ఆచరించాలి. ఒక్కొక్కకాలంలో ఒక్కొక్క వనమూలికలో ఔషధగుణాలు అధికంగా ఉంటాయి. మాఘంలో జిల్లేడు, రేగుకు ఆ శక్తి ఉంటుందని చెబుతారు. అర్కపత్రం (జిల్లేడు)తో పాటు చిక్కుడు ఆకులు, చిక్కుడు

# సూర్యనారాయణా వేద పారాయణా!

ఎ. రామచంద్ర రామానుజ



**ఉ**దయభానుడు భువన బాంధవుడు. అసమాన శక్తిసామర్థ్య సంపన్నుడు. సర్వ లోక కరుణారస సింధువు. సకల ప్రాణికీ ఆత్మబంధువు. అందుకే కరుణశ్రీ కవిహృదయం–

*శాంత మనోజ్ఞమై అరుణసారథికంబయి యేకచక్రవి*
*క్రాంతము సప్తసప్తి రుచిరంబగు స్యందనమెక్కి స్వర్ణ సం*
*క్రాంతులతో సహస్రకర కాంతులతో భువనత్రయిన్ ప్రభా*
*వంతమొనర్చు సూర్యభగవానుడు మాకు శుభంబులిచ్చుతన్*

అని ఆకాంక్షించింది.

*స్వాగతమో కృపాబ్ధి జలజాప్త ప్రభాకర కర్మసాక్షి నీ*
*వాగుమొకింత– కుసుమాంజలి గైకొను– నిత్య నూత్న సు*
*శ్రీ గమియించు–శాశ్వత విస్ఫుత్వర విశ్వవికాసమీవె! ఓ*
*త్యాగమయానురాగ మహిమాంచిత వీక్షణ లోకరక్షణా!*

అంటూ సుధాంశు కలమూ స్వాగతించింది. విశ్వరూపాయ, వందనీయాయ, సుప్రసన్నాయ, రుజుస్వభావచిత్తాయ వంటి విశేషణాలతో జన నీరాజనాలందుకునే మహా భాస్కరుడి రథసప్తమి మహోత్సవ శుభ సందర్భమిది. ఈ నవోత్సాహ తరుణంలో అరసవల్లి దేవాలయ ప్రాంగణమంతా ఆనంద తన్మయంగా చైతన్య చిన్మయంగా నవీన శోభాయమానమవుతోంది.

భానుడిని ప్రతి ఒక్క భక్తమానసం– అంతర్ బహిర్ ప్రకాశుడిగా కీర్తిస్తుంది. 'శ్రీమతే శ్రేయసే భక్తకోటి సౌఖ్యప్రదాయినే/ నిఖిలాగమ వేద్యాయ నిత్యానందాయతే నమ' అని మనసారా కైమోడ్పులందిస్తుంది. శ్రీకాకుళం పట్టణానికి సమీపంలోని ఉష, పద్మిని, చాయాదేవి సమేత సూర్యనారాయణ దేవస్థానం సమస్త ప్రసిద్ధం. ఇది అత్యంత ప్రాచీనం, మన భారతదేశంలోనే మరెంతో ప్రశస్తం. ప్రత్యక్ష దైవరూపుడిగా, సత్యజ్ఞాన స్వరూపుడిగా స్వామికి ఇక్కడ రోజూ పూజలే. కష్టనష్టాలు తొలగించి హర్షాతిరేకాలు కలిగించే దర్శనం కావడంతో, నాటి హర్షవల్లి ఈనాటి అరసవల్లి. ఇక్కడి మందిరం గర్భగుడిలోని మూలవిరాట్టు పాదాలను ఏటా రెండుసార్లు... ఉదయసంధ్య వేళలో సూర్య కిరణాలు సోకుతాయి. అనివెట్టి మండప ప్రాంత ధ్వజస్తంభం నుంచి సుదర్శన ద్వారం మధ్యలోకి చేరి అంతిమంగా ఆదిత్యుడి శిరోభాగాన్ని తాకుతాయి. ఈ పర్వాన్ని కనువిందుగా చూసి తరించేందుకే అసంఖ్యాక జనవాహిని తరలివస్తుంది. తొలి కిరణ ప్రసరణంతో పాదాల నుంచి తల వరకు వెలుగొందే అద్భుత దృశ్య

పూలు, రేగుకాయలు సూర్యుడికి ప్రీతిపాత్రమైనవి. వీటిని తలపై ఉంచుకొని స్నానమాచరిస్తారు. రథసప్తమికి ముందు నాటి పండుగ భోగినాడు చిన్నారులకు భోగిపండ్లు పోస్తారు. వారికి ఏమైనా పీడలాంటిది ఉంటే దాంతో తొలగిపోతుందని, ఆనాడు భోగిపండ్ల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనం లాంటిదే రథసప్తమినాడు అర్కపత్ర, బదరీఫల స్నానంతో సర్వులకూ సిద్ధిస్తుందని విశ్వాసం. ఆ రోజున ఆదిత్య హృదయం, సూర్యాష్టకం వంటివి ప్రత్యేకంగా పారాయణం చేస్తారు.

రథసప్తమి నాటి స్నానప్రక్రియ ప్రత్యేకత గురించి 'వ్రతచూడామణి' పేర్కొంది. దాని ప్రకారం, ఆరోజు సూర్యోదయానికి ముందే నెయ్యి లేదా నువ్వుల నూనెతో దీపాన్ని వెలిగించి నదీతీరంలో కాని, చెరువులో కానీ వదిలి, జిల్లేడు ఆకులు, రేగుపండ్లు తలమీద ఉంచుకుని స్నానమాచరించాలి. ఇలా చేయడం వల్ల ఆరోగ్య ఐశ్వర్యం తేజస్సు పెంపుతో పాటు చర్మరోగాలు నశిస్తాయని, జన్మాంతర సప్తవిధ పాపాలు (ప్రస్తుత, గత జన్మల పాపాలు, మాట, మనసు, శరీరంతో చేసిన పాపాలు, తెలిసీ తెలియక చేసినవి) నశిస్తాయని, రథసప్తమి నాడు సూర్యోదయ సమయ స్నానంతో సూర్యగ్రహణం నాటి స్నానమంత ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**సూర్యారాధన**

సూర్యారాధన అనాదిగా వస్తున్నదే. దేవతలు, మానవులే కాదు, అవతారపురుషులు శ్రీరామ, శ్రీకృష్ణుడు లాంటి వారు ఆయనను అర్చించారని ఐతిహ్యం. శ్రీరామచంద్రుడు ఆగస్త్య మహర్షి అనుగ్రహంతో పొందిన ఆదిత్య హృదయస్తోత్ర పఠనంతోనే లంకేశ్వరుడిపై విజయం సాధించాడని, నవమ బ్రహ్మగా వినుతికెక్కిన హనుమ సూర్యోపాసన ద్వారానే సర్వవిద్యలు అభ్యసించినట్లు పురాణ కథనం. కుష్ఠువ్యాధి పాలైన శ్రీకృష్ణుడి కుమారుడు సాంబుడు సూర్యారాధనతో ఆ వ్యాధి బాధ నుంచి విముక్తుడయ్యాడట. ధర్మరాజు వనవాస కాలంలో సూర్యారాధనతోనే 'అక్షయపాత్ర'ను పొంది ఆకలిదప్పులను జయించగలిగాడు. కురుక్షేత్ర సంగ్రామానికి ముందు శ్రీకృష్ణుడు ధర్మజునితో సూర్యవ్రతం చేయించినట్లు భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది. దివాకరుడిని ప్రసన్నం చేసుకునే సత్రాజిత్ 'శ్యమంతకమణి'ని పొందాడు.

**తిరుమలలో**

తిరుమలలో ఇతర పండుగల మాదిరిగానే రథసప్తమినీ నిర్వహిస్తారు. అయితే ఎన్నడూ లేని విధంగా ఆ ఒక్కరోజే శ్రీవారు ఏడు రథాలపై వివిధ అలంకారాలలో ఊరేగి కనువిందు చేయడం ప్రత్యేకం. సూర్యప్రభ వాహనంతో తిరువీధి ఉత్సవం మొదలై చిన్నశేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలతో ముగుస్తుంది. దీనిని అర్ధ బ్రహ్మోత్సవం అంటారు.

రథసప్తమికి మరో ప్రత్యేకత ఉంది. నోములు ప్రారంభించేందుకు ఇది అనువైన రోజని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈరోజు మొదలుపెట్టిన కైలాసగౌరీ, పదహారుఫలాలు లాంటి నోములను ఏడాదిలోపు ఎప్పుడైనా ముగించవచ్చని, ఒకవేళ రథసప్తమినాడు నోము ఆరంభానికి వీలుకుదరకపోతే శివరాత్రి నాడు చేపట్టవచ్చని చెబుతారు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

వీక్షణం కోసమే ఈ ఫిబ్రవరిలోనూ అందరి తహతహ.

రథాన్ని దివాకరుడు అధిరోహించిన మాఘ శుద్ధ సప్తమినాడే సూర్య జయంతి. స్వర్ణ రథ రూపంలోని భవ్య దివ్య తేజం అది. ప్రచండ మారుత వేగంతో అలుపు సొలుపూ ఆకలి దప్పులూ లేకుండా విజృంభించి సాగే ఏడు అశ్వాలకూ జగతి, గాయత్రి, బృహతి, ఉష్ణిక్, త్రిష్టుప్, అనుష్టుప్, పంక్తి అని పేర్లు. సప్తాశ్వాలూ వారంలోని ఏడు రోజులంటారు. 'రథము కదిలె... రవి తేజములలరగ' అనుకుంటూ ఉంటేనే జాగృత దాత, ఆరోగ్య భాగ్య ప్రదాతగా మార్తాండుడు హృదిలో మెదులుతాడు. ఆ కారణంగానే ఈ దైవాన్ని భారతీయ పురాణ, వేద, కావ్య, ఇతిహాస వాఙ్మయమంతా 'ఆదిత్యాయ నమోన్నమః'గా వేనోళ్ల కొనియాడుతోంది. ధర్మజుడికి అక్షయపాత్ర అందించింది సూర్యుడు. నిత్యం సువర్ణ ప్రసాదితమైన శమంతకమణిని సత్రాజిత్తు దరిచేర్చింది కూడా ఈ భగవానుడే. అంతెందుకు–హనుమకు వేద శాస్త్రాదులను ప్రబోధించిందీ సూర్యదేవుడే. అంతటా బుద్ధి ప్రేరేపకుడిగా సూర్యుడిని సంభావిస్తుంది గాయత్రీ మంత్రం. సూర్యయోగం ధార్మిక ప్రక్రియ అయితే, సూర్య నమస్కారాలు, ఆసనాలు మానవ అంతర్గత సంపత్తి కారకాలు. మానవాళికి సరికొత్త జవజీవాలు క్రియాశక్తి అయిన సూర్యుడి వల్లనే సిద్ధిస్తున్నాయి. భగవానుడి ప్రతి అడుగూ కాల వేగ, గమన కొలమాని. కాలంలా కాకుండా ఆయన మనకు కనిపిస్తాడు కాబట్టే ప్రత్యక్ష నారాయణుడయ్యాడు.

**తేజో విరాజితం**

రామాయణంలోని ఆదిత్య హృదయ స్తోత్రం సూర్య సంబంధితం. ఇది శ్రీరామచంద్రుడికి అగస్త్య ముని ఉపదేశం.

***ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రు వినాశనం***
***జయావహం జపేన్నిత్యం అక్షయం పరమం శివం***

***సర్వమంగళ మాంగల్యం సర్వపాప ప్రణాశనం***
***చింతాశోక ప్రశమనం ఆయుర్వర్ధన ముత్తమం***
***రశ్మిమంతం సముద్యంతం దేవాసుర నమస్కృతం***
***పూజయస్వవివస్వంతం భాస్కరం భువనేశ్వరం***

జాతికి జాగృతినిచ్చే భాస్కరుడు అపార తేజోవిరాజితుడు కనుక ఆయననే ఆరాధించాలన్నది



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్




ఈ ప్రధాన శ్లోకాల సారాంశం. శివరూపంలోని రవి నుంచి విజ్ఞానాన్ని, విష్ణురూపుడూ కాబట్టి ముక్తిని కోరాలంటుంది సూర్య స్తుతి. అదే అగ్ని స్వరూపుడి వల్ల ఐశ్వర్యం, సూర్య మూలకంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని అభ్యర్థించాలంటుంది.

***త్వం మాతా త్వం శరణం***
***త్వం ధాతా త్వం ధనం త్వమాచార్యః***
***త్వం త్రాతా, త్వం హర్తా***
***విపదమార్క! ప్రసీద మమ భానో!***

అన్నీ నువ్వే, మా పోషణా నీదే! రక్షకుడివిగా, ఆపదలు తొలగించేవాడివిగా మమ్మల్ని అనుగ్రహించు – అంటుంది భక్త హృదయం. అందులోనూ రథసప్తమినాడు స్వామి నిజరూప సందర్శనం ఎవరికి వారికే అనుభవైక వేద్యం. నిజానికి సూర్యుడి మరో పేరే– సప్తమి. త్రిమూర్త స్వరూపమైన ఆయన జన్మతిథి సప్తమే! ఆ రీత్యా ఇతర అన్ని సప్తముల కంటే రథసప్తమే విలక్షణం. తల్లి అదితి కాబట్టి ఆదిత్యుడయ్యాడు. చైతన్యస్ఫూర్తికి ప్రతీక సూర్యనారాయణుడు. సూర్య అంటే– ఎవరి పనులు వారు చేసుకునేలా ప్రేరేపించేవాడు (సువతి ప్రేరయతి వ్యాపారేష్వితి సూర్యః). మయూర మహాకవి 'ప్రభా వర్ణన' ప్రకారం– సూర్య కిరణాలు ఉదయం పూట... ఐరావత కుంభస్థలంలో సిందూర పరాగాన్ని ధరించినట్లున్నాయి (పై నుంచి చూస్తే). తర్వాత ఉదయ శిఖరంపైన ఉండి చూసేవారికి... కొండ ప్రాంతాల్లో ధాతువుల ద్రవరూప ప్రవాహ రీతితో వేరుగా గోచరించాయి. భూమిమీదకు చేరేసరికి – స్వామి రాకతో వెల్లివిరిసిన పద్మ వన కాంతి మూలాన ఎరుపుమయమయ్యాయి. అలా మూడు లోకాలనూ వెలిగించే భాను కిరణాలు జన జీవితాలను భోగభాగ్య నిలయాలుగా మార్చాలన్నదే కవివాక్యం. ఆయన దృష్టిలో ప్రభాకరుడు ప్రకృతికి సువర్ణ భూషణుడు. పద్మరాగ మణికాంతుడు. గగనమనే నీలి కలువ పువ్వుపై పసుపు వన్నె పుప్పొడి మాదిరి. ఒక మహారత్నం. ప్రపంచ సుందరీమణి కంఠసీమలో మెరిసే మంగళసూత్ర ప్రకాశ దీప్తిమంతుడు.

**అరుణ కిరణ ప్రసరణ**

భానుడిని ప్రస్తుతిస్తూ పలు పద్యాల శతకం (భాస్కర) వెలయించాడు కవి మారన. తన కవితా యాత్రకు ప్రేరకుడు సూర్యుడేనని ప్రకటించుకున్నాడు. 'విశ్వకర్తా విశ్వభర్తా దేవతా చక్రవర్తీ పరబ్రహ్మమూర్తీ!' అని ప్రస్తుతి. 'శ్రీసూర్య నారాయణా వేద పారాయణా లోక రక్షామణీ దైవ చూడమణీ' అన్నదీ భక్తావళికి మహదానంద దాయక చిరకాల ప్రార్థనమే.

***జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః***
***నమో నమస్సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః***

విజయాలు, శుభాలు సమకూర్చే రవితేజుడిని శ్యామ వర్ణ రథాశ్వాలు ఉన్నవాడిగా, అనేకానేక కిరణ ప్రసారకుడిగా ప్రార్థిస్తారు భక్తులు. ఆరోగ్యంతో పాటు తేజస్సు, పటిమ దాతగానూ అభివర్ణిస్తుంది సామవేదం. కృష్ణ యజుర్వేదం ప్రకారం– సూర్యారాధన సదా పరిజ్ఞాన సాధకం. సర్వవ్యాపిత్వాన్ని, భాను గమన విశేషాలను భవిష్య పురాణం విశదపరుస్తుంది. చిత్రరథుడైన సూర్యదేవుడి గురించిన ఆసక్తి కర కథనాలెన్నో రథసప్తమి పర్వదినాన ఆధ్యాత్మిక తత్పరులకు తలపుకొస్తూనే ఉంటాయి. ఒక్క అరసవల్లిలోనే కాదు– తిరుమల వేంకటేశ్వర ఆలయంలో, ఒడిశాకు చెందిన కోణార్క సూర్యక్షేత్రంలోనూ ప్రత్యేక పూజలు నిర్వర్తిస్తారు. కర్నూలు జిల్లా శివవరంలో, తమిళనాడులోని కంచి కామేశ్వర దేవాలయంలో, కుంభకోణం సూర్యనార్ మందిరంలో; అదే కోవలో కశ్మీరు ప్రాంతపు మార్తాండ గుడి పరిసరాలు కూడా భాను ఆరాధనతో వెలుగొందుతాయి. ★





# అంతర్వేది నారసింహుని కళ్యాణ మహోత్సవ హేల

సంక్రాంతి సంబరాలు ముగిసిన తరువాత కోనసీమ ప్రజలు వెంటనే హాజరయ్యే వేడుక అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి కల్యాణ మహోత్సవం. నారసింహుని కల్యాణం తరువాతనే తమ సంతానానికి వివాహాలు జరుపుకోవడం ఈ ప్రాంతంలో ఆనవాయితీ.

ఇటీవల ఈ స్వామివారి రథం దగ్ధం దుర్ఘటన తెలుగు రాష్ట్రాలలో పెను సంచలనమే సృష్టించింది. అంతకు ముందు దేవాలయాల మీద దాడులు జరిగినా సహించిన హిందువులు, అంతర్వేది దుర్ఘటనతో పెద్ద ఎత్తున నిరసన ప్రకటించడం విశేషం. అందుకే ఈ ఉత్సవాలకు ప్రత్యేకత ఏర్పడింది. రథం దుర్ఘటన తరువాత తొలిసారిగా జరుగుతున్న ఉత్సవాలివి. ఏటా కంటే అధికంగా భక్తులు వస్తారని అంచనా.

అంతర్వేది అంటే అంతరిక్షమని అర్థం. నరసింహస్వామి హిరణ్యకశ్యపుని సంహరించి అతని శరీరాన్ని అంతరిక్షంలోకి విసిరేశాడు. ఆ శరీరం పడిన ప్రాంతానికి అంతర్వేది అనే పేరు వచ్చిందని ప్రతీతి. కంటికి కనిపించే ప్రత్యేక దైవం అయిన సూర్యభగవానునికి అత్యంత ప్రీతికరమైనదే రథసప్తమి పర్వదినం. ఆనాడే స్వామివారి ఉత్సవాలకు శ్రీకారం చుడతారు.




**జి.జవాహర్‌లాల్**

**సీనియర్ జర్నలిస్ట్**


నిత్య కల్యాణం నిరంతర ఉత్సవ వాతావరణం నిర్వికల్ప నివేదనం అంతర్వేది క్షేత్ర మహాత్మ్యం. అనుదినం స్వామి దర్శనం కోసం అరుదెంచే అశేష భక్త జన సందోహాన్ని అంతర్వేది శ్రీకరంగా... శుభకరంగా దీవిస్తూనే ఉంటుంది. నిజానికి ఈ దీవికే ఒక అపురూప దీవెన అంతర్వేది. ప్రకృతి వైపరీత్యాల నుంచి, మానసిక క్లేశాల నుంచి, సకల పాపాల నుంచి విముక్తి ప్రసాదించే ప్రణవ స్వరూపం ఈ స్వామిదని ఈ ప్రాంతవాసులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ క్షేత్రాన్ని దర్శించినంత మాత్రం చేతే సకల శుభాలూ చేకూరుతాయి. నారసింహ క్షేత్రాల్లో అగ్రగణ్యమైనది. శ్రీలక్ష్మీ నరసింహస్వామి శిలారూపంలో పశ్చిమ ముఖంగా అవతరించిన అంతర్నిధి అంతర్వేది. ఏటా స్వామి కల్యాణానికి లక్షలాది మంది భక్తులు సాగర సంగమం చేసే భక్తవారధి. భక్తులు దర్శించిన ప్రతీసారి కల్యాణ కాంతులే. రాష్ట్రం నలుమూలల నుంచీ, దేశం నలుదిశల నుంచి రోజూ వచ్చే యాత్రికులతో నిరంతరమూ ఉత్సవ హేలే! అసలు అంతర్వేది అంటేనే ఆధ్యాత్మిక వేదిక.

ఫిబ్రవరి 19 నుండి 28 వరకూ జరిగే అంతర్వేది స్వామి కల్యాణోత్సవాలకు కొవిడ్ నిబంధనలను అనుసరిస్తూ భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి కల్యాణం, రథోత్సవం, చక్రస్నానం సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 32 సి.సి. కెమేరాలు, 16 ఎల్ఇడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. డి.ఎమ్., హెచ్.వో. కె.వి.ఎస్. గౌరీశ్వరరావు నేతృత్వంలో భక్తుల ఆరోగ్య రక్షణ చర్యలు, మంచినీటి క్లోరినేషన్ తదితర చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో మద్య నిషేధంతోపాటు జిల్లాలోని పలు డిపోల నుండి అంతర్వేదికి ప్రత్యేక బస్సు సర్వీసుల ఏర్పాటు, స్నానఘట్టాల వద్ద 80 మంది గజ ఈతగాళ్ల నియామకం, 19వ తేదీనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంతర్వేది వచ్చే అవకాశం ఉన్నందున పల్లెపాలెంలో హెలిపాడ్ ఏర్పాటు వంటి చర్యలను అధికారులు చేపట్టారు.

పవిత్రమైన రథసప్తమి రోజున స్వామి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. అటువంటి మహోత్సవాలకు అంతర్వేది సిద్ధమైంది. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మురళీధరరెడ్డి ఆధ్వర్యంలో అమలాపురం సబ్ కలెక్టర్ హిమాన్స్ష కౌశిక్, ఆలయ ఆనువంశిక ధర్మకర్త, మొగల్తూరు సంస్థానాధీశులు రాజీ కలిదిండి కుమార రామగోపాల రాజాబహద్దూర్, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వై.భద్రాజీల నేతృత్వంతో ఉత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేశారు. రథ దగ్ధం ఘటన జరిగిన తరువాత నూతన రథం తయారు చేయించిన మొదటి తీర్థ మహోత్సవం కావడంతో దాదాపు 6 లక్షలమంది భక్తులు తీర్థ మహోత్సవాలకు హాజరు అవుతారన్న అంచనాలతో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

**ప.గో. జిల్లా నరసాపురం నుంచి, తూ.గో. జిల్లా రాజోలు నుంచి కూడా అంతర్వేది వెళ్లవచ్చు.కోనసీమ కొసన ఈ అందాల పుణ్యక్షేత్రం ఉంది.** ★

సుజాత గోపగోని, 6302164068

# మరో పదేళ్లు నేనే!



టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ మరోసారి ఫూల్ అయ్యారు. ఇక ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి సహనం కోల్పోయారు. అంతెత్తున ఎగిరిపడ్డారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. గులాబీ పార్టీ నాయకులు ఫూల్స్ కావడానికి, కేసీఆర్ సహనం కోల్పోవడానికి సంబంధం ఏముందన్న సందేహం కలుగుతుందా? ఉంది, ముఖ్యమంత్రి కేసీఆర్ తన సహజశైలిలో కోపానికి రావడం, ఏకంగా మంత్రులనే అందరిముందే ఎడా పెడా తిట్టడమే దీనికి కారణం.

దాదాపు పదిహేను రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైనా.. రోజుకో మంత్రి, ఎమ్మెల్యే అదే అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నా, విపక్షాల నేతలు విమర్శలు చేస్తున్నా, మీడియాలో పూటల తరబడి చర్చలు నడిచినా మిన్నకుండి పోయిన కేసీఆర్.. పార్టీ కార్యవర్గ సమావేశంలో మాత్రం ఎగిరెగిరి పడ్డారు. అప్పటిదాకా తనకేమీ తెలియనట్లు, అప్పుడే మొత్తం అవగతం అయినట్లుగా వ్యవహరించారు.

ఈ నెల 7న ప్రగతిభవన్‌లో టీఆర్ఎస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఏ జిల్లాలో ఆ వేడుకలు నిర్వహించాలో తర్వాత స్పష్టత వస్తుందన్నారు. రెండు నెలల పాటు రాష్ట్రమంతటా తిరుగుతానని స్వయంగా కేసీఆర్ ప్రకటించారు. తాను పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని పునరుద్ఘాటించారు. మరో పదేళ్లదాకా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సంచలన ప్రకటన చేశారు. కేసీఆర్ పేల్చిన ఈ బాంబు తెలంగాణ మొత్తంలో ఒకరకంగా ప్రకంపనలు సృష్టించింది. ఇన్నాళ్లుగా జోరుగా జరుగుతున్న చర్చకు చుక్క పెట్టింది.

అయితే కేసీఆర్ ఈ ప్రకటన చేయడానికి కారణముంది. గత కొద్ది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఓ సంచలన రాజకీయపరమైన ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు కేటీఆర్ సీఎం కాబోతున్నాడని, ఇవాళో.. రేపో కేసీఆర్ స్వయంగా ఈ ప్రకటన చేస్తారని, ముహూర్తం కూడా కుదిరిందని మీడియా, సోషల్ మీడియా కోడై కూశాయి. మొదటగా మంత్రి ఈటల రాజేందర్ నోటివెంట ఈ మాట వచ్చింది. ఆ తర్వాత వరుసబెట్టి నాయకులంతా కోరస్ అందుకున్నారు. కేటీఆరే మా నేత అని, కాబోయే సీఎం కేటీఆరేనని సందర్భం కల్పించుకొని మరీ బహిరంగ ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనలు మీడియాలో ప్రముఖంగా ప్రచురితమయ్యేలా, ప్రసారమయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నారు.

అంతేకాదు, కొందరు నేతలు కేటీఆర్‌కు ముందస్తుగా బహిరంగంగానే అభినందనలు చెప్పారు. కేటీఆర్ సీఎం అయితే తప్పేంటంటూ మాట్లాడారు. కేటీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమనే అభిప్రాయంతో చాలా మంది మంత్రివర్గంలో చోటు కోసం ఇలాంటి ప్రయత్నాలు చేశారు. కేటీఆర్ ముందే, ఆయన పాల్గొన్న సభా వేదికపై నుంచే ఈ సంభోదనలు చేశారు. కేటీఆర్‌నే స్వయంగా కాబోయే ముఖ్యమంత్రి అంటూ సంభోదించారు. ఆ సమయంలో ఆయన ముసిముసినవ్వులు నవ్వడం తప్ప ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆ పరిణామం కూడా జరుగుతున్న ప్రచారానికి ఆజ్యం పోసింది. ఇంకేముంది.. మీడియా దీనిని ప్రధానాంశంగా ఎంచుకుంది. రోజుల తరబడి దీనిపైనే చర్చలు, వార్తలు, కథనాలు, ప్రత్యేక కథనాలు అందించింది.

ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన టీఆర్ఎస్ కార్యవర్గ సమావేశంలో కేసీఆర్ స్కూల్ టీచర్‌గా మారిపోయారు. మంత్రులు, ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులంతా విద్యార్థుల మాదిరిగా పరిగణనలోకి వచ్చారు. కేసీఆర్ పూనకం వచ్చినట్లు శివాలెత్తిపోయారు. చాలా ఉద్వేగంగా మాట్లాడారు. నన్ను రాజీనామా చేయాలని మీరంతా డిమాండ్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కర్రు కాల్చి వాత పెడతానని హెచ్చరించారు. ఎక్కడైనా నోరుజారినట్లు మాట్లాడితే పార్టీ నుంచి పీకి పారేస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా గీత దాటితే తాట తీస్తా అంటూ హెచ్చరించారు. మరోసారి ఎవరైనా ఇలా మాట్లాడితే బండకేసి కొట్టి బయటకు విసిరేస్తా అన్నారు. సీఎం మారుతున్నారని నోటికొచ్చినట్టు మాట్లాడొద్దు.. నేను సీఎంగా ఉంటే మీకు నచ్చట్లేదా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

అంతేకాదు, మరో పదేళ్లు సీఎంగా తానే కొనసాగుతానని తేల్చి చెప్పారు. కేటీఆర్‌ను సీఎం చేయబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని పూర్తిగా ఖండించారు. సీఎంగా తానే ఉంటానని అసెంబ్లీ సాక్షిగా ఇంతకుముందే చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. తానే స్వయంగా ఈ ప్రకటన చేసిన తర్వాత కూడా ఎందుకు మళ్లీ దాని గురించి మాట్లాడుతున్నారంటూ కేసీఆర్ అసహనం వ్యక్తంచేశారు. తన ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేదని, సీఎం మార్పుపై ఎవరూ మాట్లాడొద్దని మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచించారు. సీఎం మార్పు ఏదైనా ఉంటే తన వైపు నుంచి అధికారికంగా ప్రకటన వస్తుందని చెప్పారు.

వాస్తవానికి మంత్రుల ప్రకటనలు, ఎమ్మెల్యేల అభివాదాలు కేసీఆర్‌కు తెలియకుండా జరిగాయనుకోవడం అమాయకత్వమే అంటున్నారు విశ్లేషకులు. కేసీఆర్ మీడియాలో పతాక శీర్షికల్లో వచ్చిన వార్తలను గురించి తెలియనట్లు నటించడం, అప్పటికప్పుడే తనకా విషయం తెలిసినట్లు సమావేశంలోనే అగ్గిమీద గుగ్గిలమవడం చూస్తుంటే అనుమానాలు కలుగుతున్నాయని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో కేసీఆర్ తాజా వ్యాఖ్యలు, విమర్శలు, తిట్లు, హెచ్చరికలు ఓ పథకం ప్రకారం చేసి ఉంటారన్న సందేహాలు కలుగుతున్నాయంటున్నారు.

కేటీఆర్‌ను సీఎం చేస్తారన్న ప్రచారం ఉధృతంగా సాగుతున్న సమయంలోనే విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక దళితుడినే సీఎం చేస్తానంటూ బహిరంగంగా, మీడియా వేదికగా ప్రకటించిన కేసీఆర్.. ఆ అంశాన్ని పక్కనపెట్టడం రెండుసార్లు తానే సీఎం పీఠాన్ని అధిష్టించడం, ఇప్పుడు కుమారుడికి ఆ సీటు అప్పగించాలని ప్రయత్నించడాన్ని విపక్షాలు ఎండగట్టాయి. అంతేకాదు, ఎస్సీ లేదా బీసీ వర్గానికి చెందినవారిని ముఖ్యమంత్రిని చేయాలని కేసీఆర్‌ను ఇరకాటంలో పెట్టాయి. ఆ కోణంలో కూడా విస్తృతంగా చర్చ జరిగింది. దీంతో ఇప్పటికిప్పుడు సీఎం మార్పు సరైన సమయం కాదనుకున్న కేసీఆర్.. కార్యవర్గ సమావేశంలో అలా వ్యాఖ్యానించి ఉంటారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

డా. వారె దస్తగిరి, 9505023001

# ఆధ్యాత్మికతతో తాదాత్మ్యం చెందిన కవిత్వం

డాక్టర్ బాలకృష్ణ కవితా సంకలనం 'మట్టినై పుట్టాలనుంది'. ఈ పేరు చూడగానే మట్టి మహత్తును మాత్రమే చెప్పే భౌతికవాద కవిత్వమని అనుకున్నాను. ఆ మట్టిని పుట్టించిన పరమాత్మ విలువను కన్నులకు కట్టిన కవిత్వం అని చదివాక గ్రహించాను. ప్రేమ, ప్రణయం, తాత్వికత, మానవత్వం, దేశభక్తి, ధర్మానురక్తి, పంచభూతాలపై కృతజ్ఞతాభావం, అన్నిటికీ మించి అపరిమితమైన ఆధ్యాత్మికతతో తాదాత్మ్యం పొందడం బాలకృష్ణ కవిత్వంలోని అంశాలు. అవి పాతవైనా వాటిని ఆవిష్కరించడంలో కవి విలక్షణతను ప్రదర్శించాడు. అభ్యుదయవాదం, జాతీయవాదం, విప్లవకవిత్వం ఇలాంటి ఏ విభాగంలోనూ ఇమడని కవిత్వం ఇందులో కనిపిస్తుంది. మానవుల అస్తిత్వమయిన మానవత్వమే బాలకృష్ణ కవిత్వానికి మూలబీజంగా నిలుస్తుంది.

మనుషుల్లో మానవత్వం పరిమళించాలని కోరుకున్నాడు కవి. మట్టిని మాతృదేశంగా భావించాడు. వేదవిజ్ఞానాన్ని, శాంతిసౌభ్రాత్రాలను, కళాకౌశలాలను స్మరిస్తూనే వీరుల రక్తపుధారలను స్మరించి భారతమాతను కీర్తించాడు. 'జాతి నాశనం కోరే కంటకమై పెరగొద్దు / దేశ క్షేమమే పలవరించే / స్నేహ సౌభ్రాతృత్వ వటక్షాజమై ఎదగాలి' అని తన దేశభక్తిని చాటాడు. హృదయం వసంతమై మానవతను చిగురించాలని కోరుకున్నాడు. 'శిథిలాకాశం మనది' కవితలో 'కన్న ఊరును మరపించే విజ్ఞానం/ విదేశాలకై రెక్కలు చాస్తుంటే/ సంస్కృతులు నేర్పేది పచ్చకాగితాలిక్కడ' అని ధనార్జనే పరమావధిగా సాగే మన విద్యావ్యవస్థ సంస్కృతిని రక్షించుకోలేని అసమర్థులను తయారు చేస్తుందనే ఆవేదన కనిపిస్తుంది. 'నింగి గుండెల నిండా రెపరెపలాడే మువ్వన్నెల జెండా/ నిట్టూర్పుల సాక్షిగా మా మట్టి గొప్పది' వంటి పాదాల ద్వారా కవి మట్టికీ మాతృదేశానికీ అభేదం తెలిపి ఈ దేశం కోసమే మళ్లీ మళ్లీ మట్టిలా పుట్టాలని కోరుకున్నట్టు కనిపిస్తుంది.

ఈ దేశపు అస్తిత్వం హిందుత్వపు పునాదుల పైనే నిలిచి ఉందని తెలపడానికి ఆత్మ, పరమాత్మ తత్వాలను వివరించాడు. పూర్వజన్మ, పునర్జన్మల చక్రభ్రమణంలో పడి కొట్టుకుపోయే మనిషికి పరమాత్మను చేరడమే అంతిమ లక్ష్యమని అనేక కవితల్లో తెలిపాడు. 'మనిషి కన్నుల్లో / దయార్ద్ర సింధువును దాచిన / విధాతను కన్నుల చూడాలి' మానవున్ని సృష్టించినందుకు కాకుండా వారిలో దయను నింపినందుకు విధాతను చూడాలనుకోవడం గమనించదగిన విషయం. అనంతమైన విశ్వ రహస్యాలను తెలుసుకున్న మన ప్రాచీన విజ్ఞానవేత్తల కృషిని స్మరించాడు. మానవ జన్మ అంటే కేవలం శరీరం కాదని, ఆత్మ శాశ్వతమనే హైందవ భావనను అనేక కవితల్లో వ్యక్తపరిచాడు కవి. పరిభ్రమణ కవితలో జనన మరణాలను అడవిలో పరిభ్రమించడంగా కవిత్వీకరించాడు. ఆలాపన కవితలో 'నాజన్మ జన్మల సంగీతాన్ని / లీలగా చెవులలో ఆలాపిస్తుంది' అంటాడు.

'ఆకలిని జయించిననాడు' కవిత బాలకృష్ణలోని అభ్యుదయవాదిని దర్శింపజేస్తుంది. 'మనిషి ఆకలిని జయించిననాడు / ఈ సమాజంలో అంతర్యుద్ధం ముగుస్తుంది / ప్రపంచాన నవోదయం విరుస్తుంది / మానవాళిని మహోదయం వరిస్తుంది' అనే ముగింపు పంక్తులు ఆకలిని స్వార్థానికి ప్రతీకగా తీసుకున్న కవి ప్రతిభను పట్టిస్తాయి.

మరణం నిరంతర ప్రవాహం అనే విషయాన్ని అందరూ అంగీకరించినా 'ఉన్నట్టుండి ఓ పండుటాకు / రాలిపోయినప్పుడు... / అనంతమైన జ్ఞానానుభవ సాగరం / అకస్మాత్తుగా మట్టిలోకి ఇంకిపోయిన భావన' అనే వినూత్న భావన ఒక్కసారి మన మనస్సును ఆలోచింపజేస్తుంది. 'క్షణక్షణానికో పండుటాకు విదిలించే మహావృక్షం/మరెన్నో చిగురులు తొడిగి / వసంతానికి విలాసమవుతుంది' వంటి కవితాపంక్తులలో ఆశావాదాన్ని రేకెత్తిస్తాడు కవి.



**మట్టినై పుట్టాలనుంది (కవితా సంపుటి)**
**కవి: డా. బి. బాలకృష్ణ**
**ప్రతులకు : రచయిత, సెల్ : 9948997983**
**పాలపిట్ట బుక్స్, హైదరాబాద్**
**ఫోన్ : 040-27678430**
**పే. 128, వెల : రూ.80/-**

కవిగా జీవించడానికి, కవిత్వాన్ని సృష్టించడానికి, కవిత్వంతో సహజీవనం చేయడానికి బాలకృష్ణ పడే తపన అనేక కవితల్లో కనిపిస్తుంది. స్పర్శవేదిలో అక్షర హరిణాలు తన కాగితంపై హిరణ్యాక్షరాలుగా నిలిచిపోవడాన్ని ఎంతో అందంగా అభివ్యక్తీకరించాడు. 'అక్షరాలను మాత్రమే నింపుకున్న దోసిళ్లు / శిలలను కూడా పరిమళింపజేస్తాయి' అని కవిత్వ మహత్వాన్ని తెలిపిన కవి కవిత్వంలోనే తన అస్తిత్వాన్ని చూసుకొని 'ఈ లోకంలో కవిత్వముండని క్షణం / అక్షరం శిథిలమైన మరుక్షణం / పంచభూతాల్లోకి నన్ను నేను / పరమాణువులుగా విసిరేసుకుంటాను' అని నిశ్చయించుకున్నాడు. 'ఏ జండాల ఊడల కింద మసలకుండా / జాలి నిండిన గుండెల కింద బ్రతకాలి' అని మానవత్వమే తన కవిత్వపు లక్ష్యమని నిరూపించాడు.

'మీరు ఓ కొమ్మను నరుకుతున్నప్పుడల్లా / ఎక్కడో ఓ ఊపిరితిత్తి / ఆత్మహత్య చేసుకుంటుంది', 'ఆకలేతప్ప అన్నెమెరుగని చోట / పిడికెడు మెతుకులై ఒక్కపూటైనా /బ్రతకాలనుంది', 'కత్తులె తప్ప కరుణ మొలవని వేళ/మానవతని చిగిర్చి గుండెగుండెలో/ ఎదగాలనుంది', 'పొద్దున నా మిద్దెమీద వాలిన తెల్లని కొంగ / రాత్రయ్యేసరికి/శరత్తులో పూచే జాబిలై నింగిసిగలో నక్కింది', 'చెట్లన్నిటిని పోగొట్టుకున్న కొండలన్నీ /అంగడి సరుకైపోతే / వాటిమీద ఇంకా ప్రేమ చంపుకోలేక /ఆమని గాలి/ వెర్రివెర్రిగా వీస్తోంది' వంటి అద్భుతమైన వ్యక్తీకరణలు ఈ కవి ఎన్నో చేశాడు. వాటిలో చిక్కని భావుకత తొంగి చూస్తుంది.

మహాభినిష్క్రమణ కవితలో నీటిచుక్కను ఆత్మకు ప్రతీకగా మలిచిన తీరు బాగుంది. పంచభూతాలను పంచవన్నెలుగా, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గాలను ఆరువన్నెల చీడలుగా చిత్రీకరించాడు కవి. 'తీరంలో కాళ్లకింద ఇసుకను/ కెరటాలు సముద్రంలోకి లాగేసినట్లు / మనకు తెలియకుండానే /ఏళ్లకు ఏళ్ళు/కాలప్రవాహంలోకి అంతర్ధానమమౌతాయి.' వంటి అనేక నూతన ఉపమానాలను చక్కగా వ్యక్తీకరించాడు. మదిపెదవులు, వెలుగు అడుగులు, కపోల చషకం, జాబిలి సిపాయి, కడలి వెన్న, కాంతి సరస్సు, మట్టి పొత్తం వంటి కొత్త ప్రయోగాలను ఆవిష్కరించాడు. బాలకృష్ణ కలంనుండి జాలువారే మరెన్నో కవితాపుష్పాలు భారతి పాదాలను అలంకరించాలని కోరుకుందాం. ★



సుబ్రహ్మణ్యస్వామికి నోట మాటరాలేదు.

మనవరాలు వెలుగు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాడు.

అమెరికాలో పెరుగుతున్న తన మనవరాలు అసలు ఆ ప్రశ్న వేస్తుందని కూడా అతను ఊహించలేదు.

సుబ్రహ్మణ్యస్వామికి వివేకానంద ఒక్కగానొక్క కొడుకు. అమెరికాలో ఉంటాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు. అంతకుమించి తనకు దగ్గరగా వున్న భారతీయులందరికీ ఎటువంటి సాయం కావాల్సి వచ్చినా తను ముందుండి వాళ్లకు ఇబ్బంది కలగకుండా చేసేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాడు. అందువల్ల వివేకానంద అంటే శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లిన చాలామంది తెలుగువాళ్లు గుర్తుపడతారు.

వివేకానంద కూతురే వెలుగు. పద్నాలుగేళ్ల వయసులో ఇరవై యేళ్ల పిల్లలా ఉంటుంది. తండ్రిలా బాగా ఎత్తరి. తల్లిలా బాగా తెలివైంది. వెలుగు కూడా తను చదువుతున్న స్కూల్ ఎలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టినా ముందు వుంటుంది. తనకు తెలిసిన భారతీయులందరికీ వ్యక్తిగతంగా మెయిల్స్ పంపి క్రిస్టమస్ రోజుల్లో తమకు సమీపంలో ఉన్న ఇళ్లులేని వాళ్లకు మంచి ఆహారం, బట్టలు అందే విధంగా చేస్తుంది. నడవలేని ముసలివాళ్లను హాస్పిటల్‌కు తీసుకువెళ్లటం, వాళ్లకు మందులు తెచ్చి ఇవ్వటం వంటివి చేయటం సరదా అంటుంది. చాలా పొడగరి అవటం వల్ల స్కూల్ బాస్కెట్ బాల్ టీమ్‌కి నాయకత్వం వహిస్తుంది. అక్కడే పుట్టటం వల్ల అమెరికన్ పౌరసత్వం ఉన్నా గుండెల నిండా భారతీయత నింపుకుని ఉంటుంది. మన దేశ స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన వీరుల గురించి, అనేక సంఘటనల గురించీ చాలా ఉత్సాహంగా చెబుతుంది. స్నేహితులతో నాటకాలు వేయిస్తుంది. రుతుకాలం వర్షించని నదిలా గలగలా నవ్వుతూ ఉంటుంది. అలాంటి వెలుగు ప్రస్తుతం సెలవులకని ఇండియా వచ్చింది. సహజంగా ఈ దేశం మీద ఉన్న ఉత్సాహం కొద్దీ – అమ్మా నాన్నా ఆఫీసు పనులతో బిజీగా ఉన్నా – ఒంటరిగా తాతను, నాయనమ్మను చూసేందుకు ఇండియా వచ్చేసింది. ఇక్కడకు వచ్చిన తర్వాత తాత సుబ్రహ్మణ్యస్వామిని క్షణం కూర్చోనివ్వలేదు. హైదరాబాద్ ఒక్కటే కాకుండా వరంగల్, హన్మకొండ ఇంకా వాటి చుట్టూ ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలన్నీ చుట్టపెట్టింది. సుబ్రహ్మణ్యస్వామి తిరగలేను మొర్రో అన్నా వదిలిపెట్టలేదు.

అమెరికా నుంచి వచ్చిన ముద్దుల మనవరాలిని కాదనలేని అశక్తత సుబ్రహ్మణ్యస్వామిని కూర్చోనిచ్చిందికాదు. ఎక్కడకు బయల్దేరినా చూడబోయే ప్రదేశాల గురించి ముందుగానే ఇంటర్‌నెట్‌లో చూసి అనేక ప్రశ్నలు పోగుచేసి పెట్టుకునేది వెలుగు. దారిపొడుగునా సుబ్రహ్మణ్యస్వామి శరీరమంతా వెలుగు వేసిన ప్రశ్నలతో అంపశయ్య మీద పడిపోయినట్టుగా అయిపోయేది. తనకు తెలిసిన వాటిని కాస్త ఎక్కువగా చెప్పి తెలియని వాటినుంచి తెలివిగా తప్పించేసుకునేవాడు సుబ్రహ్మణ్యస్వామి. అలా ఒక రోజున అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక గతుక్కుమన్నాడు.

ఇంతకూ వెలుగు అడిగిన ప్రశ్న ఏమిటంటే "తాతయ్యా.. మనకు స్వాతంత్ర్యం వచ్చింది 1947లో. జపాన్ మీద రెండవ ప్రపంచ యుద్ధంలో బాంబు దాడి జరిగి సర్వనాశనం అయిపోయింది 1945లో. అంటే మనదేశం కంటే ఎంతో దుర్భరమైన స్థితిలో ఉండే పరిస్థితి. అటువంటి జపాన్ అన్ని రంగాలలోనూ ఎంతో అభివృద్ధి చెంది ప్రపంచ నాగరికతకే తలమానికంగా తయారైంది. కానీ మనమెందుకు ఇక్కడే వున్నాం.. ఎందువల్ల?"

సుబ్రహ్మణ్యస్వామి మనవరాలి ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాడో లేక చెప్పకుండా తప్పించుకున్నాడో చెప్పటం కష్టం. ఎందుకంటే సుబ్రహ్మణ్యస్వామి మామూలు వాడు కాదు. ఉద్యోగం చేసే రోజుల్లో యూనియన్ నాయకులను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసేవాడు. అధికారిక సర్క్యులర్‌లోని బొక్కలు వెతకటంలో అతనికి పెట్టింది పేరు. కోడిగుడ్డు మీద కనీసం పదికి తక్కువ కాకుండా ఈకలు పీకుతాడని మిత్రులంతా జోకులు వేసుకునేవాళ్లు. ఆ తర్వాత కొన్నాళ్లకి యూనియన్




# మనమెందుకు ఇక్కడే వున్నాం..

ఆకురాతి భాస్కర్ చంద్ర

వాకాటి పాండు రంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

విషయాల్లో వేలు పెట్టి పాత నాయకులందరికీ తాటాకుమంట పెట్టి మరీ వెళ్లగొట్టాడు సుబ్రహ్మణ్యస్వామి. అలాగని అతను ప్రజల బాగోగుల కోసం పాటుపడే నిజమైన నాయకుడేం కాదు. తన ఎదుగుదలకి ప్రజలను ఎలా వాడుకోవాలో తెలుసుకున్న నాయకుడు. ఆ విధంగా నాయకత్వంలోని లాభాలు కూడా అనుభవించేసాక – ఉద్యోగులందర్నీ కట్టకట్టి యాజమాన్యానికి అమ్మేసి రిటైరయిపోయి ఇప్పుడు విశ్రాంత జీవితాన్ని అనుభవిస్తూ అప్పుడప్పుడూ పత్రికల్లో నిజమైన నాయకుడి లక్షణాల గురించి వ్యాసాలు రాస్తూ ఉంటాడు. అంత చరిత్ర కలిగిన సుబ్రహ్మణ్యస్వామి కేవలం పద్నాలుగేళ్ల మనవరాలు అడిగిన దానికి సమాధానం చెప్పలేకపోయాడంటే నమ్మశక్యం కాదు.

ఉదయాన్నే వాకింగ్ కోసం తయారై మొదటి అంతస్థు నుంచి కిందకు దిగాడు సుబ్రహ్మణ్యస్వామి. అప్పటికే వెలుగు ట్రాక్ షూ వేసుకుని రెడీగా ఉంది. వీడియో కాల్‌లో తన స్కూల్ ఫ్రెండ్‌తో కబుర్లు చెబుతూ మధ్య మధ్యలో వాళ్లుండే కమ్యూనిటీని చూపిస్తోంది. అవతలపక్క తెల్లమ్మాయ్ మాటిమాటికీ కళ్లు పెద్దవి చేస్తూ ఆశ్చర్యపోతూ ఉంది.

సుబ్రహ్మణ్యస్వామి కిందకు చేరుకునే సరికి దాదాపు ఓ పదిమంది వరకూ అతని కోసమే ఎదురుచూస్తున్నారు. ఒకరికొకరు విషెస్ చెప్పుకున్నాక అక్కడే ఉన్న సిమెంట్ చప్టాలమీద కూర్చున్నారు. సుబ్రహ్మణ్యస్వామి చేతుల్లో ఏదో కాగితం పెట్టి షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. వాళ్ల తీరు చూస్తుంటే ఏదో విజయం సాధించిన సంతోషం వాళ్ల ముఖాల్లో కనిపిస్తూంది. ఐదు నిమిషాల తర్వాత "ఓకే.. సార్.. మీ మనవరాలు మీ కోసం ఎదురుచూస్తోంది.. సాయంత్రం కలుద్దాం" అని వెళ్లిపోయారు. సుబ్రహ్మణ్యస్వామి వెలుగుతో కలిసి నడక మొదలుపెట్టాడు. వెలుగు వెంటనే ప్రశ్న వేసింది "ఎవరు తాతా వాళ్లు?"

''వాళ్లంతా మన కమ్యూనిటీలో ఉండేవాళ్లే'' అన్నాడు సుబ్రహ్మణ్యస్వామి.

"నువ్వు వాళ్లకి లీడర్" అని గుప్పిట గాల్లోకి లేపి తాతకు ఎదురుగా పెట్టింది. సుబ్రహ్మణ్యస్వామి కూడా పిడికిలి బిగించి చిన్నగా కొట్టాడు.

"నా పేరే సుబ్రహ్మణ్యస్వామి కదా.. అంటే దేవతలందరికీ నాయకుడు. ఇక్కడ నేను కూడా అంతే.."

"మీరందరూ దేవతలా?.. నాకు తెలిసి దేవతలెవ్వరూ ఒక్కడు కూడా మంచి పని చేయడు.. తపస్సు చేసుకునే వాళ్లను చెడగొట్టటం.. బలవంతుడైన రాక్షసుల్ని మోసంతో చంపడం.. మీరూ అంతేనా?" అంది వెలుగు కిలకిలా నవ్వుతూ.

సుబ్రహ్మణ్యస్వామి మళ్లీ గతుక్కుమన్నాడు. భారతదేశం గురించి ఎక్కువ సమాచారం అందిస్తున్న ఇంగ్లిష్ రచయితలందర్నీ మనసులోనే తిట్టిపోసాడు.

"చెప్పండి.. తాతా.. ఇంతకీ మీరేం చేసారు?"

సుబ్రహ్మణ్యస్వామి చెప్పటం మొదలుపెట్టాడు.

"మన కమ్యూనిటీలో దాదాపు 850 కుటుంబాలుంటాయి. ఒక ఇంట్లో సుమారు ముగ్గురు చొప్పున వేసుకున్నా దాదాపు 2550 మంది ఉంటారన్నమాట. నువ్వు చూసావుగా ఇక్కడ అన్ని వయసుల వాళ్లకీ అవసరమైన అన్ని సదుపాయాలు ఉంచారు. పసివాళ్ల ఆడుకునే చిన్న పార్క్ నుంచీ నాలాంటి సీనియర్ సిటిజన్స్ కూర్చుని కబుర్లు చెప్పుకునే రచ్చబండల వరకూ ఉన్నాయి. ఇందులో కొంతమందికి ఈ మధ్య ఒక కొత్త ఆలోచన వచ్చింది. మన పార్కింగ్ తెలుసుగా.."

"యా.. మల్టీ లెవల్ పార్కింగ్" అంది వెలుగు ఆ బిల్డింగ్ వైపు చేయి చూపిస్తూ.

"యస్.. అదే.. అది సిక్స్ ఫ్లోర్స్.. ఆ పైన మొత్తం ఖాళీ.. ఇప్పుడీ మధ్య టెర్రస్ గార్డెనింగ్ అనే కాన్సెప్ట్ వచ్చింది కదా.."

"యా.. యా.. ఐ నో" అంది వెలుగు.

"కొంతమంది కలిసి.. ఆ పార్కింగ్ బిల్డింగ్ టెర్రస్ మీద ఇది మొదలుపెట్టారు"

"ఓహ్.. బ్యూటిఫుల్.. మనం అక్కడకు వెళదాం" అంది తెగ సంతోషపడిపోతూ.

"వెళదాం.. మన వాకింగ్ లాస్ట్ స్ట్రెచ్ అయ్యాక.."

"ఆ.. ఆ.. చెప్పండి.. ఆ టెర్రస్ మీద.."

"ముఖ్యంగా రామనారాయణ అనే ఆయనకు అగ్రికల్చర్ అంటే.. ముఖ్యంగా పూలు, కూరగాయలు పెంచటం అంటే చాలా ఇష్టమట. ఆయన మరో నలుగుర్ని పోగుచేసుకుని అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి కొంతమంది ప్రొఫెసర్లను తీసుకొచ్చి టెర్రస్ పైన పూలు, కూరగాయలు ఎలా పెంచాలో నేర్చుకుని దానిని బాగా డెవలప్ చేసాడు"

"గుడ్ గాడ్.. మరి మన కమ్యూనిటీలో అందరూ ఆ పనికి హెల్ప్ చేస్తారా?"

"అందరూ ఎందుకు వెళతారమ్మా.. మహా అయితే ఓ ఇరవైమంది వరకూ రోజూవారీగా డ్యూటీలు వేసుకుని వెళ్లి అక్కడ గార్డెనింగ్ చేస్తుంటారు"

"మీరు మన కమ్యూనిటీలో 2550 మంది ఉన్నారని చెప్పారు"

"అవును"

"అందులో కేవలం ఇరవైమంది వెళతారు. అంటే వన్ పెర్సంట్ కంటే తక్కువ" అంది వెలుగు ఆశ్చర్యంగా.

"అక్కడకు రోజూ వెళ్లి రెండు మూడు గంటలు పని చేయటం కాక నెలకు వెయ్యి రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి ఉంటుంది" అన్నాడు సుబ్రహ్మణ్యస్వామి.

"దేనికి?"

**తాతయ్యను పట్టించుకోకుండా ముందుకు వెళ్లింది వెన్నెల. వంకాయలు, టొమాటాలు, చిక్కుళ్లు, మిర్చి, కొత్తిమీర, బెండకాయలు, సొరకాయలు, బీరకాయలు.. చెట్లకు, తీగెలకు వేలాడుతూ ముచ్చటగా కనిపిస్తున్నాయి. వాళ్లు అలా నడుస్తుండగానే ఒక పెద్దావిడ ఉలిక్కిపడి పొదల నుండి బయటకు వచ్చింది. ఆవిడ చేతిలో మొక్కలకు నీళ్లుపోసే ప్రెషర్ పంప్ ఉంది. ఆవిడ ఆ వయసులో కూడా ఉత్సాహంగా ఆ పంప్‌తో మొక్కలను నీళ్లతో తడపటంలో ఆనందం అనుభవిస్తున్నట్టుగా ఉంది. ఆ పెద్దావిడ వెలుగును చూసి చిరునవ్వు నవ్వింది.**



"మొక్కలు కొనడానికి, మట్టి కొనడానికి, మొక్కలు వేస్తే వాటికి చీడ రావటం మామూలేకదా.. ఎరువులు, మందులు కొనటానికి. క్రీపర్స్ కోసం తీగలు, పందిళ్లు వేయటానికి, అప్పుడప్పుడూ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్లను తెచ్చి చూపించటానికి.. ఇవన్నీ ఖర్చులేగా.."

"మీ అసోసియేషన్ ఏమీ ఇవ్వదా?"

"దానికేమిటి సంబంధం? ఇది వ్యక్తిగతమైన ఆసక్తి కదా.."

"ఇన్ ది బిగినింగ్.. ఇట్ మే బీ.. బట్.. ఇప్పుడు వాళ్లు ఆ గార్డెన్ డెవలప్ చేసారు కదా.. ఇప్పుడది కమ్యూనిటీ టేకప్ చేస్తే అదొక యాక్టివిటీ మాదిరిగా ఉంటుంది కదా.. పైగా పనిచేసేవాళ్లకి ఖర్చులు తగ్గుతాయి కూడా"

"నువ్వు చెప్పింది నిజమే కానీ.. ఎక్కువమంది ఉత్సాహం చూపించలేదు. పైగా నువ్వన్నావే.. వన్ పెర్సంట్ కంటే తక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తున్న యాక్టివిటీ కోసం ఖర్చు పెట్టటానికి ఎవరూ సుముఖంగా లేరు"

"తాతయ్యా.. రెండ్రోజుల క్రితం గుళ్లో పూజలు, ప్రసాదాలు చేసారు కదా.. వాటి ఖర్చు ఎవరికివాళ్లే పెట్టుకున్నారా?"

"అది గ్రూప్ కార్యక్రమం.. కాబట్టి అసోసియేషన్ పెట్టుకుంటుంది"

"గ్రూప్ యాక్టివిటీ అని మీరెలా డిసైడ్ చేస్తారు.. గుడికి రాని వేరే మతం వాళ్లు కూడా ఉంటారుకదా.. అటువంటప్పుడు వాళ్ల షేర్ మీరు ఖర్చు పెట్టుకున్నట్టేగా?"

సుబ్రహ్మణ్యస్వామి గొంతులో వెలక్కాయ పడ్డట్టుగా అయిపోయాడు. అసలీ తెలివితేటలన్నీ కోడలిపిల్లవే అయ్యుంటాయ్. కొడుకైతే ఇన్ని ప్రశ్నలు వేయడు.

"ఓకే.. వాటీజ్ ది లేటెస్ట్.. స్టేటస్ ?" అంది వెలుగు నవ్వుకుంటూ.

"లేటెస్టుగా వాళ్లేం చేసారంటే.. వాళ్లు పండించిన కూరగాయలు, పూలు అమ్మకానికి పెడుతున్నారు. అలా వచ్చిన ఆదాయాన్ని గార్డెన్ మీద ఇన్వెస్ట్ చేయటం వల్ల వాళ్లిప్పటివరకూ నెలనెలా పెట్టుకుంటున్న ఖర్చు తగ్గించుకున్నారు" అన్నాడు సుబ్రహ్మణ్యస్వామి.

"గుడ్ థింగ్"

"ఇక్కడే మీ తాతయ్య తెలివితేటలు వాడాడు. తెలుసా?" అన్నాడు గర్వంగా సుబ్రహ్మణ్యస్వామి. "వాళ్లు పండించే స్థలం కామన్ ఏరియాకు సంబంధించింది కాబట్టి వాళ్లు ఆ స్థలాన్ని గార్డెన్‌గా వినియోగించుకుంటున్నందుకు కొంత అద్దె ఇవ్వాలి లేదా వాళ్లు పండించిన కాయగూరలు, పూలు కమ్యూనిటీలో ఉన్నవాళ్లందరికీ ఉచితంగా ఇవ్వాలి అని వాళ్లమీద కేసు వేసాను. కోర్టు ఈ విషయం తేలేవరకూ ఆ గార్డెన్‌లో ఎవరూ ఏ పనులూ చేయకూడదని మనకు అనుకూలంగా స్టే విధించింది. అదే మనవాళ్లు ఇందాక నాకిచ్చిన కాయితం" అని మనవరాలికి అందించాడు సుబ్రహ్మణ్యస్వామి గర్వంగా. వెలుగు ఆ కాగితాన్ని అందుకోలేదు. స్వామికి కొంచెం నిరుత్సాహం కలిగింది.

ఇంతలో వాళ్లు టెర్రస్ మీద అడుగుపెట్టారు.

అక్కడి వాతావరణం చూడగానే వెలుగుకు మనసంతా హాయిగా అనిపించింది. రకరకాల పూల మొక్కలు గాలికి తలలూపుతూ వాళ్లకి స్వాగతం చెబుతున్నట్టుగా అనిపించింది.

తాతయ్యను పట్టించుకోకుండా ముందుకు వెళ్లింది వెన్నెల. వంకాయలు, టొమాటాలు, చిక్కుళ్లు, మిర్చి, కొత్తిమీర, బెండకాయలు, సొరకాయలు, బీరకాయలు.. చెట్లకు, తీగెలకు వేలాడుతూ ముచ్చటగా కనిపిస్తున్నాయి. వాళ్లు అలా నడుస్తుండగానే ఒక పెద్దావిడ ఉలిక్కిపడి పొదల నుండి బయటకు వచ్చింది. ఆవిడ చేతిలో మొక్కలకు నీళ్లుపోసే ప్రెషర్ పంప్ ఉంది. ఆవిడ ఆ వయసులో కూడా ఉత్సాహంగా ఆ పంప్‌తో మొక్కలను నీళ్లతో తడపటంలో ఆనందం అనుభవిస్తున్నట్టుగా ఉంది.

ఆ పెద్దావిడ వెలుగును చూసి చిరునవ్వు నవ్వింది. కానీ వెనుకనే నడుస్తూ వస్తున్న సుబ్రహ్మణ్యస్వామిని చూసి కొద్దిగా కంగారుపడింది. తప్పుచేసిన దానిలా వణికిపోయింది.

"ఏం లేదు సారూ.. మొక్కలు ఎండకు ఎండిపోతుంటే.. నీళ్లు కొట్టనీకి వచ్చిన.. ఏం చేస్తలేను.. రామనారాయణ సార్ చెప్పిండు.. ఈ తోటలో పని నిలవమని చెప్పిన్రంటగదా.. తెల్వకచ్చిన.. ఎండదెబ్బ తగిలి.. ఆకులు గాజులెక్క గలగలమంటున్నయ్.. సారూ.. నీళ్లు చల్లితే మెత్తబడుతాయని అచ్చిన.. గంతెనె.." అని ఇంకా అక్కడే ఉంటే ఏం జరుగుతుందో అని భయంతో ఊగిపోతూ ముందుకు వెళ్లిపోయింది.

మామూలుగా అయితే సుబ్రహ్మణ్యస్వామి మీసం మెలితిప్పి తన ప్రతాపాన్ని మనవరాలికి చూపించేవాడే. కానీ వెలుగు వేరేలా ఉండటంతో ఏం మాట్లాడలేకపోయాడు. వెలుగు కాసేపు అక్కడే తిరిగి తాను కూడా కొన్ని మొక్కలకు నీళ్లు పోసింది. సరిగ్గా అదే సమయంలో ఆకాశంలో మబ్బు పట్టి చినుకులు రాలాయి. వెలుగు మొహంలో వెలుగునిండింది. ఒక్క వర్షం కురిస్తే కనీసం రెండు మూడు రోజులు ఈ మొక్కల ప్రాణం నిలుస్తుంది. ఆకాశం వంక చూసింది కృతజ్ఞత చెబుతున్నట్టుగా.

ఆ రోజు ముభావంగానే రాత్రి గడిపింది వెలుగు. మనవరాలు ఎందుకలా ఉందో తెలీక అయోమయంగా ఉండిపోయింది సుబ్రహ్మణ్యస్వామి భార్య. అమ్మానాన్నా గుర్తుకొచ్చారేమో అనుకుని దగ్గరకు తీసుకుంది. సోఫాలో కూర్చున్న తాతను చూసి "ఐ గాటిట్ తాతయ్యా.." అంది వెలుగు.

"ఏ విషయం?" అన్నట్టుగా తల గాల్లోకి ఊపాడు సుబ్రహ్మణ్యస్వామి. చదువుతున్న పేపర్ని పక్కన పెట్టి తాతయ్య పక్కనే కూర్చుంది వెలుగు. "జపాన్ ముందుకు వెళ్లటానికి, మనమింకా ఇక్కడే ఉండటానికి కారణం అడిగాను కదా.. అది.." అంది వెలుగు.

సుబ్రహ్మణ్యస్వామి పెదాలు నవ్వుతున్నట్టుగా పెట్టాడు గానీ నవ్వు రాలేదు. వెలుగు చెప్పింది "మనకు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో జపాన్ బాంబు దాడులతో సర్వనాశనం అయిపోయినా ఇప్పుడు ఇంత టెక్నాలజీతో ప్రపంచంలోనే ముందుకు వెళ్లిపోతూ ఉండటానికి కారణం.. వాళ్ల పౌరులందరికీ దేశం పట్ల గౌరవం, బాధ్యత ఉన్నాయి. అందువల్లే ప్రతి పౌరుడు వాళ్ల కుటుంబం ఎలా ఉన్నా, ఎన్ని ఇబ్బందులు పడినా వాళ్ల దేశం ముందుకు వెళ్లాలని కలలు కన్నారు. ఆ కలలు నిజం చేసుకోవటానికి దశాబ్దాలపాటు శ్రమను ధారపోశారు. ఫలితంగా నెంబర్ వన్ కాగలిగారు.

కానీ మనదేశంలో సమస్య ఏమిటంటే.. అసలు మన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వాళ్లే 20 శాతం మంది ప్రజలు. అంటే మిగిలిన 80 శాతం మంది ప్రజలకు స్వాతంత్ర్యం పట్ల ఇష్టత లేదు లేదా పాలకులుగా ఎవరున్నా వాళ్లకి అభ్యంతరం లేదు. అందువల్లే వాళ్లు దేశస్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదు. అంటే మన స్వాతంత్ర్యం కేవలం 20 శాతం మంది దేశభక్తుల రక్తతర్పణంతో వచ్చింది. కానీ దేశాన్ని అప్పటినుంచీ పాలించింది మిగిలిన 80 శాతంలోని వాళ్లే. వాళ్లకు దేశం పట్ల అంకితభావం లేదు. కేవలం లాభాపేక్ష, కీర్తికాంక్ష తప్ప. అందువల్ల దేశం ముందుకు వెళ్లాలన్న లక్ష్యంతో కాకుండా తాము ధనవంతులయ్యేందుకు దేశాన్ని వినియోగించుకున్నారు. పౌరులను మూర్ఖులుగా తయారుచేసారు. సాంకేతికతను అందుబాటులోకి రానివ్వకుండా అడ్డుకున్నారు. కేవలం రకరకాల పథకాల పేర్లతో డబ్బు వాళ్లకు అందించి సోమరులుగా తయారుచేసారు తప్ప దేశం పట్ల బాధ్యతను పెంచలేదు.

మామూలుగా అయితే సుబ్రహ్మణ్యస్వామి మీసం మెలితిప్పి తన ప్రతాపాన్ని మనవరాలికి చూపించేవాడే. కానీ వెలుగు వేరేలా ఉండటంతో ఏం మాట్లాడలేకపోయాడు. వెలుగు కాసేపు అక్కడే తిరిగి తాను కూడా కొన్ని మొక్కలకు నీళ్లు పోసింది. సరిగ్గా అదే సమయంలో ఆకాశంలో మబ్బు పట్టి చినుకులు రాలాయి. వెలుగు మొహంలో వెలుగునిండింది. ఒక్క వర్షం కురిస్తే కనీసం రెండు మూడు రోజులు ఈ మొక్కల ప్రాణం నిలుస్తుంది. ఆకాశం వంక చూసింది కృతజ్ఞత చెబుతున్నట్టుగా.



మన కమ్యూనిటీలో కేవలం 20 మంది ఎంతో కష్టపడి పెంచుకున్న గార్డెన్‌లోని ఫలాలను ఇప్పుడు మీరంతా కలిసి అనుభవించాలని అడిగినట్టే జరిగింది. ఇప్పటివరకూ పడిన వాళ్ల కష్టం నాశనం అయిపోతుందని బాధపడే ఆ ముసలమ్మలాంటి వాళ్లు మనసు చంపుకోలేక వాళ్ల విధిని నిర్వర్తిస్తూ ఉంటారు. మీలాంటి వాళ్లు న్యాయం పేరుతో లిటిగేషన్లు డెవలప్ చేసి అది మీ తెలివితేటలని చంకలు కొట్టుకుంటారు. మీకు గార్డెన్ నాశనం అయిపోయినా పెద్ద బాధ ఉండదు. ఎందుకంటే ఆ వృద్ధిలో మీ శ్రమ లేదు కాబట్టి. రేపు కోర్టు మీ పక్షం తీర్పు చెబితే ఊరికే వచ్చే పూలూ, కాయగూరలు అనుభవిస్తారు. లేదంటే ఈ లోపు గార్డెన్ నాశనం అయిపోతే ఆ పనిని నిలపగలిగినందుకు జబ్బలు చరుచుకుంటారు. మీరు ప్రజలను ముందుకు తీసుకువెళ్లకపోయినా నష్టం లేదు కానీ వెనక్కులాగకండి. మనమెందుకు ఇక్కడే ఉండిపోయామన్న సంగతి వాళ్లకు తెలీకుండా చేయకండి" అంది.

సుబ్రహ్మణ్యస్వామికి మనవరాలి మాటలకు కళ్లలో నీళ్లు తిరిగాయి. వెన్నెలను దగ్గరకు తీసుకొని తనివితీరా కౌగిలించుకున్నాడు. అతని చేతిలో కాగితం ముక్కలైపోయింది. తాతా మనవరాలి మధ్య అసలేం జరిగిందో తెలీని అతని భార్య అయోమయంగా వాళ్లవైపు చూస్తూ ఉండిపోయింది. ★



**తెలుగుభాష మృతభాషల అంచున ఉందని యునెస్కో (2002) హెచ్చరించింది. మన మాతృభాషకు ఆ ముప్పు ఎదురైతే ఆ పాపం ఎవరిది? భాష మనుగడ దెబ్బతీసే అనాలోచిత నిర్ణయాలు చేసే ప్రభుత్వాలదా? తల్లి భాష ఉనికి దెబ్బ తింటున్నా ఉపేక్షాభావంతో ఉన్న మనందరిదీనా?**

‘పరభాషా వ్యామోహంతో అమ్మభాషను నిర్లక్ష్యం చేయడం క్షమించరానిది. అమ్మభాషను పరిరక్షించుకోవడం సామాజిక అవసరం. దేశ క్షేమానికి భాషా క్షేమమే పునాది’ అని వ్యావహారిక భాషా ఉద్యమకారుడు గిడుగు రామ్మూర్తి చెప్పేవారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిన్న మొన్న తీసుకున్న నిర్ణయం ప్రకారం కూడా మాతృభాషకే పట్టం కట్టడం కనిపిస్తుంది. అది వాస్తవిక దృక్పథమనిపించుకుంటుంది. ప్రపంచంలో చాలా జాతులు లేదా ప్రాంతాలు వారి లేదా వాటి మాతృభాషతోనే గుర్తింపు పొందుతూ ఉంటాయి. తెలుగువారు మొదలుకొని, ఇటాలియన్లు, జర్మన్లు, ఆంగ్లేయులు, రష్యన్లు, చైనీయులు ఇలా ఎన్నో. మాతృభాషలో విద్యాబోధన అంటే పసివారి మెదడుకు సహజమైన పోషణకు వీలు కల్పించడమే.



గిడుగు రామ్మూర్తి

(ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం)

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవానికి ఉద్విగ్న భరితమైన నేపథ్యం ఉంది. బంగ్లాదేశ్ ఒకప్పుడు పాకిస్తాన్‌లో అంతర్భాగం. బంగ్లా ప్రజలు తమ బెంగాలీ భాషను గుర్తించమని కోరుతూ నేటి బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో విశ్వవిద్యాలయాల విద్యార్థులు, వైద్య విద్యార్థులు వేల సంఖ్యలో ఫిబ్రవరి 21, 1952న ప్రదర్శన నిర్వహించారు. కానీ పాకిస్తాన్ ప్రభుత్వం వారి విన్నపాన్ని తిరస్కరించ డమే కాకుండా, కాల్పులు జరిపింది. ఆ దారుణ మారణకాండలో ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అమ్మభాష కోసం జరిగిన బలిదానా లివి. బంగ్లాదేశ్ ఏర్పడిన తర్వాత ఆ సంఘటనను దృష్టిలో పెట్టుకొని, వారు చేసిన అభ్యర్థన మేరకు 1999 నవంబర్‌లో యునెస్కో ఫిబ్రవరి 22వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటిం చింది. యునెస్కో ప్రకటనను అనుసరించి ఫిబ్రవరి 21, 2000 సంవత్సరం నుంచి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాలు జరుగుతున్నాయి. ఇది 21వ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం.

కొన్ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాలకు యునెస్కో కొన్ని ప్రాధాన్యతలను నిర్దేశించింది. 2008ని అంతర్జాతీయ మాతృభాషా సంవత్సరంగా ప్రకటించింది. ఆ సంవత్సరమంతా మాతృభాషా ప్రాధాన్యాలకు సంబంధించిన వేడుకలు జరిగాయి. 2012 సంవత్సరాన్ని మాతృభాషలో విద్యాబోధన ప్రాముఖ్యాన్ని గుర్తించవలసిన సంవత్సరంగా ప్రకటించింది. 2019 సంవత్సరాన్ని దేశీయ భాషల అంతర్జాతీయ భాషా సంవత్సరంగా ప్రకటించింది. అంతర్జాతీయ స్థాయిలో దేశీయ భాషలపై చర్చ, అవగాహన కల్పించటం, అంతర్జాతీయ పరిధిలో భాషల అవసరం మేరకు సహకారం అందించాలని తీర్మానించింది. దేశీయ భాషల నుండి విజ్ఞానాత్మక సృజనను ప్రోత్సహించి సాధారణ భాషా స్థాయికి దేశీయ భాషలను తీసుకొని రావాలని నిర్దేశించింది. గత రెండు దశాబ్దాలుగా భాషల రోదసిలో ప్రతి పదమూ ‘ఒక మెరిసే నక్షత్రం’ అనే నినాదంతో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాలను నిర్వహిస్తు న్నారు. ఎన్ని మాతృభాషా దినోత్సవాలు (ఆగష్టు 29, గిడుగు జయంతి) ఎన్ని అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాలు నిర్వహించినా తెలుగు భాష ఉనికి మాత్రం ప్రమాదంలో పడటం శోచనీయం.

మధురమధురమైన మాతృభాష తెలుగు ఒకప్పుడు ప్రవాసాంధ్రులతో కలిపి దాదాపు 18 కోట్లమంది వ్యవహర్తలతో జాతీయ స్థాయిలో రెండో స్థానంలో ప్రపంచ స్థాయిలో 15వ స్థానంలో ఉండేది. ప్రస్తుతం జాతీయ స్థాయిలో రెండో స్థానంలో బెంగాలీ భాష, మూడోస్థానంలో మరాఠీ భాష, నాల్గో స్థానంలో తెలుగు భాష ఉన్నాయి. ‘దేశ భాషలందు తెలుగు లెస్స’గా శ్రీనాథుడు శ్రీ కృష్ణదేవరాయల వంటి మహాకవులు కీర్తించారు.

‘ఆంధ్రత్వమ్ ఆంధ్ర భాషాంచనాల్పస్యంతపః ఫలమ్’ (ఆంధ్రుడిగా జన్మించడం, ఆంధ్రభాష మాతృభాష కావడం గొప్ప తపఃఫలం) అని సంస్కృత పండితుడు అప్పయ్య దీక్షితులు ప్రశంసించారు.

‘శబ్ద సంపదలోనూ, శబ్ద సౌష్టవంలోనూ, భావ వ్యక్తీకరణలోనూ, శ్రావ్యతలోనూ తెలుగుకు తక్కిన భాషలు సాటిరావు’ అని ఎ.డి.క్యాంప్‌బెల్ అనే పాశ్చాత్యుడు 1816లో తెలుగు వ్యాకరణ గ్రంథం పీఠికలో ప్రశంసించాడు. మరో పాశ్చాత్య పండితుడు హెన్రీ మోరిస్ (1890) ‘నిరక్షర కుక్షి మాట్లాడినా తెలుగు శ్రవణానందకరంగా ఉంటుంది. తెలుగు ద్రావిడ భాషలన్నింటిలో మధురాతి మధురమైంది. ఒకనాటికి జాతీయ భాష కాగల్గిన అర్హత తెలుగు భాషకు ఉందని’ మరో తెలుగు వ్యాకరణ గ్రంథ పీఠికలో వ్యాఖ్యానించాడు. ప్రసిద్ధ తమిళకవి సుబ్రహ్మణ్యభారతి ‘వెన్నెల్లో పడవ ప్రయాణం చేస్తూ అపుడే వికసించిన మల్లెపూలను ఆఘ్రాణిస్తే కలిగే అనుభూతి తెలుగుభాష వింటున్నప్పుడు కలుగు తుందని’, ‘సుందర్ తెలుగుంగు’ అని అభివర్ణించాడు. దేశ, విదేశీ ప్రముఖుల మన్ననలందుకున్న మధురమైన మన మాతృభాష నిరాదరణకు గురికావడం శోచనీయం.

**మృతభాషల అంచున మాతృభాష**

యునెస్కో గణాంకాల ప్రకారం ఏ భాషా వ్యవహర్తలు వారి జనాభాలో 30 శాతానికి తక్కువగా ఉంటే ఆ భాషను మృతభాషగా పరిగణిస్తారు. యునెస్కో గణాంకాల మేరకు ఇప్పటికే ప్రపంచంలో ఉన్న ఆరువేల భాషల్లో మూడువేల భాషలు మృతభాషలైనట్లు నిర్ధారించారు. తెలుగుభాష మృతభాషల అంచున ఉందని యునెస్కో (2002) హెచ్చరించింది. మన మాతృభాషకు ఆ ముప్పు ఎదురైతే ఆ పాపం ఎవరిది? భాష మనుగడ






**డా|| పి.వి.సుబ్బారావు**
**9849177594**

దెబ్బతీసే అనాలోచిత నిర్ణయాలు చేసే ప్రభుత్వాలదా? తల్లి భాష ఉనికి దెబ్బ తింటున్నా ఉపేక్షాభావంతో ఉన్న మనందరిదీనా? భాషా దినోత్సవాలు, ప్రపంచ తెలుగు మహాసభలు జరిపినంత మాత్రాన మాతృభాషా పరిరక్షణ జరుగదు. ప్రభుత్వాలు భాషాభిమానుల భాగస్వాములను చేసి చిత్తశుద్ధితో కృషి చేయాలి.

మాతృభాషకు ప్రధాన అవరోధాలుగా గాంధీజీ రెండు కారణాలను పేర్కొన్నారు. పుడుతూనే పిల్లలు ఇంగ్లీషులో ఏడవాలని కోరుకొనే మమ్మీడాడి సంస్కృతిలో తల్లిదండ్రుల అత్యాశ మొదటి కారణం. తెలుగులో బలమైన భావ వ్యక్తీకరణ (Effective Communication) సాధ్యం కాదనే అపోహ. ఆంగ్ల మాధ్యమంలో చదవకుంటే తప్ప ఉద్యోగాలు రావనే కార్పోరేట్ విద్యాసంస్థల ప్రచారాన్ని నమ్మి అధిక ఫీజులు చెల్లించి తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్న స్థితి రెండో కారణం.

మాతృభాషలో కాకుండా పరభాషలో చదివే విద్యార్థులు ఎక్కువమంది ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని నమ్ముతున్నానన్న మహాత్ముడి అభిప్రాయం అక్షర సత్యం. నేటి సమాజంలో తల్లిదండ్రుల బలవంతంమీద అయిష్టంగా ఆంగ్లమాధ్యమంలో ఉన్నత విద్యను అభ్యసించే కొందరు ఆత్మహత్యలు చేసుకోవటం బాధాకరమైన విషయం. 'పరాయి చదువు పిల్లల జన్మహక్కును హరిస్తుంది. విదేశీ బోధనాభాష అంటే పసికందుల నెత్తిన వారి మేధా శక్తిని చంపే బండ నెత్తడమే. అది వారి పురోభివృద్ధిని నిరోధించి స్వగృహం నుండి వేరు పరుస్తుంది. ఇలాంటి విషయాలను ప్రథమ శ్రేణికి చెందిన జాతీయ వినాశకాలుగా నేను పరిగణిస్తాను' అని విదేశీ ఆంగ్లమాధ్యమాన్ని గాంధీజీ తీవ్రంగా నిరసించాడు. విద్యావిధానం ఇలా కొనసాగితే జాతీయశక్తి సంపదలు నీరసించి జాతి నశించిపోతుందన్నారు. దేశీయుల్ని దేశానికి పనికిరాకుండా చేసే విద్య దేనికి? అని గాంధీజీ ఆవేదనతో ప్రశ్నించాడు (యంగ్ ఇండియా 05-07-1928). మాతృభాష జీవశక్తిని అందిస్తుందనీ, ఆత్మికశక్తి, మనో వికాసాలను విద్యార్థులకు కలిగించి తమంతట తాము ఉన్నత పౌరులుగా ఎదిగేలా చేసే విద్య మాతృభాషలోనే సాధ్యమని మహాత్ముడు స్పష్టంగా చెప్పారు. సామాజిక, సాంస్కృతిక సమాచార మార్పిడి, సామాజిక బంధాలు ఏర్పడటం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలు అమ్మ భాషతో ముడివడి ఉంటాయని అమ్మ భాష ఆవశ్యకతను గాంధీజీ వివరించారు. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ మాతృభాషలో విద్యాబోధన ప్రాధాన్యాన్ని మహాత్ముడి అభిప్రాయాన్ని సమర్థిస్తూ పరభాష ద్వారా బోధన అంటే 'సోపానాలు లేని సౌధం వంటి'దన్నారు. కొమర్రాజు లక్ష్మణరావు 'మాతృభాష తల్లి పాల వంటిది. పరభాష దాది పాలువంటిది' అని మహాత్ముడి మార్గాన్ని సమర్థించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు మాతృభాషను పరిరక్షించేం దుకు కొన్ని సూచనలు పాటించాలి.

తమిళ, కన్నడ రాష్ట్రాలవారు మాతృభాషా మాధ్యమాల్లో చదువుకున్న పట్టభద్రులకు 5 నుంచి 20 శాతంవరకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించి ఉపాధి కల్పిస్తున్నారు. పరిపాలన తెలుగులో సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల అధినేతలు తెలుగు మాధ్యమంలో పట్టభద్రులైనవారికి ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగాల్లో రిజర్వేషన్ కొంత శాతం కల్పించి ప్రాధాన్యం ఇవ్వడం మాతృభాష ప్రోత్సాహానికి దోహదం చేస్తుంది. 1970 ప్రాంతాల్లో తెలుగు మాధ్యమంలో ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రవేశ పెట్టినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి పి.వి.నరసింహా రావు అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాధ్యమంలో డిగ్రీ చదివినవారికి ఉద్యోగాల్లో 5శాతం ప్రాధాన్యాన్ని ఇవ్వాలని తీర్మానించి కొన్నాళ్లు అమలు జరిగిన తర్వాత న్యాయస్థానాలు అడ్డుకోవటంతో ఆగిపోయింది. మన రాష్ట్ర ప్రభుత్వాలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల విధానాన్ని అనుసరించి ఉద్యోగాల్లో ప్రాధాన్యాన్ని కల్పించాలి. ప్రాథమిక విద్యను విధిగా మాతృభాషలో కొనసాగించాలి.

తెలుగులో మాట్లాడిన విద్యార్థులను శిక్షించే ఆంగ్ల మాధ్యమ పాఠశాలల యాజమాన్యాల గుర్తింపును రద్దు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ఐచ్ఛికంగా ప్రవేశపెట్టాలి. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల సర్వీస్ కమీషన్ గ్రూపు I, II పరీక్షల్లో ఐచ్ఛిక పాఠ్యాంశంగా తెలుగుభాషా సాహిత్యాల పేపరును గతంలో మాదిరి ఏర్పాటు చేయాలి. గతంలో ఎందరో తెలుగు పేపరును ఎన్నిక చేసుకున్నవారు ఉన్నత ఉద్యోగాల్లో రాణించి గొప్పగా సేవ చేయగలిగారు. ఐచ్ఛిక పాఠ్యాంశాన్ని రద్దు చేయడం తెలుగు భాషకు అశనిపాతం. కనీసం సర్వీస్ కమిషన్‌లో తెలుగుభాషా సాహిత్యాల సామర్థ్యాన్ని పరీక్షించే పేపరును కనీస అర్హత మార్కులు పొందే విధంగా నియంత్రించాలి.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయాల ఉద్యోగాల్లో తెలుగుభాషాంశాలను కనీసం 20 మార్కులకు పెంచాలి.

కార్పొరేట్ కళాశాలల్లో నిర్బంధ సంస్కృత పాఠ్యాంశ బోధన తెలుగు భాష ఉనికిని దెబ్బతీస్తున్న ప్రధాన కారణం. దేవనాగర లిపిలో వ్రాయగలిగిన విద్యార్థులకే సంస్కృతాన్ని పాఠ్యాంశంగా ఇవ్వాలి. ఇతర విద్యార్థులు విధిగా తెలుగు పాఠ్యాంశాన్ని చదివే ఏర్పాటు చేయాలి.

ప్రాచీన హోదా కేంద్రం ద్వారా తెలుగు భాషాభివృద్ధికి కృషిచేయాలి.

పాలనాభాషగా ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగుభాష అమలును రాష్ట్ర అధికార భాషా సంఘంవారు ప్రత్యేక శ్రద్ధతో జిల్లా సంఘాలను నియమించి పాలనా భాష విధిగా అమలు జరిగేటట్లు పర్యవేక్షించాలి.

బోధనా భాషగా, పాలనా భాషగా తెలుగు అమలు జరిగితే మాతృభాష మృతభాష కాకుండా అమృత భాషగా విలసిల్లుతుంది. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాల ఆశయం నెరవేరుతుంది.

**వ్యాసకర్త : రిటైర్డ్ ప్రొఫెసర్ & తెలుగు శాఖాధిపతి, సి.ఆర్. కళాశాల, గుంటూరు.**

# నవయుగభారతి ప్రచురణలు

**3-4-228/4/1, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్ 500027, ఫోన్ : 040-27563236**

**చారిత్రక, సాంస్కృతిక, సామాజిక అవగాహన కలిగించే శాశ్వత విలువలు గల గ్రంథములు**

| | |
|---|---|
| రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ కార్యకర్త - దత్తోపంత్ ఠెంగ్డీ | - 180.00 |
| నేను-మనువు-సంఘము - రమేష్ పతంగే | - 120.00 |
| సర్దార్ పటేల్ - వీరంరాజు వేంకటేశ్వర్లు | - 60.00 |
| మనము-భూమి-పర్యావరణము -కు.సీ.సుదర్శన్ తదితరులు | - 80.00 |
| రాష్ట్ర సేవిక సోదరి నివేదిత - కవి శేషాచలం | - 30.00 |
| ఇజ్రాయెల్ విముక్తిలో భారతసైనికుల వీరోచిత సమరం | - 40.00 |
| విద్యారణ్య విజయం (చారిత్రక నవల)- వి.వి.సుబ్రహ్మణ్యం | - 200.00 |
| ఆంధ్రమహాభారతమందించే మరువరాని మంచిమాటలు | - 120.00 |
| ఇదేమి చరిత్ర - సీతారాం గోయల్, ఆర్‌సి మజుందార్ | - 120.00 |
| చరిత్రపాఠాలను విస్మరిస్తే, భవిష్యత్తు ఎలా ఉంటుంది?-సావర్కర్ | - 60.00 |
| ఆలోచనలు ఆలోకనలు - పాలంకి సత్య | - 150.00 |
| నవదివాకరుడు బాబాసాహబ్ అంబేడ్కర్ -రమేశ్ పతంగే | - 75.00 |
| నిత్యస్మరణీయులు - డా॥ అన్నదానం వెం.సుబ్రహ్మణ్యం | - 150.00 |
| సద్గుణసంపద - దోనెపూడి వెంకయ్య | - 150.00 |
| సంఘమె తానై... బాళాసాహెబ్ దేవరస్ జీవితం | - 200.00 |
| హైందవ స్వరాజ్య అప్రతిహత పురోగమనం-యశ్వంత్ భావే | - 60.00 |
| సరస్వతీనది నుండి సింధులిపి వరకు-ఎన్.ఎస్.రాజారాం | - 80.00 |
| డా॥ హెడగేవార్ విస్తృత జీవిత ఘట్టాలు | - 40.00 |
| వందేమాతరం (చారిత్రక నవల)అను: డా॥ప్రసాదరాయ కులపతి | - 120.00 |
| భీష్మయుధిష్ఠిర సంవాదం - దోనెపూడి వెంకయ్య | - 40.00 |
| శాశ్వత ధర్మగోప్త (చారిత్రక నవల)- భండారు సదాశివరావు | - 250.00 |
| దేశవిభజన విషాద గాథ - హెచ్.వి.శేషాద్రి | - 200.00 |
| ఏకాత్మమానవదర్శనం ఒక అధ్యయనం -వి.వి.నేనే, శ్రీవల్లీరాధిక | - 75.00 |
| మరువరాని మహామహులు - పులుసు గోపిరెడ్డి | - 50.00 |
| దాచినా దాగని నిజాలు - 'స్వాతి' | - 60.00 |
| కర్మయోగి దీనదయాళ్ ఉపాధ్యాయ -పులుసు గోపిరెడ్డి | - 60.00 |
| ఆర్.ఎస్.ఎస్.ఏమిటి? ఎందుకు? - సురేశ్ చంద్రవాజపేయి | - 20.00 |
| వెలుగుబాట చూపిన వివేకానందస్వామి | - 90.00 |
| సామాజిక సమరసత అగ్రేసరుని అడుగుజాడలు | - 20.00 |
| మనవారసత్వం - భండారు సదాశివరావు | - 40.00 |
| దేశహితమేప్రధానం (దీనదయాళ్ఉపాధ్యాయ రాజకీయజీవితం) | - 120.00 |
| హైదరాబాద్ అజ్ఞాత చరిత్ర పుటలు | - 120.00 |
| సంస్కృతి ఎందుకు? - ఖండవల్లి సత్యదేవ ప్రసాద్ | - 30.00 |
| వందేమాతరమన్న గొంతుమనదిరా - సౌదామిని | - 50.00 |
| కాంతిరేఖలు - శ్రీమన్నవ గిరిధరరావు | - 140.00 |
| పనికొచ్చే కథలు - " | - 120.00 |
| నూరు చిన్న కథలు - ఆచార్య కసిరెడ్డి | - 80.00 |
| 1857 స్వరాజ్యసంగ్రామం -వినాయక్ దామోదర్ సావర్కర్ | - 120.00 |

| | |
|---|---|
| జగద్గురు శంకరాచార్య - దీనదయాళ్ ఉపాధ్యాయ | - 50.00 |
| నేతాజీ సుభాశ్చంద్రబోస్ - పులుసు గోపిరెడ్డి | - 150.00 |
| మన నూతన ప్రధాని నమో ఒక డైనమో | - 90.00 |
| మనజాతి చరితమిదిరా - చిట్టా దామోదరశాస్త్రి | - 40.00 |
| ఛత్రపతి శివాజీ - భండారు సదాశివరావు | - 35.00 |
| భారతదేశం - విశ్వవైభవం | - 20.00 |
| డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ - డా॥ వడ్డి విజయసారథి | - 50.00 |
| భక్తి మార్గ ప్రచారకుడు సంత్ రవిదాస్ " " | - 12.00 |
| డా॥భీమరావ్ అంబేద్కర్ జీవితంపై 108 ప్రశ్నలు " " | - 10.00 |
| ఆదర్శజీవితాలు - దీనానాథ్ బత్రా అను: దోనెపూడి వెంకయ్య | - 40.00 |
| మానవసేవ మాధవసేవ " " | - 30.00 |
| భారతమాత సేవలో " " | - 30.00 |
| దేశంకోసమే ఈ దేహం " " | - 30.00 |
| సాహసమే జీవితం " " | - 40.00 |
| మహనీయుల మార్గంలో " " | - 30.00 |
| అమరవీరుల అడుగుజాడలలో " " | - 30.00 |
| అందరిలో దేవుడు " " | - 30.00 |
| సమతా మూర్తి భగవద్రామానుజులు - బి.సారంగపాణి | - 25.00 |
| జైసోమనాథ్ - భండారు సదాశివరావు | - 80.00 |
| 1947 మాతృభూమి ముక్కలైంది - రాంమాధవ్ | - 50.00 |
| శ్రీ గురూజీ జీవనయజ్ఞం - ప్ర.గ.సహస్రబుద్ధే | - 40.00 |
| గోరక్షణ ఎందుకు? ఎలా? | - 30.00 |
| ఆవు-ఆరోగ్యము (పంచగవ్య చికిత్స)-డా॥గంగాసత్యం | - 20.00 |
| ఆవు మనందరికీ తల్లి " | - 20.00 |
| నిత్యజీవితంలో పంచగవ్యములు ఉపయోగములు " | - 30.00 |
| భారతీయ ఆవు - శ్రీ శంకర్‌లాల్ | - 40.00 |
| సంఘపథం - మా గో వైద్య | - 15.00 |
| ఇలా జీవించండి - | - 50.00 |
| ప్రార్థన - | - 40.00 |
| ఇది మన భారతం - కె. జయదేవ్ | - 50.00 |
| చిరు దీపాలు - హైందవి | - 120.00 |
| అర్చన | - 50.00 |
| భారత నారీలోకానికి జేజేలు పలికిన సోదరి నివేదిత | - 25.00 |
| డా॥ అంబేద్కర్ అంతరంగం - దత్తోపంత్ ఠేంగ్డీ | - 30.00 |
| మతంమార్పిడులు-మనం నేర్చుకోవల్సినపాఠాలు -రంగాహరి | - 40.00 |
| రాష్ట్రీయ స్వయంసేవక సంఘ లక్ష్యము-కార్యము | - 40.00 |
| రామాయణ మహాభారతాలు కల్పితగాథలా? చరిత్రా? | - 50.00 |
| స్వాతంత్ర్య వీర సావర్కర్ - అక్కిరాజు రమాపతిరావు | - 40.00 |

**నవయుగ భారతి ప్రచురణలకై సందర్శించండి:**

| సాహిత్యనికేతన్, కేశవనిలయం, 3-4-852, బర్కత్‌పురా, హైదరాబాద్-27, ఫోన్: 040-27563236 | సాహిత్యనికేతన్, ఏలూరు రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002 సెల్ : 9440643348 | సాహిత్యనికేతన్, విశాఖపట్నం సెల్ : 9000066776 | భారతమాత బుక్‌హౌస్ తిరుపతి సెల్ : 9299901355 |
|---|---|---|---|




హర్భజన్‌సింగ్

అర్జున్ టెండూల్కర్

# అదృష్టానికి పరీక్ష



క్రీడా కృష్ణ, 84668 64969

**ఒ**క్క ఐడియా (ఆలోచన) జీవితాన్ని ఎంతవరకు మారుస్తుందో తెలీదు కానీ, దేశ విదేశాలలోని యువక్రికెటర్ల జీవితాలను మాత్రం ఒక్క ఐపీఎల్ మార్చివేయగలదని గత 13 సీజన్లుగా నిరూపితమవుతూనే ఉంది. భారత్ వేదికగా మరి కొద్దివారాల్లో జరగనున్న ఐపీఎల్ 14వ సీజన్ మినీ వేలానికి చెన్నై నగరం వేదికగా నిలిచింది. కేవలం 61 స్థానాల కోసం వివిధ దేశాలకు చెందిన 1097 మంది యువ, సీనియర్, అంతర్జాతీయ క్రికెటర్లు పోటీ పడుతున్నారు. మొత్తం ఎనిమిది ఫ్రాంచైజీల యాజమాన్యాలు 196 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ఈ కార్యక్రమంలో అడుగుపెట్టబోతున్నాయి.

కరోనా సునామీని తట్టుకొని గల్ఫ్ దేశాలు వేదికగా ముగిసిన ఐపీఎల్ 13వ సీజన్ బరిలోకి దిగిన జట్లు తమ ఆటగాళ్లలో 139 మందిని మాత్రమే ఫ్రాంచైజీలు తమతోనే ఉంచుకున్నాయి. గతసీజన్ వరకూ రాజస్తాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించిన ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్‌తో సహా 57 మంది ఆటగాళ్లను వివిధ జట్ల యాజమాన్యాలు వదిలించుకున్నాయి. దీంతో, స్టీవ్‌స్మిత్, గ్లెన్ మాక్స్‌వెల్, ఆరోన్‌ఫించ్, హర్భజన్‌సింగ్, లాసిత్ మలింగ, పియూష్ చావ్లా, కేదార్ జాదవ్, క్రిస్ మోరిస్, మిషెల్ మెక్‌లెంగ్లాన్, మోయిన్ అలీ వంటి మేటి ఆటగాళ్లందరూ తిరిగి వేలం బరిలో నిలవాల్సి వచ్చింది.

2021 ఐపీఎల్ వేలం కోసం భారత్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్, నేపాల్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్, అమెరికా, జింబాబ్వే అఫ్గనిస్తాన్ దేశాలకు చెందిన మొత్తం 1097 మంది ఆటగాళ్లు వేలం బరిలో పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 283 మంది మాత్రమే విదేశీ క్రికెటర్లు. మిగిలిన వారంతా భారత దేశవాళీ క్రికెటర్లే కావడం విశేషం.

విదేశీ క్రికెటర్లలో వెస్టిండీస్ నుంచి అత్యధికంగా 56 మంది పోటీలో ఉన్నారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా (42), దక్షిణాఫ్రికా (38) దేశాలు ఉన్నాయి. 207 మంది అంతర్జాతీయ, 863 మంది అన్‌క్యాప్డ్ క్రికెటర్లతో సహా ఐసీసీ అనుబంధ దేశాల నుంచి 27 మంది వేలం బరిలో నిలిచారు. అందులో భారత్ నుంచి 21 మంది అంతర్జాతీయ, 743 మంది దేశవాళీ ఆటగాళ్లు ఉన్నారు. నిబంధనల ప్రకారం గరిష్ఠంగా ఒక్కో జట్టులో 25 మంది సభ్యులు ఉండాలి. అందుకే వేలంలో 8 ఫ్రాంచైజీలు కలిపి 61 మంది ఆటగాళ్లను తీసుకోనున్నాయి.

**బరిలో సచిన్ తనయుడు**

భారత స్టార్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ 20 లక్షల రూపాయల కనీస వేలం ధరతో తొలిసారిగా బరిలో నిలిచాడు. ప్రస్తుతం ముంబై టీ-20 జట్టుకు ఆడుతున్న అర్జున్ ఎడమ చేతివాటం పేస్‌బౌలర్‌గా, ఆల్ రౌండర్‌గా నిలిచాడు. మరోవైపు, స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలపై నిషేధంతో గత ఏడేళ్లుగా క్రికెట్‌కు దూరమైన కేరళ ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్ 75 లక్షల రూపాయల కనీస వేలం ధరతో పోటీలో నిలువనున్నాడు. బంగ్లాదేశ్ సూపర్ ఆల్‌రౌండర్ సకీబుల్ హసన్ 2 కోట్ల రూపాయల వేలం ధరతో జాబితాలో చోటు సంపాదించాడు. అంతర్జాతీయ క్రికెట్ సూపర్ స్టార్లు స్టీవ్ స్మిత్, మాక్స్‌వెల్, మోయిన్ అలీ, సామ్ బిల్లింగ్స్, జోసన్ రాయ్, మార్క్ వుడ్,లైమ్ ప్లంకెట్, కోలిన్ ఇంగ్రామ్‌ల వేలం ధరను 2 కోట్ల రూపాయలుగా నిర్ణయించారు. భారత టెస్టు స్పెషలిస్ట్ చతేశ్వర్ పూజారా 50 లక్షల రూపాయలు, తెలుగు తేజం హనుమ విహారీ కోటి రూపాయల కనీసం వేలం ధరతో తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు.



శ్రీశాంత్

మినీ వేలం కోసం పంజాబ్ ఫ్రాంచైజీ దగ్గర అత్యధికంగా 53 కోట్ల 20 లక్షల రూపాయల బడ్జెట్ అందుబాటులో ఉంది. అయితే, హైదరాబాదీ ఫ్రాంచైజీ దగ్గర 10 కోట్ల 75 లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయి. ఐపీఎల్ 13 సీజన్ల చరిత్రలో అత్యధిక వేలం ధర 15 కోట్ల 50 లక్షల రూపాయలు దక్కించుకొన్న రికార్డు కంగారూ ఫాస్ట్ బౌలర్ పాట్ కమిన్స్ పేరుతోనే ఉంది. అంతర్జాతీయ క్రికెటర్ల సంగతి ఎలా ఉన్నా అర్జున్ టెండూల్కర్ వంటి యువ ఆటగాళ్లలో ఐపీఎల్ జాక్‌పాట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే. **వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

# అతి పెద్ద

**కర్షకుల రగడ ట్వీట్ యుద్ధంగా పరిణమించింది. ఈ దేశ వ్యవహారాలు మీకు అనవసరం అంటూ ట్వీట్ల ద్వారా విదేశీయులను నిలదీయడం కూడా పొరపాటైపోయింది. అందుకు భారతరత్నలను కూడా మోదీ వ్యతిరేకులు వదలలేదు. మన దేశం మీద ప్రేమతో మాట్లాడిన నేరానికి గాయని లతా మంగేష్కర్, క్రికెటర్ సచిన్‌లను ఇప్పుడు బీజేపీ వ్యతిరేకులు బోనులో నిలబెడుతున్నారు. పర్యావరణ పరిరక్షణ, హక్కులు, సెక్యులరిజం, పేదరికం మీద పోరాటం, సంస్కృతి– ఇవన్నీ ఇప్పుడు అంతర్జాతీయ వేదికల నుంచి బిగ్గరగా వినిపిస్తున్న నినాదాలు. కొన్నిదేశాల, కొన్ని వర్గాల గొంతు వినిపించకుండా చేయడానికీ, వాస్తవాలు బయటకు రాకుండా ఉండేందుకూ, అసలు దేశభక్తి అనేది పెద్ద నేరమని దబాయించడానికి కుట్రదారులకు ఆ నినాదాలు బాగా ఉపయోగపడుతున్నాయి. 2019 డిసెంబర్‌లో పౌరసత్వ సవరణ చట్టానికి నిరసన పేరుతో ఢిల్లీలో జరిగిన షాహీన్‌బాగ్ తమాషా మాదిరిగానే, ఇప్పుడు అక్కడే రైతుల పేరిట జరుగుతున్న అరాచకం గురించి కూడా ప్రపంచాన్ని మభ్య పెట్టే వ్యూహం యథేచ్ఛగా సాగుతోంది. ఒక్క ఉదాహరణ చూద్దాం. హస్తినలో రైతాంగం మీద జరిగిపోతున్న సామూహిక హత్యాకాండ మీద మనం స్పందించవద్దా అంటున్నది ఒక పర్యావరణవేత్త. ఆమె చెప్పింది నిజమని ఆఖరికి కమ్యూనిస్టులు కూడా అనలేకపోతున్నారు. సాగుచట్టాలకు వ్యతిరేకంగా 'శాంతియుతంగా' సాగుతున్న ఉద్యమానికి కూడా ఇప్పుడు అంతర్జాతీయంగా లభిస్తున్న మద్దతు ఒక కుట్రలో భాగమని రుజువైంది. ఈ మద్దతు వెనుక జార్జ్ సొరస్ వంటి క్రైస్తవ రాజపోషకుడు నిలబడ్డాడు. మో ధాలివాల్ అనే ఖలిస్తాన్ ఉగ్రవాద మద్దతుదారు ఉన్నాడు.**

ఫిబ్రవరి 2వ తేదీన ట్విట్టర్‌లో ఢిల్లీ రైతుల గురించి రాసి మరొకసారి హఠాత్తుగా వార్తలలోకి వచ్చిన పేరు గ్రెటా థన్బర్గ్. స్వీడన్ దేశానికి చెందినది గ్రెటా. 'ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులకు మనం సంఘీభావం ప్రకటించాలి' అన్నదే ఆ ట్వీట్. గ్రెటా అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షకురాలు. ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించింది. అంతా చప్పట్లు కొట్టారు. పోప్ ఫ్రాన్సిస్ ఈమెను కలుసుకుని, భుజం తట్టి కీర్తిని ఇంకాస్త జోడించారు. ఎన్నో అంతర్జాతీయ సంస్థలు పిలిచి ఈ బాలవాక్కు విని తరిస్తున్నాయి. ఇన్ని వీరతాళ్లు ఉన్నాయి కాబట్టి ఆమె కాకలు తీరిన యోధురాలనో, అనేక ఉద్యమాలు నడిపిన ఉద్యమ కారిణి అనుకుంటే శుద్ధ పొరపాటు. ఈమె వయసు కేవలం 18 సంవత్సరాలు. 15వ ఏట నుంచే ఇలా ప్రపంచ పర్యావరణాన్ని ఉద్ధరించే కార్యక్రమంలో గగనయానం చేస్తూ క్షణం తీరికలేకుండా ఉంది. కాబట్టి చదువులేదని ఇట్టే చెప్పవచ్చు. ఈమె ఇప్పుడు భారతదేశంలో రైతుల పరిస్థితి గురించీ, వాళ్ల ఉద్యమానికి భూగోళం మీద ఉన్న యావన్మంది జనులు మద్దతు ఇవ్వవలసిన అగత్యం గురించీ సుద్దులు చెబుతున్నది. ఆ ట్వీట్‌తో పాటు మరొక 'ప్రణాళిక' కూడా జత చేసేసింది. అదేమిటంటే, సాగు చట్టాల రద్దే ధ్యేయంగా డిసెంబర్ నుంచి ఢిల్లీ సరిహద్దులలో జరుగుతున్న ఉద్యమ పథక రచనకు సంబంధించిన కుట్ర పాఠమది. జనవరి 3 నుంచి కుట్ర ఆరంభ మైంది. మళ్లీ జనవరి 26 వరకు రైతులు ఎలాంటి విధ్వంసం సృష్టించాలి? ప్రభుత్వాన్ని ఎలా రెచ్చగొట్టాలి? వంటివన్నీ విపులంగా వివరించే ప్రణాళిక (టూల్‌కిట్‌లో) ఉంది. జనవరి 26న రైతులు మరీ మరీ రెచ్చిపోవాలనీ, దీనితో పోలీసులు లాఠీలకీ, తుపాకులకీ పని చెబుతారనీ, ఆపై ఎలా స్పందించాలో కూడా ముందే రాసిపెట్టిన ప్రణాళిక అది. హ్యాష్‌ట్యాగ్‌లు, వాల్‌పోస్టర్లు ఉన్నాయి. ఆ రిపబ్లిక్ డే ప్రదర్శనకి వాళ్లు పెట్టిన పేరు 'గ్లోబల్ యాక్షన్ డే' ఆ రోజు రెచ్చిపోవాలనీ, కాల్పులు జరుగుతాయనీ వాటి ఆధారంగా ప్రపంచ దేశాలలో దౌత్య కార్యాలయాల ముందు ధర్నాలు చేయాలని భావించారని అర్థమైంది. అంటే మొన్న జనవరి 26 నాటి అల్లరంతా ఈ చిన్నారికి ముందే తెలుసునన్న మాట. ఆ తేదీనే ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తామని రైతులు మంకు పట్టడం ఇందుకే. కానీ నాలుక్కరుచుకున్న ఈ 'బాలిక' కొన్ని గంటలలోనే తన ట్వీట్ నుంచి దానిని తొలగించింది.

బీజేపీ అన్నా, మోదీ అన్నా గంగవెర్రులెత్తిపోయే కమ్యూనిస్టులు, సెక్యులరిస్టులు, ఒవైసీ వంటివాళ్లు గ్రెటా గురించి డీఎన్ఏ పత్రిక తెలియచేసిన కొన్ని అమూల్యమైన వివరాలు తెలుసుకుంటే మంచిది. గ్రెటా 2019లో పర్యావరణం గురించి ఐక్యరాజ్య సమితిలో ఓ ఉపన్యాసం ఇచ్చింది. మానసిక వైకల్యం ఉన్న చిన్నపిల్ల ఏదో మాట్లాడిందిలే అని అప్పుడు చాలామంది ఊరుకోలేదు. ఈ బాలిక మానసిక వ్యాధితో బాధపడుతోంది అని అమెరికా న్యూస్ కార్పొరేషన్ ఫాక్స్ న్యూస్ కాలమిస్ట్ మైఖేల్ నోలెస్ నిర్మొహ మాటంగా వ్యాఖ్యానించారు. అలాగే, ఈమె తీవ్రమైన కలతకు గురైందని ఆస్ట్రేలియా న్యూస్ కార్పొరేషన్ కాలమిస్ట్ ఆండ్రూ బోల్ట్ విమర్శించారు.

ఏస్పర్జర్స్ హైఫంక్షనింగ్ ఆటిజమ్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసీడీ) అనే వ్యాధితో గ్రెటా బాధపడేది. ఇందుకోసం 2015లో వైద్యం చేయించుకుంది. చెప్పాలనుకున్నది సరిగ్గా వ్యక్తం చేయలేకపోవడం, నలుగురిలో కలవలేకపోవడం ఆ వ్యాధి లక్షణాలు. ఆమె ఈ లక్షణాలను అధిగమించ గలిగింది. దానితో ఆ వ్యాధికి వైద్యం చేయించుకుంటున్నవారికి ఆదర్శప్రాయంగా చూపారు (ఫిబ్రవరి 5, డీఎన్ఏ). ఇదంతా బాగానే ఉంది. ఇంతలో జరిగిందేమిటో కానీ అంతర్జాతీయ పర్యావరణ ఉద్యమకారిణిగా రాత్రికి రాత్రికి అవతరించేసింది. ఆ ఏస్పర్జర్స్ (సిండ్రోమ్) తనలో అసమాన శక్తులు నింపిందని ఆమె భావించడమే చిత్రం. అదేమీ అసమాన శక్తీ కాదు, మరొకటీ కాదు అని




గ్రెటా థన్బర్గ్

# తమాషా

చెప్పేవాళ్లంటే ఆ బాలికకి మంట. కొంతమంది అజ్ఞానులు దానిని వ్యాధి అనుకుంటారు, పట్టించుకోకండి అంటోంది. జనవరి 3, 2003న పుట్టిన ఈమె, ఐరాస జనరల్ అసెంబ్లీ వేదిక ఎక్కి పర్యావరణ మార్పు కోసం తక్షణ చర్యలు తీసుకునే దమ్ము మీకు లేదా అని ప్రపంచ దేశాలకు సవాలు విసిరింది. ప్రతి అంతర్జాతీయ సదస్సులోను ఈమె ఆ చిలకపలుకులే చెబుతూ ఉంటుంది. సరిగ్గా అలాంటి చిలకపాత్రనే ఢిల్లీ రైతుల ఉద్యమం గురించి శ్రద్ధగా పలికింది గ్రెటా. ఈ సంగతి బీజేపీ వారో, రైతు ఉద్యమ వ్యతిరేకులో చెప్పడం లేదు. సాక్షాత్తు కాంగ్రెస్ ఎంపీ, సుప్రీం కోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి అభిప్రాయం కూడా ఇదే. ఫిబ్రవరి 4న ఆయన చేసిన ట్వీట్‌లో ఇదే ఉంది.

ఢిల్లీలో రైతుల పేరుతో జరుగుతున్న ఉద్యమానికి బయటివాళ్లు మద్దతు ఇవ్వడం గురించి సింఘ్వి గట్టిగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ప్రముఖులు దాని గురించి ట్వీట్లు ఇవ్వవలసిన పనేమిటని ప్రశ్నించారు. ఈ ప్రముఖులు రైతు ఉద్యమం గురించీ, దాని లోతుపాతుల గురించీ బాగా తెలుసుకుని ఆ మేరకు అభిప్రాయాలు పెడితే అర్థం చేసుకోవచ్చు. కానీ గ్రెటా ట్వీట్‌తో పాటు ఒక మాస్టర్ డాక్యు మెంట్ బయటపడిపోయింది. పైగా ఈ ప్రముఖుల ప్రకటనలన్నీ ఒకే తీరులో ఉన్నాయి అని ట్వీట్ చేశారాయన. రిహన్నా, గ్రెటా వంటివారు అనవసర ప్రకట నలు ఇచ్చి, భారత వ్యవహా రాలలో జోక్యం చేసుకోవడం తగదని క్రికెటర్లు రవిశాస్త్రి, సచిన్, గాయని లత, నటులు అజయ్ దేవ్‌గణ్, కంగనా రనౌత్, అక్షయ్‌కుమార్ వంటివారు హెచ్చరించారు. ఇదే ఇప్పుడు నేరమైపోయింది. ఈ ట్వీట్లన్నీ ఒకే విధంగా ఉన్నాయి ఇది కేంద్రం చేయించిన పని అంటున్నారు. రైతుల ఉద్యమాన్ని అవమానపరచవద్దంటూ లత, సచిన్‌ల మీద పవార్ ధ్వజమెత్తారు. రైతుల మీద ప్రేమ పేరుతో ఆయన ప్రదర్శిస్తున్న మోదీ వ్యతిరేకత ఎంతవరకు వెళ్లిదంటే ఆయన కనుసన్నల లోని మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మన వారి ట్వీట్ల మీద దర్యాప్తు చేయిస్తానంటున్నది. ఇంత నీచత్వం ఏమిటి? భారత రత్నలు, వారు ఈ దేశానికి తెచ్చిన ప్రతిష్ట కూడా పవార్ వంటి వాళ్లకి కనిపించడం లేదా? భారత్ గురించి కాస్త కూడా తెలియని అజ్ఞానులు ఇచ్చిన ట్వీట్లను ఖండించడమే నేరమా? దేశభక్తిని ప్రదర్శించడం తప్పు అన్న అర్బన్ నక్సల్స్ నీచ వ్యూహంలో పవార్ వంటివారు కూడా చిక్కుకున్నారా? లేక ఆయన నిజరూపం కూడా అదేనా?



లతా మంగేష్కర్



సచిన్

కేరళ యువజన కాంగ్రెస్ నిర్వాకం మరీ జుగుప్సాకరం. బీజేపీ ఆధ్వర్యంలో గోవధ నిషేధ ఉద్యమం జరుగుతుంటే, ఒక ఆవును బాహాటంగా వధించి చూపి తమ నిరసనను తెలియచేసిన ఘనత, దానిని వీడియో తీసి వైరల్ చేసిన నీచత్వం వీళ్ల సొంతం. రిహన్నా వగైరాల తిక్క రాతలకు సమాధానం ఇచ్చినందుకు, మా సమస్యలు మేం పరిష్కరించుకుంటాం, మేమంతా ఐక్యంగానే ఉన్నాం అని ట్వీట్ చేసినందుకు సచిన్ టెండూల్కర్ మీద పరమ వికృతమైన రీతిలో ఆ యువజన కాంగ్రెస్ దాడికి దిగింది. సచిన్ కటౌట్ మీద నల్లటి ఆయిల్ పోసి నిరసన ప్రకటించారు. అంతేకాదు, మమ్మల్ని క్షమించు అంటూ టెన్నిస్ క్రీడాకారిణి మారియా షరపోవా(రష్యా)ను కోరుతూ వేలాది ట్వీట్లు చేశారు. మధ్యలో ఇదేమిటి? ఏమిటంటే– ఏడేళ్ల క్రితం ఆమె ఒక సమావేశంలో సచినా? ఆయనెవరు అని అడిగినందుకు ఈ కేరళ యువతరమే మారియా బొమ్మకు అవమానం చేశారట. దానికి ఇప్పుడు పరిహారమన్నమాట. ఈ దేశం ఐక్యంగా ఉందనీ, మా సమస్యలు మేం పరిష్కరించుకుంటాం అన్నందుకూ యువజన కాంగ్రెస్ స్పందన ఇది. కేరళ మహిళా కాంగ్రెస్ ఆ మధ్య మోదీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ చేసిన ట్వీట్లకూ, రిహన్నా విడుదల చేసిన ట్వీట్ కార్బన్ కాపీలా ఉందని పోలీసులు చెబుతున్నారు. ఒక్క దెబ్బకి కేరళ మహిళా కాంగ్రెస్ ట్వీట్ మాయమైపోయింది. అన్నట్టు రాహుల్ గాంధీ ఆ రాష్ట్రం నుంచే లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ దేశాన్ని ఇప్పుడు బీజేపీ పాలిస్తూ ఉండి ఉండవచ్చు. అంత మాత్రాన యువ కాంగ్రెస్ ఇంత జాతి వ్యతిరేకంగా వ్యవహరించవలసిన అవసరం ఉందా?

రిహన్నా అనే పాప్ సింగర్ సీఎన్ఎన్ చానెల్‌లో ప్రసారమైన కథనాన్ని చూసి నేను ఆ రైతులకు మద్దతు ఇస్తున్నాను అని ట్వీట్ చేశారు. ఈమె ఎవరో నాకు తెలియదు కానీ, అలా ట్వీట్ చేయడాన్ని నేను స్వాగతిస్తాను అన్నారు రైతు నాయకుడు రాకేశ్ తికాయత్. తికాయత్‌కు తెలుసో లేదో కానీ, ఈమె ఎవరో కొన్ని మన చానెళ్లకు బాగా తెలుసు. అందుకే కొన్ని నిమిషాల పాటు టీఆర్‌పీ రేటు పెంచుకోవడానికి బాగానే ఉపయోగించుకున్నారు. చిన్న చిన్న చెడ్డీలతో 'ఉగ్రరాతలు' ఊగించే సామర్థ్యం ఉందామెకు. ఆ దృశ్యాలూ, ఆమె ట్వీట్ వార్త జమిలిగా చూపించాయి చానళ్లు. ప్రస్తుతం ఈమె అమెరికాలో పాటలతో, ఆటలతో, ఇతరత్రా వ్యాపారాలతో కోట్లకు పడగలెత్తింది. కానీ ఆఫ్రికా ఖండంలోని ఈమె స్వదేశం బార్బడోస్ పేదదేశం. ఈ దేశానికే మోదీ లక్ష కరోనా నిరోధక టీకాలు ఉచితంగా పంపించారు. రిహన్నా మన రైతుల ఉద్యమం గురించి కంటే, ఆమె స్వదేశం పేదరికం గురించి మాట్లాడవలసిన అవసరమే ఎక్కువ. రిహన్నాకు తాము 2.5 మిలియన్ డాలర్లు ఇచ్చి అలాంటి ట్వీట్ చేయించలేదనీ, మొత్తంగా ఆ ఉద్యమాన్ని ప్రపంచ వ్యాప్తం చేయాలనే భావించా మనీ పొయెటిక్ జస్టిస్ ఫౌండేషన్ (పీజేఎఫ్) ఒప్పుకుంది. ఈ ట్వీట్‌ల యుద్ధంలో మెరుపులా మెరిసిన ఇంకొక ప్రముఖురాలు ఉంది– మియా ఖలీఫా. ప్రస్తుతం లెబనీస్– అమెరికన్ మీడియా ప్రముఖురాలు. ఒకప్పుడు నీలిచిత్రాల నటి. అమెరికా కొత్త ప్రభుత్వం సాగుచట్టాలను శ్లాఘించింది. కానీ ఆ దేశ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారీస్ సోదరి కుమార్తె మీనా హ్యారిస్ రైతులకు మద్దతు ప్రకటించారు. ఈవిడ కూడా న్యాయవాదే. పైగా రైతులకు మద్దతు అనే మాటకే కట్టుబడి ఉన్నాను. నేను బెదరను, అదరను, భయపడను అని కూడా



రిహన్నా




రాకేశ్ తికాయత్

ప్రకటించింది. ఎవరు బెదిరించారో, భయపెట్టారో మాత్రం ఎవరికీ తెలియదు. ఇదంతా చూస్తుంటే ఈ మధ్య అసాంఘిక ఉద్యమాలకి జాతీయ పతాకాలు, మహిళలు, చిన్నారులని ముందు పెట్టడం, ఉపయోగించుకోవడం ఒక వ్యూహం. నాడు షాహీన్‌బాగ్‌లో అనుసరించినట్టే అదే వ్యూహాన్ని ఇప్పుడు ఢిల్లీ రైతు ఉద్యమంలో కూడా ప్రయోగిస్తున్నారని అంటే తొందరపాటుకాదు కదా! వీళ్ల గురించి ఇప్పటికే చాలా ఎక్కువగా చెప్పుకున్నట్టే.

ఇలా ఒక్కసారిగా భారతీయ రైతుల మీద అంతర్జాతీయ ప్రముఖులు ప్రేమానురాగాలు ఉప్పొంగడం గురించి వెంటనే అనుమానాలు వచ్చాయి. భారత్‌ను విచ్ఛిన్నం చేయడం ద్వారా లబ్ధి పొందాలనుకుంటున్న శక్తులు వీటి వెనుక ఉన్నాయని బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ ఇప్పటికే వ్యాఖ్యానించారు. నిజానికి భారత్‌ను అస్థిరం చేయడానికి చాలా ఉగ్రవాద శక్తులు పనిగట్టుకు పనిచేస్తున్నాయి, తస్మాత్ జాగ్రత్త అంటూ చాలామంది ట్వీట్లు చేశారు. చిత్రమేమిటంటే, ఈ రిహన్నా అనే పాప్ సింగర్ ఒట్టి చవట అంటూ బాలివుడ్ నటి కంగనా రనౌత్ ట్వీట్ చేయడం మాత్రం చాలామందికి నచ్చడం లేదు. ఈమెను సామాజిక మాధ్యమాల నుంచి తక్షణం బహిష్కరించాలని గోల మొదలెట్టారు. భారత రైతుల పేరుతో జరుగుతున్న అరాచకం గురించి తెలియకుండా, అసలు సాగు చట్టాల సంగతే తెలియకుండా గుప్పించిన ఆ ముగ్గురి ట్వీట్లు మాత్రం బీజేపీ వ్యతిరేకులకి మహా మధురంగా ఉన్నాయి.



జార్జ్ సొరస్



మో ధాలివాల్

టూల్‌కిట్ (గ్రెటా రైతు ఉద్యమ ప్రణాళిక ఇచ్చినది)కూ, కెనడా కేంద్రంగా పనిచేసే సిక్కు ఉగ్రవాదులకు సంబంధాలు ఉన్నాయని ఢిల్లీ పోలీసులు అనుమానిస్తున్నారు. అందుకే కేసు పెట్టి, ఆ కోణం నుంచి దర్యాప్తు చేయాలని అనుకుంటున్నారని వార్తలు వచ్చాయి. అలాగే పీజేఎఫ్ (పొయెటిక్ జస్టిస్ ఫౌండేషన్) రైతుల ఉద్యమం వెనుక ఉందని పోలీసులు చెబుతున్నారు. దీని వ్యవస్థాపకుడు మో ధాలివాల్. ఇతడు నేను ఖలిస్తాన్‌వాదినని స్వయంగా ప్రకటించుకున్నాడు. గ్రెటా టూల్‌కిట్‌లో పెట్టిన డాక్యుమెంట్ ధాలివాల్‌దే.

కెనడాలో పుట్టిన ధాలివాల్ కూడా సిక్కు మతస్తుడే. రైతుల పేరుతో జరుగుతున్న ఉద్యమం నేపథ్యంలోనే జనవరి 26న వైరల్ అయిన ఒక వీడియో గురించి కూడా ఢిల్లీ పోలీసులు పరిశోధిస్తున్నారు. కెనడాలోని వాంకోవర్ నగరంలో ఉన్న భారత దౌత్యకార్యాలయం దగ్గర ధర్నాకు దిగిన సిక్కులను ఉద్దేశించి అతడు ఇచ్చిన ఉపన్యాసమే ఆ వీడియో. సాగు చట్టాలు రేపే రద్దు చేస్తే అది విజయం కాదు. ఆ చట్టాల రద్దుతోనే అసలు ఉద్యమం ఆరంభమైనట్టు అంటున్నాడతడు. చట్టాల రద్దుతో మీరంతా ఖలిస్తాన్ ఉద్యమానికి దూరమవుతారని ఎవరైనా చెబితే నమ్మవద్దు. మీరంతా ఆ ఉద్యమంలోనే ఉన్నారు అన్నదే, అక్కడ రైతుల విజయమంటే ఖలిస్తాన్ విజయం అన్నదే ఆ వీడియో సారాంశం. కశ్మీర్ సమస్యను అంతర్జాతీయ వేదికల మీద చర్చించడానికి ప్రయత్నించిన పాకిస్తాన్‌కూ, ఈ శక్తులకూ ఏమిటి తేడా? ఇలాంటి శక్తులను కూడా సమర్థించడానికి ఈ దేశంలో స్వేచ్ఛ ఉంది. అదే విషాదం. నాకు ఐదు కోట్లు ఇస్తే మోదీని అంతం చేస్తానంటాడో పుదుచ్చేరి పిచ్చివాడు. ఇవన్నీ దేనికి నిదర్శనం? కనీసం మేధావులను కుంటున్నవారేనా ఆలోచిస్తున్నారా?

– జాగృతి డెస్క్



# వ్యక్తిగత విశ్వాసాలు ఉండవా?




ఈ జనవరి 17న ఒక ప్రముఖ తెలుగు దినపత్రికలో ఒక వార్త చదివాను. అది సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఇచ్చిన ప్రకటన. రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ అయోధ్య రామమందిర ట్రస్ట్‌కు 5,00,100 విరాళంగా అందించటాన్ని, ఆయన తప్పుపట్టారు.

రాష్ట్రపతి రాజ్యాంగ అధిపతి అనీ, ఆయన వ్యక్తిగత ఖాతా నుంచే కావచ్చు, అయినా అలా ఆలయ నిర్మాణానికి విరాళం అందించటం దురదృష్టకరమని నారాయణ ఉద్దేశం. రామ్‌నాథ్ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు కాదనీ, రామమందిర నిర్మాణానికి విరాళం అందించడం దేశ లౌకికవిధానానికి వ్యతిరేకమనీ భాష్యం చెప్పారు. సీపీఐ కార్యదర్శిగారిది ఎలాంటి ఆలోచనో తల్చుకుంటే నవ్వొస్తుంది. వారి ఆలోచనలెలా సాగుతాయో తెలుసుకుంటే అది ఎంత లోపభూయిష్టమో అర్థమవుతుంది.

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ విరాళమిచ్చారు. అయితే అది ప్రభుత్వ ధనం కాదు. అయినా సీపీఐ నాయకుడు విమర్శలకు దిగిపోయారు. అంటే ఒక పౌరుడు (ప్రథమ పౌరుడే కావచ్చు) తన స్వంత ధనాన్ని తన ఇష్ట ప్రకారం, నచ్చిన కార్యానికి విరాళంగా ఇవ్వకూడదా? విరాళమిచ్చింది ఒక దేవాలయ నిర్మాణానికి. ఒక హిందువు, తన దేవాలయ నిర్మాణానికి విరాళమీయగూడదా? నారాయణ అంతరంగం ఇదే కదా! రాష్ట్రపతి కావటంతోనే ఆయన వ్యక్తిగత స్వాతంత్ర్యానికీ సంకెళ్లు పడ్డాయా? ఏ పదవిలో ఉన్నా వారికి వ్యక్తిగత స్వేచ్ఛ, అభిప్రాయాలు ఉండవని ఈ కమ్యూనిస్టు ఉద్దేశం కాబోలు.

ముస్లింలు కొంతమంది, ఈ దేవాలయ నిర్మాణానికి విరాళమిచ్చిన సంగతి కూడా వార్తాపత్రికలలో వచ్చింది. ఆ వార్త నారాయణ కంటికి, రామ్‌నాథ్ కోవింద్ విరాళం ఇచ్చినట్టు వచ్చిన వార్త అంత పెద్దగా కనిపించి ఉండదు.

ఒకటి నిజమనుకుంటాను. నారాయణ దేవాలయాలకు తనకు తానై వెళ్లరు. కానీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు వెళ్లినట్టు ఒకసారి తిరుమల కొండ మీద చెప్పారు. ఇదేమిటో అర్థం కాదు.

ఇక... నేటి ప్రపంచంలో రష్యాను మించిన కమ్యూనిస్టు దేశం చైనా కదా!

మరి ఆ దేశంలో ఏ మతస్థులున్నారు? అసలు వారికి ఏ మతమూ లేనే లేదా? వివాహాలు, మరణాలు – వేటికీ ఏ తతంగం ఉండదా? అది నాకు నమ్మబుద్ధి కావటంలా. ఎంత నాస్తికుడైనా, అలాంటి కార్యక్రమాల్లో ఏదో తతంగం జరపకుండా కానిస్తారా?

అలాగే వివాహం... హిందువులలో కన్యకు మంగళసూత్రధారణ జరుగుతుంది. ఒక మహిళా సమూహంలోకి వెళితే, ఎవరు వివాహితులు, ఎవరు కానివారు అని స్పష్టంగా తెలుస్తుంది.

మరి జీవితంలో అతి ముఖ్యమైన వివాహ సంబరాన్ని తతంగం లేకుండానే జరుపుకోవాలా?

అలాగే మరణం.... ఒక కుటుంబానికి పెద్ద చనిపోతే, అలా తీసుకువెళ్లి, స్మశానంలో పారేసి రావాలా? ఇక జీవితానికి అర్థమేమిటి?

ఇక ప్రస్తుతం.. అసలు సినిమాలకు కథలు దొరుకుతాయా? పాటలకు సమాచారం దొరుకుతుందా?

ప్రపంచంలో నేడు ఎన్ని సెక్యులర్ దేశాలున్నాయి? మత ప్రమేయం లేని దేశాలు అందులో ఎన్ని?

నారాయణగారు లెక్క చెబితే బాగుండేది. ★


GHMC ఎన్నికల్లో చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్‌గా
అత్యధిక మెజారిటీతో గెలిచి
ఫిబ్రవరి 11న ప్రమాణ స్వీకారం చేయబోతున్న
శ్రీ రంగా నర్సింహా గుప్తా గారికి
మా హృదయ పూర్వక
అభినందనలు..
రంగా నర్సింహా గుప్తా
చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్
భారతీయ జనతా పార్టీ చైతన్యపురి డివిజన్ నాయకులు, కార్యకర్తలు


73 జాగృతి
జాగృతి చందా రెన్యూవల్ చేసుకునేవారికి
ప్రత్యేక తగ్గింపు
కరోనా కారణంగా చందా రెన్యూవల్ చేసుకొనేవారికి ప్రత్యేక సౌకర్యం
1 సం॥ చందా రెన్యూవల్ చేసుకునే వారికి రూ.100/- (రూ. 650/-లకు బదులుగా రూ. 550/-లు),
5 సం॥ చందా రెన్యూవల్ చేసుకునేవారికి రూ.200/- (రూ.3000/-లకు బదులు రూ.2800/-లు) తగ్గింపు కలదు.
రెన్యూవల్ చేయునప్పుడు పాత మొబైల్ నెంబర్‌తో పాటు చందా కోడ్‌ను కూడా తప్పక రాయాలి.
1 సం॥ చందా రెన్యూవల్ రూ.550 /- కోసం పక్కనున్న క్యూఆర్ కోడ్ లేదా http://payit.cc/S8242 లింకను ఉపయోగించండి
5 సం॥ చందా రెన్యూవల్ రూ.2800 /- కోసం పక్కనున్న క్యూఆర్ కోడ్ లేదా http://payit.cc/S8309 లింకను ఉపయోగించండి
ఈ అవకాశం 2021 మార్చి ఆఖరి వరకు మాత్రమే.
కొత్తగా 1 సం. చందా కట్టేవారికి రూ. 650/-,
5 సం.ల చందా కట్టేవారికి రూ. 3000/- లు మాత్రమే.
మీ చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్ కోడ్
లేదా వాటి క్రింది లింక్‌లను ఉపయోగించండి.
1 సం. చందా రూ. 650/-
http://payit.cc/S14814
5 సం.ల చందా రూ. 3000/-
http://payit.cc/S14813
వివరాలకు : 040-27561453, 9959997013
పూర్తి వివరాలు 4వ పేజీలో..

# ఉడతా భక్తిగా సమర్పిస్తున్నాం, స్వీకరించండి!

**నెల్లూరు :** అయోధ్యలో మందిర నిర్మాణం ప్రారంభమైందని టీవీలో చూసినప్పటినుంచి "రాములోరి గుడికి మనం కూడా ఎంతోకొంత డబ్బులంపాల్రా. అదెట్నో కనుక్కోరా గురయ్యా" అంటూ తన కొడుకుతో చెబుతూనే ఉంది బాలాయపల్లి మండలం కడగుంట గ్రామానికి చెందిన జ్ఞానవ్వ. తన ఇంటికి రామసేవకులు వచ్చినప్పుడు ఆమె దగ్గర వెయ్యి రూపాయల పింఛన్ డబ్బు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇక చేసేదేమీలేక ఆ వెయ్యి రూపాయలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఇచ్చింది. కానీ జ్ఞానవ్వకు మాత్రం ఆ రాత్రి కంటి మీద కునుకు లేదు. "రాములోరి గుడికి కేవలం వెయ్యి రూపాయలేనా? ఐదు వేలు ఇయ్యకపోతే ఎట్టా? కానీ సమయానికి చేతిలో డబ్బుల్లేకుండా పాయానాయ్ ఎట్రా దేవుడా?" అని రాత్రంతా మధనపడింది. పదే పదే దేవుడికి దండం పెట్టుకుంటోంది. అలా దండం పెట్టుకుంటూ ఉండగా తన చేతికి ఉన్న ఉంగరం గుర్తొచ్చింది. ఆ మరుసటి రోజు నేరుగా వెంకటగిరికి వెళ్లి బంగారు ఉంగరాన్ని నాలుగు వేలకు కుదువపెట్టి, వెంకటగిరిలో ఉన్న రామసేవకుల దగ్గరకు స్వయంగా వెళ్లి "నాయనా రాములోరి గుడికి ఈ నాలుగువేలు కూడా కలేసి పంపు" అని చెప్పి సంతోషంగా కడగుంటకెళ్లే ఆటో ఎక్కింది జ్ఞానవ్వ.





**వనపర్తి :** పెబ్బేరు నగరంలో యం.డి. సర్దార్ కుటుంబ సభ్యులు మహిమోదా బేగం, రజియా సుల్తానా, కౌసర్ సుల్తానా, అక్తరున్నిసా బేగం, యం.డి. మాలిక్ పాష, యం.డి. బందగిసాబ్ రామ మందిరం నిర్మాణం కోసం రూ. 10,116 సమర్పించారు. 'సర్దార్ శ్రీరాముని పాటలు పాడేవారని, శ్రీరాముడు అంటే వారికి ఇష్టమ'ని మహిమోదా బేగం అన్నారు. శ్రీరాముని మందిర నిర్మాణ పనులలో కూడా పాల్గొనాలని ఉందని ఆమె తెలియజేశారు.

**కరీంనగర్ :** నగరంలోని అభిషేక్ పుట్టకతో దివ్యాంగుడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుర్రాడు. చదువుకు స్వస్తి చెప్పి, కుటుంబ పోషణ తన భుజాల మీద వేసుకొని ఇద్దరు చెల్లెళ్లను చదివిస్తున్నాడు. జీవనోపాధి కోసం వి.జి.గార్మెంట్స్ బట్టల దుకాణంలో గుమస్తాగా నెలకు ఐదువేల రూపాయల జీతంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మందిర నిర్మాణానికి జీతంలో నుంచి వెయ్యి రూపాయలు ఇచ్చి తన భక్తిని చాటుకున్నాడు.






**మల్కాజ్‌గిరి :** మహావీరసింగ్ రాజపురోహిత్, మహేష్ సింగ్ రాజపురోహిత్ టి.వి. లో స్క్రోలింగ్ చూసి, రామాలయ నిర్మాణం కోసం నిధిని సమర్పించాలని స్వచ్ఛంద సేవకులను వెతుకుతున్నారు. ఒకరోజు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు కార్యకర్తలు ఉండే చోటు తెలుసుకుని మహావీరసింగ్ రాజపురోహిత్ 1,11,111/-, మహేష్ సింగ్ 1,11,111/- నిధిని సమర్పించారు.



**భైంసా :** నగరంలోని నరసింహ నగర్‌కి చెందిన గంగవ్వ (72) కళ్లులేని వృద్ధురాలు రూ. 5,500 సమర్పిస్తూ 'ఈ డబ్బులు రాముడే ఇచ్చాడు, రాముడికే ఇస్తున్నాన'ని సంతోషం వ్యక్తంచేసింది.



**మంచిర్యాల :** జైనూర్ మండలం, మార్లవాయి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కనక రాజు దంపతులు రామ మందిర నిర్మాణార్థమై నిధిని సమర్పించారు. సాధారణ జీవనం గడుపుతూ, గిరిజన సంస్కృతిలో భాగంగా గుస్సాడి జానపద నృత్యాన్ని వేలాదిమందికి నేర్పిస్తున్న కనకరాజుకు 2021 జనవరి 26న పద్మశ్రీ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా రామసేవకులు ఫిబ్రవరి 2న వీరిని సన్మానించారు.



**సిద్ధిపేట్ :** నగరంలోని రేణుకానగర్‌లో వలస వచ్చిన యాదమ్మ ఇంటికి రామసేవకులు వెళ్లినప్పుడు 'మేము క్రిస్టియన్స్. రామునికి ఇవ్వం' అన్నారు. కాని వారితో మాట్లాడినప్పుడు ఇక్కడికి వలస వచ్చినప్పుడే క్రైస్తవంలోకి మారినట్టు గ్రహించి, వారికి హిందుత్వం గురించి చెప్పి, తిరిగి హిందుత్వంలోకి పునరాగమనం అయ్యేలా ప్రోత్సహించారు రామసేవకులు. అలాగే యాదమ్మ మొదట రూ.10 ఇచ్చి, తర్వాత కొడుకు, కూతుర్లు పేర్లమీద కూడా నిధి సమర్పించారు.



**యాదాద్రి :** ఇందిరా కాలనీలో భండారి రాములమ్మవారి కుటుంబ సభ్యులు రాజు, జ్యోతి చూపు లేని దివ్యాంగులు రూ.500/- సమర్పిస్తూ 'ఆ రాముని మందిరానికి ఇవ్వడం మా అదృష్టం' అంటూ అయోధ్యలో రామయ్యకు భవ్యమందిరం కావాలంటూ కోరుకున్నారు.



**కడప :** రవీంద్రనగర్ స్ట్రీలో శ్రీనివాసులు రెడ్డి, రుక్మిణమ్మ దంపతులు అయోధ్య నిధి సేకరణ జరుగుతున్నదని టి.వి.లో స్క్రోలింగ్ చూసి అక్కడి కార్యకర్తలకు ఫోన్ చేసి ఇంటికి సాదారంగా ఆహ్వానించి "మా తాతలు క్రైస్తవులుగా మారినా, మా రక్తంలో హిందుత్వం ప్రవహిస్తున్నది" అని రూ. 20,116 భక్తి శ్రద్ధలతో తాంబూలంలో పెట్టి సమర్పించారు.



**మదనపల్లి :** నగరంలోని బర్మా వీధిలో ఒంటరిగా నివసిస్తున్న 80 సంవత్సరాల వృద్ధురాలు అయోధ్య రామ మందిర నిధి కోసం వచ్చామని రామభక్తులు చెప్పగానే 'రండి, కూర్చోండి' అని చెప్పి కొంత డబ్బు తీసుకొని వచ్చి 'నాకు చేతులు వణుకుతున్నాయి. మీరే లెక్క పెట్టండి, ఉన్నదంతా రాముడికే' అని చెప్పింది. ఆ మొత్తం రూ.23,200 ఉన్నదని తెలియజేయగా సంతోషం వ్యక్తంచేస్తూ 'ఈ మాత్రమైనా రామునికి సమర్పించగలిగాను' అన్నది.



**వికారాబాద్ :** మండలంలోని మమ్‌దాన్‌పల్లి గ్రామంలో ఇల్లు కూడా లేని దివ్యాంగుడు(కాళ్లు లేవు) అంబయ్య చిరిగిన తాత్కాలిక టెంట్‌లోనే నివసిస్తున్నప్పటికి రామ మందిర నిర్మాణం కోసం నిధిని సమర్పించి, రామభక్తిని చాటుకున్నాడు.




## తెలుసుకుందాం

# ఐరావతేశ్వర ఆలయం



తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు జిల్లాలో దారాసురం అనే పట్టణంలో ద్రవిడ నిర్మాణశైలిలో 'ఐరావతేశ్వర ఆలయం' ఉంది. ఈ ఆలయంలోని మెట్లు సంగీతాన్ని వినిపించడం విశేషం. పరమ శివుడు పూజలందుకునే ఈ దేవాలయాన్ని 12వ శతాబ్దంలో రెండవ రాజరాజ చోళుడు నిర్మించాడు. యునెస్కో దీనిని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. ఈ దేవాలయ ప్రవేశానికి రాళ్లతో చేసిన మెట్లు ఉన్నాయి. వీటిపై తడితే ఏడు రకాల శబ్ధాలు వినిపిస్తాయి.

## కథ

# గుణపాఠం

అందమైన అడవిలో ఒక కుందేలు ఉండేది. అది అడవిలో ఉన్న వేర్లను, ఆకులను తింటూ ఆడుతూ, పాడుతూ హాయిగా కాలం గడిపేది. అదే అడవిలో ఒక ఎలుగుబంటి కూడా ఉండేది. దానికి చాలా అహంకారం. "నేను ఎంతో బలమైన జంతువును, అందరూ నా మాటే వినాలి" అనుకునేది. చిన్న జంతువులను కష్టపెట్టేది.

వసంతకాలం వచ్చింది. అడవంతా పచ్చని చిగుర్లతో కళకళలాడుతోంది. కుందేలుకు ఊయల ఊగాలని కోరిక కలిగింది. ఒక చెక్క ముక్కను తాళ్లతో ఒక చెట్టుకొమ్మకు కట్టి ఊయల ఏర్పాటు చేసుకుంది. చిరుగాలిలో హాయిగా ఊగడం మొదలుపెట్టింది.

ఇంతలో అక్కడికి ఎలుగుబంటి వచ్చింది. దానికి కుందేలు ఊగడం చూసి ఈర్ష్య కలిగింది. ఊయల మీద నుండి కుందేలును తోసేసి తను కూర్చుని ఊగడం మొదలుపెట్టింది. కింద



## పద్యం



ఉరుకరుణాయుతుండు సమయోచిత మాత్మ దలంచి యుగ్రవా
కృరుషతజూపినన్నలముకల్గుట తథ్యముగాదె యంబురం
బురిమిన యంతనే కురియకుండునె వర్షము లోకరక్షణ
స్థిరతర పౌరుషంబున నశేషజనంబు లెఱుంగ భాస్కరా!

**భావం :** భాస్కరా! మేఘుడు ప్రాణంబున భయము గలుగునట్లు ఉరిమి వెంటనే జనులను రక్షించు పట్టుదలతో నానందము కలుగునట్లు వర్షించును. ఆ విధంగా మిక్కిలి దయగలవాడు సమయానుకూలంగా కఠిన వాక్యములు పలికిననూ తదుపరి తప్పక మేలునే చేయును, కీడు మాత్రం చేయదు.

## శ్లోకం

మనస్యేకం వచస్యేకం కర్మణ్యేకం మహాత్మనామ్।
మనస్యన్యత్ వచస్యన్యత్ కర్మణ్యన్యద్ దురాత్మనామ్॥

**భావం :** మనస్సు, మాట, చేసేపని– ఇవన్నీ ఒక్కటిగా ఉన్నవారు మహాత్ములు. ఈ మూడింటికీ సంబంధం లేకుండా వ్యవహరించేవారు దురాత్ములు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| సచిన్ | వెస్ట్ ఇండిస్ |
| రికీ పాంటింగ్ | శ్రీలంక |
| సంగక్కర | భారత్ |
| బ్రియన్ లారా | ఆస్ట్రేలియా |

**జవాబులు :** సచిన్–భారత్, రికీ పాంటింగ్–ఆస్ట్రేలియా, సంగక్కర–శ్రీలంక, బ్రియన్ లారా–వెస్ట్ ఇండీస్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### బాజీ రౌత్



అతిపిన్న వయస్కుడైన భారత స్వాతంత్ర్య సమరయోధుడు. 1926లో ఒడిషాలోని ధెంకనల్ జిల్లా నీలాకాంతపూర్‌లో జన్మించాడు. ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. పడవ నడుపుతూ జీవనం సాగించేవాడు. 1938 అక్టోబరు 11న నీలాకాంతపూర్ ఘాట్ వద్ద బ్రాహ్మణి నదిని దాటించవలసినదిగా బ్రిటిష్‌వారు రౌత్‌ను ఆదేశించారు. దానికి ఆయన నిరాకరించాడు. దీంతో రౌట్‌ను బ్రిటిష్ సైనికులు కాల్చి చంపారు. తన పన్నెండవ ఏటనే భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడు.



పడటంతో కుందేలుకు దెబ్బలు తగిలాయి. ఇలా అడగకుండా తన ఊయల మీద వచ్చి కూర్చున్న ఎలుగుబంటి మీద కోపం వచ్చింది.

ఎలుగుబంటికి తగిన గుణపాఠం చెప్పాలనుకుంది కుందేలు. తన స్నేహితులైన ఎలుకల దగ్గరికి వెళ్లింది. జరిగిన విషయం చెప్పింది. ఆ ఎలుకలని తనతో ఎలుగుబంటి ఊయలూగుతున్న చెట్టు దగ్గరకు తీసుకువెళ్లింది. ఎలుకలు మెల్లిగా చెట్టు పైకి ఎక్కాయి. ఊయల కట్టిన కొమ్మ మీదికి వెళ్లి తాడును కొరికాయి.

ఊయల తాడు తెగి ఎలుగుబంటి 'ధాం' అని కింద పడింది. దాని నడ్డి విరిగింది. దీంతో ఎలుగుబంటికి బుద్ధొచ్చింది. మళ్లీ ఎప్పుడూ చిన్న జంతువులను కష్టపెట్టే ప్రయత్నం చేయలేదు. ★

## జనరల్ నాలెడ్జ్

1. గోవా రాష్ట్ర రాజధాని?
2. ప్రపంచంలో జనాభా లెక్కలను సేకరించిన మొదటి దేశం?
3. ద్రవరూపంలో ఉండే లోహం ఏది?

సమాధానాలు : 1.పనాజీ; 2. నార్వే; 3.పాదరసం.

## మెదడుకు మేత

అడ్డం కోస్తే చక్రం,
నిలువు కోస్తే శంఖం?

జవాబు : ఉల్లిగడ్డ (ఉల్లిపాయ)

## మంచిమాట

గమ్యం తెలియక, నియంత్రణ లేని మనస్సు మనల్ని పతనమొందిస్తుంది, అధోఃగతి పాలు చేస్తుంది. నిగ్రహంతో, లక్ష్యంవైపు సాగిపోయే మనస్సు విముక్తిని ప్రసాదించి, విజయ శిఖరాలను అధిరోహింపజేస్తుంది..

– స్వామి వివేకానంద






# వారఫలాలు

2021 ఫిబ్రవరి 15 - 21




సింహంభట్ల సుబ్బారావు
6300674054




**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆదాయం ఆశాజనకంగా ఉండి అవసరాలు తీరతాయి. ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు. కొన్ని కార్యక్రమాలు సమయానికి పూర్తి. విలువైన వాహనాలు, వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు మరింతగా లాభాలు దక్కవచ్చు. ఉద్యోగులు విధుల్లో అవాంతరాలు అధిగమిస్తారు. 19,20 తేదీల్లో బంధువిరోధాలు. అనుకోని ఖర్చులు. లక్ష్మీస్తోత్రం పఠించండి.



**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కష్టసాధ్యమైన కార్యక్రమాలను సైతం అవలీలగా పూర్తి చేస్తారు. రాబడి పెరుగుతుంది. రుణబాధల నుంచి విముక్తి. వాహనాలు, భూములు కొంటారు. విద్యార్థుల యత్నాలలో అనుకూలత. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు అనుకూల మార్పులు. రాజకీయవేత్తలు అనుకున్నది సాధిస్తారు. కళాకారులు, పరిశోధకుల కృషి కొంత ఫలిస్తుంది. 17,18 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.



**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా పట్టుదలతో పూర్తిచేస్తారు. లక్ష్యాలను సాధిస్తారు. కుటుంబంలో మీపై విశేష ఆదరణ కనబడుతుంది. గృహ నిర్మాణయత్నాలలో పురోగతి సాధిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు విధుల్లో మరింత సానుకూలత. 20,21 తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిడులు. ఖర్చులు అధికంగా ఉంటాయి. దుర్గా స్తోత్రం పఠించండి.



**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఆదాయం మరింత సంతృప్తినిస్తుంది. అనుకున్న కార్యక్రమాలు కొంత ఆలస్యమైనా పూర్తి చేస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత. వివాహ యత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు విస్తరణ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఉద్యోగులకు ఊహించని మార్పులు సంతోషం కలిగిస్తాయి. 15,16 తేదీల్లో కుటుంబంలో సమస్యలు. అనారోగ్యం. రాఘవేంద్రస్తోత్రం పఠించండి.



**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొన్ని అవాంతరాలు, ఇబ్బందులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారు. ఆస్తుల విషయంలో ఒప్పందాలు చేసుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఇంటి నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు ఇబ్బందులు అధిగమించి దూసుకువెళతారు. 18,19 తేదీలలో బంధువర్గంతో తగాదాలు. మానసిక అశాంతి. నవగ్రహస్తోత్రం పఠించండి.



**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొత్త కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆశించినంత ఆదాయం సమకూరుతుంది. ఒక సమస్యను చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారులకు పెట్టుబడుల్లో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులకు కొన్ని మార్పులు జరుగుతాయి. 20,21 తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిడులు. ఆదిత్య హృదయం పఠించండి.



**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆదాయం మరింత మెరుగ్గా ఉంటుంది. వ్యతిరేక పరిస్థితులు సైతం అనుకూలిస్తాయి. ఆస్తి వివాదాలపై ఒప్పందాలుంటాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కుతాయి. వ్యాపారులు లాభపడతారు. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు చేపడతారు. పరిశోధకులు, కళాకారులు కొత్త ఆశలతో ముందుకు సాగుతారు. 16,17 తేదీలలో కష్టానికి ఫలితం కనిపించదు. సోదరులతో విభేదాలు. ఖర్చులు. అన్నపూర్ణాష్టకం పఠించండి.



**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

పనుల్లో ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో అధిగమిస్తారు. రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. గృహ నిర్మాణ యత్నాలు ముమ్మరం చేస్తారు. విద్యార్థులకు అనుకున్న అవకాశాలు లభిస్తాయి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు విధుల్లో ప్రతిబంధకాలు అధిగమిస్తారు. 15,16 తేదీల్లో కుటుంబసభ్యులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. విష్ణుధ్యానం చేయండి.



**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయం గతం కంటే మరింత ఆశాజనకంగా ఉంటుంది. వివాహ, ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. గృహం, వాహనాలు కొంటారు. వ్యాపారులకు ఆశించిన లాభాలు. ఉద్యోగులకు సమస్యల నుంచి విముక్తి. రాజకీయవేత్తలకు నూతనోత్సాహం. రచయితలు, క్రీడాకారులకు అరుదైన పిలుపు రావచ్చు. 18,19 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో వివాదాలు. దత్తాత్రేయ స్తోత్రం పఠించండి.



**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు తప్పవు. రాబడి తగ్గి రుణాల కోసం యత్నిస్తారు. ఆస్తుల విషయంలో వివాదాలు తీరతాయి. గృహ నిర్మాణాలలో అవాంతరాలు. కుటుంబంలో ఒత్తిడులు. వ్యాపారులకు లాభనష్టాలు సమానం. ఉద్యోగులు మరిన్ని బాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి కాగలరు. 17,18 తేదీలలో శుభవర్తమానాలు. ధనలబ్ధి. పరిచయాలు పెరుగుతాయి. సుబ్రహ్మణ్య స్తోత్రం పఠించండి.



**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆదాయం మెరుగుపడుతుంది. ఇంతకాలం పడిన శ్రమ కొలిక్కి వస్తుంది. నిరుద్యోగులకు అవకాశాలు. ఇళ్లు, వాహనాలు కొంటారు. కొన్ని ఆసక్తికర విషయాలు తెలుస్తాయి. వ్యాపారులు విస్తరణ కార్యక్రమాలు చేపడతారు. ఉద్యోగులకు పనిభారం కొంత తగ్గవచ్చు. క్రీడాకారులు, పరిశోధకులకు అనుకోని ఆహ్వానాలు. 20,21 తేదీల్లో కుటుంబంలో తగాదాలు. ఖర్చులు. గణేశ్ స్తోత్రం పఠించండి.



**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఏ కార్యక్రమమైనా సమయానికి పూర్తి చేస్తారు. బంధువుల ఆదరణ పెరుగుతుంది. ఇంటిలో శుభ కార్యాలపై చర్చిస్తారు. విద్యార్థులకు నూతనోత్సాహం. దేవాలయాలు సందర్శిస్తారు. రాబడి అనూహ్యంగా పెరిగి అవసరాలు తీరతాయి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు విశేష ఆదరణ. రచయితలు, క్రీడాకారుల అంచనాలు ఫలిస్తాయి. 16,17 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో తగాదాలు. శ్రీరామరక్షాస్తోత్రం పఠించండి.

# పదరసం-308

## ఆధారాలు

**అడ్డం**

2. భర్త, యజమాని (2)
4. పక్షిని బంధించి ఉంచేది (3)
7. కొండ, పర్వతం (2)
9. వసంత పంచమికే మరో పేరు (4)
10. అయ్యప్ప స్వామి (2)
11. జాలము (2)
12. యవనిక (2)
13. కురుపు (2)
14. నివాసము, పత్తా (3)
15. కరుణ వంటిదే! (2)
18. లోపించినది (3)
20. కథలు రాసేవారు, చెప్పేవారు (4)
22. చీకటి (2)
25. భార్య (2)
26. ఈ వాసరము అంటే శుక్రవారమే! (2)
27. తెలుగునాట ప్రధాన ధాన్యం (2)
29. కొంచెంసేపు (3)
30. పిల్లలు ఇష్టంగా తినేది. పుల్లకు చుట్టి ఇస్తూ అమ్మేది (5)
33. మాతో లేక మానరా (2)
34. పాలిచ్చి పెంచే స్త్రీ (2)

**నిలువు**

1. ప్రణయం, వలపు (2)
3. పటిక బెల్లం, కలకండ (2)
4. ఆరో ప్రాణానికి ముందువి (5)
5. మా వత్తులేని శమీవృక్షం (2)
6. కొంచెము (2)
8. ఉప్పు (3)
10. సరస్వతి (3)
13. నోము వంటిదే! (2)
16. ముని, సన్యాసి (2)
17. మాఘ శుద్ధ సప్తమి, సూర్యజయంతి ఇలా ప్రసిద్ధం (5)
19. ముక్కుని మధ్యలో వదిలేయండి (2)
21. ఉత్కంఠ, మిక్కిలి మోజు (2)
23. బాల్‌థాకరే స్థాపించిన సంస్థ (4)
24. కూరలు తరుగుకునేది (4)
26. జీతము, కూలి (2)
28. శత్రురాజు (4)
31. పోలీసుస్టేషన్‌కే ఒక వ్యవహారం (2)
32. ఓ రంగు, ఊదితిని (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక,
3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ✠ | 2 | 3 | ✠ | 4 | 5 | | ✠ | 6 |
| 7 | 8 | ✠ | 9 | | | | ✠ | 10 | |
| ✠ | 11 | | ✠ | ✠ | | ✠ | 12 | | ✠ |
| 13 | | ✠ | 14 | | | ✠ | ✠ | 15 | 16 |
| | ✠ | 17 | ✠ | ✠ | 18 | | 19 | ✠ | |
| ✠ | 20 | | 21 | | ✠ | ✠ | 22 | 23 | ✠ |
| 24 | ✠ | 25 | | ✠ | 26 | | ✠ | 27 | 28 |
| | ✠ | | ✠ | ✠ | | ✠ | 29 | | |
| 30 | | | 31 | | ✠ | 32 | ✠ | 33 | |
| | ✠ | ✠ | | ✠ | ✠ | 34 | | ✠ | |

పదరసం - 308

పేరు : ......................................................................................

చిరునామా:......................................................................................

......................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2021 మార్చి 1 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 304 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 య | ద్వా | 2 వం | ✠ | 3 కృ | షి | ✠ | 4 నే | తా | 5 జీ |
| శ్రీ | ✠ | 6 ద | యి | త | ✠ | 7 వా | ర | ✠ | వు |
| ద | ✠ | న | ✠ | 8 కం | 9 ద | క | ము | ✠ | డు |
| ✠ | 10 త్ర | ము | 11 ఖం | ✠ | ళ | ✠ | 12 లు | 13 క | ✠ |
| 14 రా | క | ✠ | 15 ఢం | 16 బ | ము | 17 లు | ✠ | 18 వి | 19 ను |
| 20 త | ట | 21 ము | ✠ | డి | ✠ | టీ | ✠ | ✠ | డి |
| ✠ | 22 న | ద | 23 ము | ✠ | ✠ | ✠ | 24 కూ | 25 ర | ✠ |
| 26 జా | ✠ | 27 ము | ను | ✠ | 28 శ్యా | 29 స | ✠ | 30 వి | 31 రి |
| 32 గృ | 33 హం | ✠ | 34 క | 35 పి | ✠ | 36 గం | 37 ప | ✠ | త్తి |
| 38 తి | త | ఉ | ✠ | 39 త | ల్లి | ✠ | 40 కా | టు | క |

**విజేతలు :** టి. తులశమ్మ, టి.శ్రీచరణ్, టి.ఉదయశ్రీ, పి. వెంకట సుబ్బరావు, బి. ఇందుశేఖర్– హైదరాబాద్, వి. విక్రమ్ చారి, కె. విశ్వక్ చారి – వికారాబాద్, వి.రామలింగాచారి – యాదాద్రి, ఎస్.పూర్ణకుమారి, రామాల సావేరి, ఎస్.భావ్యశ్రీ, కె.తిరుమలాచార్యులు – ఒంగోలు, పి. సీతామహాలక్ష్మి, టి.లక్ష్మీనాగ స్వాతి, శిరీష – తిరుపతి, యస్. రాజు – కర్నూలు, వి. సరస్వతి – తూర్పుగోదావరి, వె. ఉమామహేశ్వర శర్మ – అనంతపురం, కె.కాంతామణి – భువనేశ్వర్, కె. శివానందరావు– బెంగళూరు, ఉడాలి భాస్కరయ్య – చెన్నై.

**బహుమతి పొందిన విజేత:** ఎస్.పూర్ణకుమారి– ఒంగోలు.

చంద్రం



# కాలక్షేప చిత్రం




హీరో నానిని నిర్మాతగా మార్చిన వ్యక్తి దర్శకుడు ప్రశాంత్‌వర్మ. అతని తొలి చిత్రం 'అ'కు నాని నిర్మాతల్లో ఒకడిగా వ్యవహరించాడు. భిన్నమైన కథాంశంతో తెరకెక్కిన 'అ' కమర్షియల్‌గా పెద్ద విజయం సాధించకపోయినా, జాతీయ స్థాయిలో అవార్డులు పొందింది. ఆ తర్వాత రాజశేఖర్ హీరోగా 'కల్కి' మూవీని డైరెక్ట్ చేశాడు ప్రశాంత్‌వర్మ. అలానే హిందీ 'క్వీన్' తెలుగు రీమేక్ 'దటీజ్ మహాలక్ష్మీ'ని డైరెక్ట్ చేశాడు. ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. ఈ మధ్యలో కరోనా రావడంతో దాని నేపథ్యంలో ఓ సినిమా చేస్తే బాగుంటుందనే భావనతో ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రమే 'జాంబిరెడ్డి'.

మారియో (తేజ సజ్జా) గేమ్ డిజైనర్. అతను రూపొందించిన గేమ్‌కు మంచి గుర్తింపు వస్తుంది. కానీ పై స్థాయిలో ఆడుతున్నప్పుడు కొన్ని బగ్స్ కారణంగా గేమ్ క్రాష్ అయిపోతుంటుంది. ఆ సమస్యను పరిష్కరించాల్సిన మారియో స్నేహితుడు కల్యాణ్ (ఆర్జే హేమంత్) పెళ్లి నిమిత్తం రాయలసీమకు వెళతాడు. దాంతో మారియో, తన మరో ఇద్దరు స్నేహితులు మ్యాగీ (దక్ష నగార్కర్), భద్రం (దామరాజు కిరీటి)తో కలిసి రుద్రవరం గ్రామానికి బయలు దేరతాడు. దారి మధ్యలో ఊహించని ప్రమాదం జరుగుతుంది. వారి కారుకు అడ్డం పడ్డ ఓ వ్యక్తి కొరకడంతో భద్రం జాంబీగా మారిపోతాడు. ఈ విషయాన్ని వారెవరూ గుర్తించరు. అయితే... రుద్రవరం చేరకముందే వీళ్లకు తమ నిమిత్తం లేకుండా రెండు వర్గాలకు చెందిన ఫ్యాక్షన్ కక్షల్లో కూరుకుపోతారు. ఇటు జాంబీల నుండి, అటు ఫ్యాక్షన్ కక్షల నుండి మారియో తాను ఎలా తప్పించుకున్నాడు, తన స్నేహితులను ఎలా తప్పించాడన్నదే ఈ చిత్ర కథ.

బాలనటుడిగా పలు చిత్రాలలో నటించిన తేజ సజ్జా ఇటీవల 'ఓ బేబీ' సినిమాలో కీలక పాత్రను పోషించి, చక్కని గుర్తింపు తెచ్చుకున్నాడు. తొలిసారి 'జాంబిరెడ్డి'లో హీరోగా నటించాడు. తన వయసుకు తగ్గ పాత్ర కావడంతో చాలా చక్కగా దీనిని పోషించాడు. సినిమా ప్రారంభం నుండి చివరి సన్నివేశం వరకూ ఒకే రకమైన చురుకుదనాన్ని ప్రదర్శించాడు. అతని స్నేహితుల పాత్రలు పోషించిన దక్ష, కిరీటీ, హేమంత్ కూడా పాత్రోచితంగా నటించారు. హీరోయిన్ నందినీ రెడ్డి అలియాస్ శైలజారెడ్డిగా ఆనంది, ఆమె తండ్రిగా నాగ మహేశ్, మరో ఫ్యాక్షన్ నాయకుడి పాత్రను వినయ్ వర్మ పోషించారు. సినిమాలో చాలామందే నటీనటులు ఉన్నారు. విశేషమేమంటే... ప్రతి ఒక్క పాత్రకూ ఓ చక్కని గుర్తింపు లభించేలా, దర్శకుడు ప్రశాంత్‌వర్మ వాటిని మలిచాడు. గెటప్ శ్రీను, అన్నపూర్ణమ్మ మధ్య చిత్రీకరించిన సన్నివేశాలు వినోదాన్ని పండిస్తాయి. అయితే... 30 ఇయర్స్ పృథ్వీ పాత్రకు మొదట రఘుబాబును చూపించి, ఆ తర్వాత బాంబుదాడిలో అతని చేతులు పోవడమే కాదు... ముఖమూ మారిపోయిందని చెప్పడం వెనక వేరే కథేదో ఉందనిపిస్తోంది. హరితేజ పాత్ర రమ్యకృష్ణ నీలాంబరి, జ్యోతిక చంద్రముఖికి ఇమిటేషన్! ఆ సన్నివేశాలూ సరదాగా ఉన్నాయి. నిజానికి జాంబీ జానర్ అనగానే ప్రేక్షకులు ఇదేదో హారర్ మూవీ అనుకుంటారు. కానీ ఇందులో భయపెట్టే అంశాలు అసలు లేవనే చెప్పాలి. సినిమా ఆద్యంతమూ వినోదభరితంగానే ఉంది. ఇలాంటి కథలలో లాజిక్‌కు ఆస్కారం ఉండదు. కరోనా కారణంగా లాక్‌డౌన్ ఏర్పడిన సమయంలో సినిమా తీయడంతో కరోనా వాక్సిన్ తయారీకి, జాంబీలకు లింక్ చేశాడు దర్శకుడు. కానీ కామెడీకి ఇచ్చిన ప్రాధాన్యం కథకు ఇవ్వలేదు. స్నేహితులంటే ప్రాణం పెట్టే హీరో... తనతో రుద్రవరం వచ్చిన మరో స్నేహితుడు జాంబీగా మారినా అతని గురించి ఊసే ఎత్తకపోవడం వింతగా ఉంది. అలానే ద్వితీయార్థంలో జాంబీలతో చేసే పోరాటం నిడివి తగ్గించి ఉంటే బాగుండేది. దెయ్యాలకు విరుగుడు దేవుడే అనేది మనం ఎన్నో సినిమాల్లో చూస్తూనే ఉన్నాం. అయితే... దానిని ఈ తరం మెచ్చేలా ఉత్కంఠభరితంగా దర్శకుడు తెరకెక్కించాడు. మృత్యుంజయ స్వామి కోవెలలోని కోనేటి మహిమను సినిమా ప్రారంభంలోనే చూపి, అక్కడే ముగింపును ఇవ్వడం బాగుంది. అలానే హీరో కుటుంబ నేపథ్యాన్ని సినిమా చివరిలో చూపడంతో మరింత వినోదం అందించినట్టు అయ్యింది.

సాంకేతిక నిపుణుల విషయంలో మార్క్ కె రాబిన్ అందించిన నేపథ్య సంగీతం బాగుంది. అయితే... సినిమా ప్రమోషన్ కోసం చేసిన రెండు పాటలను సినిమాలోనూ వాడేసినట్టుగా అనిపిస్తుంది. ప్రథమార్థంలోనే ఇవి రావడం కాస్తంత చికాకు తెప్పిస్తుంది. కరోనా సమయంలో పాపులర్ అయిన టిక్ టాక్‌లోని ఫన్నీ వీడియోలను పాటలో వాడేసుకోవడం బాగోలేదు. అనిత్ సినిమాటోగ్రఫీ బాగుంది. అలానే మేకప్ డిపార్ట్‌మెంట్ కృషి కూడా తెర మీద బాగా కనిపించింది. అంతమంది జాంబీలను కెమెరాముందు నిలబెట్టడం అంటే మాటలు కాదు, అదీ కరోనా టైమ్‌లో.

మొత్తంగా 'అ', 'కల్కి'తో తన రూట్ సపరేట్ అని చాటి చెప్పిన దర్శకుడు ప్రశాంత్ వర్మ 'జాంబిరెడ్డి'తోనూ కొత్త జానర్‌ను తెలుగువారికి పరిచయం చేశాడనే చెప్పాలి. ముఖ్యంగా దర్శకుడి మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించిన రాజశేఖర్ వర్మను అభినందించాలి. లాజిక్కుల జోలికి పోకుండా టైమ్‌పాస్ కోసం ఈ సినిమాను ఓసారి చూసేయొచ్చు!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


తామెవరో, ఎటువంటి ఘనచరిత్రకు వారసులో
మన భావితరాలకు తెలియాలి గదా!
ఆ దృష్టితో రూపొందించినదే ఈ బాల పుస్తకమాల
భారత భారతి
అతి తక్కువ ఖరీదులో లభిస్తున్న అత్యంత ఉపయోగకరమైన
భారత భారతి పుస్తకమాలను మీ ఇంటిలో,
పారశాలలో చదివించండి.
మీ పిల్లలు సవ్యమైనది ఎదగడానికి దోహదపడండి.
భారత భారతి బాల పుస్తకమాలగా ఇప్పటికి వెలువడిన
169 పుస్తకాలు విడివిడిగా ఒక్కొక్కటి 15 రూపాయలు.
మొత్తం సెట్ 2200 రూ॥లకే లభిస్తుంది.
సాహిత్యనికేతన్
3-4-852, కేశవనిలయం,
బర్కత్‌పురా, హైదరాబాద్ - 27.
దూరవాణి : 040-27563236
సాహిత్యనికేతన్
ఏలూరురోడ్, గవర్నరుపేట,
విజయవాడ - 2.
దూరవాణి : 9440643348

From:
JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda, Hyderabad-500027
email : jagritiweekly@gmail.com, web : jagritiweekly.com

Date of Publication Every Monday : 15.02.2021
Date of Posting Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023
RNI Regd. No. 3270/57
Volume : 73 Issue : 15



Estd : 1997

# G.NARAYANAMMA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

SPONSORED BY G. PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD
AFFILIATED TO J N T U & APPROVED BY A.I.C.T.E
ACCREDITED BY NAAC AND AN ISO 9001: 2008 CERTIFIED INSTITUTION

Shaikpet, Hyderabad - 500 008.
Ph: 23565648, 23566803, 23565649. Fax : 040-23564187
Website : www.gnits.ac.in, email : directorgnits@yahoo.in

## COURSES OFFERED

1. Electronics & Communication Engg.,
2. Computer Science & Engg.,
3. Electrical & Electronics Engg.,
4. Information Technology
5. Electronics & Telematics Engg.,
6. M.Tech in Power Electronics & Electric Drives
7. M.Tech in Computer Science & Engineering
8. M.Tech in Digital Electronics & Communication Systems
9. M.Tech in Computer Networks & Information Security
10. M.Tech in Wireless & Mobile Communications

## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G.Pulla Reddy Engineering College, Kurnool.
2. G.Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G.Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G.Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G.Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G.Pulla Reddy Memorial School, Dilsukhnagar, Hyderabad.
7. G.Pulla Reddy Government Polytechnic, Kurnool.
8. G. Narayanamma High School, Mehdipatnam, Hyderabad.
9. G. Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool
10. G. Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool.
12. Samskruta Basha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G.Pulla Reddy Dental College & Hospital at Kurnool

CHAIRMAN
P. Subba Reddy

TREASURER
G. Raghava Reddy

DIRECTOR
Dr.I. Ramachandra Reddy